# త్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 | సంచిక 14 | ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు | సోమవారం ఆగస్ట్ 24, 2026 | పేజీలు:12 | వెల.అమూల్యం/-


## మంత్రి పొన్నంతో చర్చలు సఫలం..

**ఆటో కార్మికుల సమ్మె విరమణ**



## వీసా సవాళ్లతో పెళ్లి కష్టాలు..

**భారత్‌కు 150 మంది పాకిస్థానీ వధువులు**




# కొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా..

## అన్ని అంశాలపై మాట్లాడతా: సీఎం రేవంత్



- రేవంత్ అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణ
- రాజకీయ కారణాలతోనే అనుమతి ఇవ్వలేదన్న సీఎం
- బోస్టన్ పర్యటన రద్దు
- విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరణ
- ఖర్గేకు రేవంత్ కృతజ్ఞతలు
- లండన్ పర్యటన విజయవంతం
- మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు రాక
- హైదరాబాద్‌కు వచ్చాక పూర్తి వివరాలు వెల్లడిస్తానన్న సీఎం

రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు 'ఎక్స్'లో రేవంత్ పోస్ట్ పెట్టారు."రాజకీయ కారణాల రీత్యా నా అమెరికా పర్యటనకు విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరించింది. ఈ నేపథ్యంలో అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నా. విదేశీ పర్యటన అంశంలో నాకు మద్దతుగా నిలిచిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు. పేజి 2లో ▶



## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ట జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు.

సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ లైన్ దాటి మాట్లాడితే కఠిన చర్యలు: మహేశ్‌కుమార్ గౌడ్



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హెచ్చరిక
- సమస్యలు పార్టీలోనే చెప్పుకోవాలని సూచన
- బహిరంగ విమర్శలు చేయొద్దని హితవు
- కొండా సురేఖపై చర్యలు ఉండొచ్చని వెల్లడి
- ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన
- పార్టీలో మాట్లాడే స్వేచ్ఛ ఉందన్న మహేశ్‌గౌడ్
- లైన్ దాటితే చర్యలు తప్పవని స్పష్టం
- ముందు పార్టీ.. తర్వాతే వ్యక్తులు: వాకిటి
- పార్టీకి నష్టం చేసే వ్యాఖ్యలు వద్దని సూచన

2లో



## ప్రహరీ గోడ కూలి విద్యార్థి మృతి..

## మరో విద్యార్థికి గాయాలు

కళ్యాణదుర్గం గ్రామీణం: అనంతరంపురం జిల్లా శెట్టూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఎస్సీ బాలుర వసతి గృహం పక్కనే ఉన్న ఓ ప్రైవేట్ కళాశాల ప్రహరీ గోడ కూలి విద్యార్థి హర్షవర్దన్ (12) మృతి చెందాడు. ఆదివారం విద్యార్థులు హర్షవర్ధన్, అక్షయ్ కాలకృత్యాలు తీర్చుకొని వస్తుండగా.. ఈదురుగాలులకు ప్రహరీ గోడ కూలి వీరిపై పడింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే హర్షవర్ధన్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అక్షయ్ కుడి కాలు విరగడంతో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై శెట్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపు

హైదరాబాద్: కాంగ్రెస్ 'వెయ్యి రోజుల దగా పాలన' పేరిట బీఆర్ఎస్ సమరభేరి మోగించింది. సెప్టెంబర్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్త నిరసనలకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు పార్టీ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ మోసగించిందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీల పేరిట ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. 'బాకీ కార్డుల' పేరిట కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గ్రామగ్రామాన ప్రజలకు కాంగ్రెస్ మోసాన్ని వివరించాలని ఆయన పిలుపునిచ్చారు.

- 'వెయ్యి రోజుల దగా పాలన'పై బీఆర్ఎస్ సమరభేరి
- సెప్టెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్త నిరసనలు
- వారం రోజుల పాటు వినూత్న కార్యక్రమాలు
- కాంగ్రెస్ హామీలు అమలు చేయలేదన్న కేటీఆర్
- 420 హామీలు.. 13 డిక్లరేషన్లు.. 6 గ్యారంటీలు
- 'బాకీ కార్డుల'తో ప్రచారానికి పిలుపు
- గ్రామగ్రామాన కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రచారం





## వింత ఘటన.. వర్షాలు పడటం లేదంటూ మృతదేహాన్ని వెలికితీసి..

- వర్షాలు పడటం లేదంటూ మృతదేహం వెలికితీత
- మూడు నెలల క్రితం వ్యక్తి మృతి
- కుటుంబసభ్యులు ఖననం చేసిన మృతదేహం
- మూఢనమ్మకంతో జేసీబీతో వెలికితీత
- కట్టెలు పేర్చి పెట్రోల్‌తో దహనం
- వర్షాల కోసం మృతదేహం దహనం

నాగర్ కర్నూల్ జిల్లాలో వింత ఘటన వెలుగుచూసింది. వర్షాలు పడటంలేదంటూ పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికి తీసి పెట్రోల్ పోసి దహనం చేశారు. పదర మండలం కోడోనిపల్లిలో ఈ ఘటన జరిగింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మూడు నెలల క్రితం మృతిచెందారు. మృతదేహాన్ని కుటుంబసభ్యులు ఖననం చేశారు. గ్రామంలో వర్షాలు పడటం లేదనే మూఢ నమ్మకంతో ఆయన మృతదేహాన్ని జేసీబీ సాయంతో గ్రామస్థులు వెలికి తీశారు. అనంతరం కట్టెలు పేర్చి పెట్రోల్ పోసి దహనం చేశారు.

## శంషాబాద్‌లో మద్యం మత్తులో హల్‌చల్..

**ప్రయాణికుడిని వదిలేసి వెళ్లిన విమానం**



2లో

## ఆటో కార్మికులు సమ్మెను వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

**తెలంగాణలో ఆటోల సమ్మెకు పిలుపు**

- సమ్మె విరమించాలని మంత్రి పొన్నం విజ్ఞప్తి
- ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు
- ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ
- కార్మికులు, రవాణా అధికారులతో చర్చ
- పాత ఆటోల స్క్రాపింగ్‌కు సహకారం
- ఎలక్ట్రిక్ ఆటోలను పేజి 2లో ▶



కోహెడ: అర్ధరాత్రి నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆటోల సమ్మెకు కార్మిక సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఈ ఆటోల సమ్మె నిర్ణయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

**ఒకరోజు ముందే యూట్యూబ్‌లో వీడియో పెట్టిన తల్లి**

- ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి
- ఐఫోన్ వివాదమే విషాదానికి కారణం
- ఘటనకు ఒకరోజు ముందు తల్లి వీడియో



2లో

## ప్రపంచంలో రక్తపుటేరుల వాసన పసిగట్టే 'డాల్ఫిన్'..!



ఓ గని ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ విశ్లేషకులు, వ్యూహకర్తలను ఆందోళనకు గురి చేస్తోంది. ఎందుకంటే.. అది తెరుచుకొని.. తవ్వకాలు మొదలుపెడితే ప్రపంచంలో ఏదో ఒక చోట భారీ యుద్ధం తప్పదు. ప్రపంచంలో అత్యంత వినాశకర యుద్ధాల వేళ ఈ గని తెరుచుకొంది. పేజి 2లో ▶

## అందుకే.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను చంపేశాం: గోల్డీబ్రార్



2లో

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 24, 2026
www.trinetnews.com

## డ్రైవర్ల బంద్ను విజయవంతం చేయాలి



నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం .రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఆటో, క్యాబ్, కారు డ్రైవర్ల బంద్ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, గోవిందరాజ్ పిలుపునిచ్చారు. మక్తల్లో ఆటో డ్రైవర్లతో సమావేశమై కరపత్రం పంపిణీ చేశారు. ఆర్టీసీ.కి ఎలక్ట్రిక్ ఆటోలకు అనుమతులు ఇవ్వడం వల్ల డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్లపై ఈ నిర్ణయం మరింత భారం మోపుతుందన్నారు.

## మక్తల్ లో.ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చైర్ పర్సన్



నారాయణపేట.జిల్లా.మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 14 వ వార్డులో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇళ్లు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వాకిటి శేషగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు: నారాయణపేట జిల్లా.ఎస్పీ



.నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్య మాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదివారం ప్రకటనలో హెచ్చరించారు. ఇన్స్టాగ్రామ్, వాట్స్ అప్, ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్య మాలపై నిరంతరం ఐటీ పోలీసుల నిఘా ఉంటుందని చెప్పారు. అడ్మిన్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

## తీజ్ వేడుకల్లో మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్..

### విద్యార్థులు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలి



పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా ప్రతిరోజూ మొక్కలు నాటుతూ అవగాహన కల్పిస్తున్న ప్రకృతి ప్రేమికుడు వాక్ ఫర్ ట్రీస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ విశ్వామిత్ర చౌహాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రగతి మైదానంలో జరుగుతున్న తీజ్ వేడుకల్లో పాల్గొన్నారుప్రకృతిని ప్రేమిస్తూ బంజారాలు తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించే ఈ తీజ్ వేడుకల్లో బంజారా మహిళలతో కలిసి కదంబ మొక్కను నాటి సమాజం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రకృతిని పూజించారుఈ సందర్భంగా విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ... ప్రకృతి పై తనకు ప్రత్యేకమైన ప్రేమ ఉందని ప్రకృతిని ఆరాధించే జాతి బంజారా జాతి అలాంటి గొప్ప జాతిలో పుట్టినందుకు గర్వపడుతున్నానని అన్నారు గత నాలుగు సంవత్సరాలుగా ప్రకృతికి తన వంతు బాధ్యతగా సేవ చేస్తున్నానని అన్నారు సమాజం పచ్చదనంగా ఉండడం కోసం నా వంతు బాధ్యతగా మొక్కలు నాటుతున్నానని విద్యార్థిని విద్యార్థులు సమాజ స్పృహ కలిగి అందరూ ముందుకు వచ్చి మొక్కలు నాటాలని వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ప్రతి చిన్నారికి తమ తల్లిదండ్రులు మొక్కలు నాటే విధంగా ప్రేరణ కల్పించాలని రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల జనాభా ఒక్కొక్కరు ఒక మొక్క నాటిన నాలుగు కోట్ల మొక్కలు నాటవచ్చని పిలుపునిచ్చారు

# కొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా..

మొదటిపేజీ తరువాయి
లండన్ పర్యటనను విజయవంతంగా ముగించుకున్నాను. మరికొన్ని గంటల్లో హైదరాబాద్‌కు వస్తున్నా. అక్కడికి వచ్చాక మిగిలిన అంశాలపై మాట్లాడతా. గత మూడు రోజులుగా పార్టీ, నేతలు, ప్రజల నుంచి లభించిన అద్భుతమైన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను” అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆటో కార్మికులు సమ్మెను వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

మొదటిపేజీ తరువాయి
ఆదివారం సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరంలో ‘పల్లె పల్లెకు పొన్నం అన్న, పల్లె పల్లెల్లో ప్రజాపాలన’ కార్యక్రమంలో భాగంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. సమస్యలను పరిష్కరిస్తామని, సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. “ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తున్నాం. 2015 తర్వాత ఆటో ఛార్జీలు పెంచలేదు. పెరిగిన ఖర్చులు పరిగణనలోకి తీసుకుని ఛార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ వేస్తాం. ఇందులో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా అధికారులను భాగస్వామ్యం చేస్తాం. అన్ని అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటాం. పాత ఆటోలను స్క్రాప్ చేసి.. ఎలక్ట్రిక్ ఆటోల కొనుగోలుకు ప్రభుత్వం సహకరిస్తుంది. దశల వారీగా ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే మా లక్ష్యం. గ్రామాల్లోని ఆటో కార్మికుల సమస్యలు పరిగణనలోకి తీసుకుంటాం. డీజిల్, పెట్రోల్ ఆటోలను రెటిరోఫిట్‌మెంట్‌కు కొత్త పథకం తెస్తాం” అని తెలిపారు.

# శంషాబాద్‌లో మద్యం మత్తులో హల్‌చల్..

మొదటిపేజీ తరువాయి
శంషాబాద్: మద్యం మత్తులో ఓ ప్రయాణికుడు హల్‌చల్ చేసిన ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆదివారం చోటు చేసుకుంది. విమానాశ్రయం అధికారుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి విమానంలో వారణాసి వెళ్లేందుకు టికెట్ తీసుకున్నాడు. తీవ్రమైన మద్యం మత్తులో విమానాశ్రయానికి చేరుకున్నాడు. అతి కష్టం మీద బోర్డింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని విమానం ఎక్కుతున్న క్రమంలో తూలుతుండడమే కాకుండా సిబ్బందితో దురుసుగా ప్రవర్తించాడు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు ఆ ప్రయాణికుడిని వదిలేసి వెళ్లిపోయారు.

# ఆడుకునేందుకు స్నేహితుల ఇంటికి వెళ్లి.. లిఫ్ట్‌లో చిక్కుకుని బాలిక మృతి

మొదటిపేజీ తరువాయి
ఇంటి యజమానులు ఇటీవలే నూతనంగా లిఫ్ట్ ఏర్పాటు చేశారు. బాలిక మృతిపై తల్లిదండ్రుల ఆందోళనకు దిగారు. సత్తెనపల్లి డీఎస్పీ చైతన్య ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. రేవతి మృతిపై విచారణ చేపట్టారు.

## పార్టీ లైన్ దాటి మాట్లాడితే కఠిన చర్యలు: మహేశ్‌కుమార్ గౌడ్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: కాంగ్రెస్ నేతలు ఎవరైనా పార్టీ నియమాలు దాటితే కఠిన చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఏమైనా సమస్యలుంటే పార్టీలో అంతర్గతంగా చెప్పుకోవాలని.. దీనికోసం వివిధ కమిటీలు ఉన్నాయని చెప్పారు. అవసరమైతే దిల్లీ వెళ్లి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు చెప్పుకోవచ్చన్నారు. అంతేకానీ పార్టీ లైన్ దాటి బహిరంగ విమర్శలు చేయొద్దని హితవు పలికారు. ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ పరిశీలన తర్వాత మంత్రి కొండా సురేఖపై చర్యలు ఉంటాయని మహేశ్‌గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్, భాజపాలా తమది నియంతృత్వ పార్టీ కాదన్నారు. మాట్లాడటానికి పార్టీలో ప్రజాస్వామ్య స్వేచ్ఛ ఉంటుందని.. కానీ ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే మాత్రం చర్యలు ఉంటాయని చెప్పారు.

కొండా సురేఖ కుమార్తె వ్యాఖ్యలతో పార్టీకి నష్టం జరుగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. “ముందు పార్టీ.. ఆ తర్వాతే వ్యక్తులు. పార్టీని కాపాడే బాధ్యత అందరిపై ఉంది. ఎవరైనా లైన్ దాటి మాట్లాడితే చర్యలు తప్పవు. పార్టీ అంతర్గత వ్యవహారాలు ప్రతిపక్షాలకు ఆయుధంగా మారుతున్నాయి. కొండా సురేఖపై కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికీ లేదు. చిన్నారెడ్డికి కూడా నోటీసు ఇచ్చారు. సురేఖపై ఏ నిర్ణయమైనా పార్టీ తీసుకుంటుంది” అని వాకిటి శ్రీహరి అన్నారు.

## మంత్రి పొన్నంతో చర్చలు సఫలం..

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి తలపెట్టిన ఆటోల సమ్మెను విరమించుకున్నట్లు ఆటో కార్మిక సంఘాల జేఏసీ నేతలు ప్రకటించారు. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జేఏసీ నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమించారు.

ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆటో కార్మిక సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఆర్టీసీ తరఫున ఈవీ ఆటోలు కొనుగోలు చేసే ప్రసక్తే లేదని.. అది దుష్ప్రచారం మాత్రమేనని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1న కార్మిక, రవాణా, ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఆటో ఛార్జీలు పెంచేందుకు వీలుగా జీవో విడుదలకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. ఓలా, ఉబర్‌లా ప్రభుత్వం తరఫున యాప్ రూపొందించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

## వీసా సవాళ్లతో పెళ్లి కష్టాలు.. భారత్‌కు 150 మంది పాకిస్థానీ వధువులు

మొదటిపేజీ తరువాయి
పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు చెందిన అనేక కుటుంబాలు తమ కుమార్తెలను భారత్‌కు చెందిన యువకులకు ఇచ్చి పెళ్లి చేస్తుంటాయి. వాఘా– అటారీ సరిహద్దు గుండా వీసా, ప్రయాణ సదుపాయాలు ఉండటంతో ఏళ్లుగా భారత్‌లో వివాహాలు జరిపిస్తూ వచ్చాయి. అయితే, ‘ఆపరేషన్ సిందూర్’ అనంతరం పరిస్థితి మారిపోయింది. వాఘా– అటారీ బార్డర్‌ను భారత్ మూసివేయడంతో.. అప్పటికే నిశ్చితార్థం చేసుకున్న దాదాపు 150 మందికిపైగా పాకిస్థానీ సింధీ యువతుల వివాహాలకు ఇబ్బందులు ఎదురయ్యాయట.ఈ క్రమంలోనే సింధీ వధువులు, వారి కుటుంబ సభ్యుల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. వివాహాల కోసం భారత్‌కు వచ్చేందుకు కేంద్రం వీసాలు మంజూరు చేసింది. నాగ్‌పుర్‌కు చెందిన సామాజిక కార్యకర్త రాజేశ్.. ‘పీటీఐ’ వార్తాసంస్థకు ఈ వివరాలు వెల్లడించారు. “ఈ వ్యవహారంలో మేం రాయ్‌పుర్‌కు చెందిన సంత్ యుధిష్ఠిర్‌లాల్ షాదానీని సంప్రదించాం. ఆయన సింధ్ ప్రావిన్స్‌లోని ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం ‘షాదానీ దర్బార్’కు ఆధ్యాత్మిక అధిపతిగా ఉన్నారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి..

మొదటిపేజీ తరువాయి
మహారాష్ట్ర లోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లాలో ఇటీవల ఐ ఫోన్ వివాదమై ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు ఒకరోజు ముందు యువకుడి తల్లి సంగీత తన యూట్యూబ్ ఛానల్‌లో పెట్టిన వీడియో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

మానవ సంబంధాలు, ప్రేమ విలువలను వీడియోలో వివరించారు. మన ప్రేమను విలువైనదిగా భావించే వ్యక్తికే మనస్ఫూర్తిగా ఏదైనా చేయాలని సూచించారు. విలువ ఇవ్వని వ్యక్తి కోసం ఎంత చేసినా ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. రెండు వైపులా కాలితేనే చపాతీ రుచిగా ఉంటుందంటూ కుటుంబ బంధాల ప్రాధాన్యాన్ని వివరించారు. తన యూట్యూబ్ ఛానల్‌లో తరచూ మోటివేషనల్ వీడియోలను పంచుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఆమె ఛానల్‌కు 29వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. తన కుమారుడితో కలిసి షార్ట్ వీడియోలను చేస్తుంటారు. ఆరేళ్ల కిందట పెద్ద కుమారుడు అనారోగ్యంతో మరణించిన సమయం నుంచి ఆమె తన భర్తకు దూరంగా ఉంటున్నారు. భర్తకు దూరం కావడానికి, కుటుంబంలో తలెత్తిన మనస్పర్థలకు ఆడపడుచుల ప్రవర్తనే కారణమని తీవ్ర ఆరోపణలు చేశారు.

8.7 కోట్ల మంది యువతకు ‘పని’లేదు

కునాల్ అనే యువకుడు ఐఫోన్ ఈఎంఐ డబ్బుల కోసం గొడవపడి కొండపై నుంచి దూకగా.. అతన్ని కాపాడే ప్రయత్నంలో తండ్రి మురళీధర్ లోయలో పడిపోయాడు. కళ్లెదుటే భర్త, కుమారుడు మృతి చెందడం తట్టుకోలేక.. సంగీత కూడా అదే కొండపై నుంచి దూకి ప్రాణాలు విడిచిన హృదయవిదారక ఘటన ఇటీవల తీవ్ర కలకలం రేపింది.

# ప్రపంచంలో రక్తపుటేరుల వాసన పసిగట్టే ‘డాల్ఫిన్’..!

మొదటిపేజీ తరువాయి
దీంతో ఇక్కడ కార్యకలాపాలు ఊపందుకుంటే ప్రపంచ శాంతికి విఘాతమే అని నమ్ముతారు. తాజాగా చాలా ఏళ్ల తర్వాత ఈ గని వద్ద కార్యకలాపాలు జోరందుకొన్నాయి. అదే ఆస్ట్రేలియా కింగ్ ఐలాండ్‌లోని ‘ది డాల్ఫిన్ మైన్’ . ఇది ప్రపంచంలోనే అత్యంత పెద్దది, లోతైన టంగ్‌స్టన్ గని అదే.

సాధారణంగా టంగ్‌స్టన్ అత్యంత దృఢంగా ఉండే లోహం. దీంతో సాయుధ కవచాలు, వాటిని ఛేదించే ఆయుధాలను తయారు చేస్తుంటారు. నిరుడు శతాబ్దం నుంచి యుద్ధసమయాల్లో తెరిచి.. శాంతి వేళ మూసివేస్తున్నారు. మొదటిసారి 1917లో ఈ గనిని తెరిచారు. అప్పట్లో తొలి ప్రపంచ యుద్ధం తారాస్థాయికి చేరుకోవడంతో.. టంగ్‌స్టన్ అవసరాల నిమిత్తం దీనిని తెరిచారు. కానీ, మూడేళ్ల తర్వాత ఆ సమరం ముగియడంతో.. ఆ లోహ అవసరాలు గణనీయంగా తగ్గాయి. ఫలితంగా గనిలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. మరో సారి రెండో ప్రపంచ యుద్ధాని కంటే ముందే 1938లో టంగ్‌స్టన్ డిమాండ్ పెరిగింది. ఫలితంగా డాల్ఫిన్ గని మళ్లీ తెరుచుకొంది. ఇక కొరియా యుద్ధం, వియత్నాం వార్ వేళ కూడా తెరుచుకొంది. ప్రచ్ఛన్న యుద్ధం వేళ సుదీర్ఘకాలం ఇక్కడ తవ్వకాలు జరిగాయి. 1989లో బెర్లిన్ గోడ కూలిన 12 నెలల్లోనే మళ్లీ మూసుకుపోయింది. దాదాపు 30 ఏళ్లగా పెద్దగా డిమాండ్ లేకపోవడంతో.. ఇక్కడి భారీ గోతులు నీటితో నిండిపోయాయి.

టంగ్‌స్టన్‌కు భారీ డిమాండ్..!

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దాడి ప్రకటించడానికి కొన్ని వారాల ముందు హఠాత్తుగా ఇక్కడ కార్యకలాపాలు జోరందుకొన్నాయి. యుద్ధాల కారణంగా పెరిగిన టంగ్‌స్టన్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెంచేందుకు శరవేగంగా కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఎట్టకేలకు ఈ ఏడాది సెప్టెంబర్‌లో అండర్‌గ్రౌండ్ ఓర్‌ను వెలికి తీసి ఎగుమతి చేయనున్నారు.

మరోవైపు రేర్‌ఎర్త్ మినరల్స్ పోటీ కూడా ఆజ్యంపోసింది. దీంతో భారీ ధర చెల్లించి కూడా ఈ లోహం కొనుగోలు చేసేందుకు పోటీ నెలకొంది. ప్రపంచంలో అత్యధికంగా టంగ్‌స్టన్‌ను చైనా ఉత్పత్తి చేస్తుంది. తైవాన్‌ను ఆక్రమించేందుకు అది సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సైనిక శక్తిని పెంచుకొంటోంది.

మరోవైపు అమెరికా కూడా కజకిస్థాన్లోని అతిపెద్ద గనిపై 1.6 బిలియన్ డాలర్లు వెచ్చించేందుకు ఒప్పందం చేసుకొంది. అగ్రరాజ్య ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో టంగ్‌స్టన్‌దే అత్యంత కీలక భూమిక. ఇరాన్‌తో యుద్ధం కారణంగా అమెరికా వద్ద ఆ లోహ నిల్వలు గణనీయంగా పడిపోయాయి.

ఇక ఒక డ్రైమెట్రిక్ టన్ యూనిట్ (సుమారు 7.93 కిలోల) టంగ్‌స్టన్ లోహం ధర ప్రస్తుతం 2,800 డాలర్ల వరకు ఉంది. ఇక 2025 సంవత్సరం చివరికి వచ్చే కొద్దీ 350 డాలర్లుగా ఉన్న ధర.. ఈ ఏడాది జూన్ నాటికి ధర కొన్ని రెట్లు పెరిగి 2950 డాలర్లకు చేరింది.

అమెరికాది వలసవాదమే.. ఇరాన్ మండిపాటు

సాయుధ కవచాలను చీల్చుకెళ్లే తూటాలు, క్షిపణి విడిభాగాలు, రాకెట్ నాజిల్స్, రేడియేషన్ షీల్డ్‌లు వంటివి ఈ లోహంతో తయారవుతాయి. దీంతోపాటు హైస్పీడ్ కటింగ్ టూల్స్, సైనిక వాహనాల కవచాల్లో వినియోగిస్తారు.

# అందుకే.. ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్‌ను చంపేశాం: గోల్డీబ్రార్


మొదటిపేజీ తరువాయి
ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నిజ్జర్‌ను తామే చంపినట్లు గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ పేర్కొన్నాడు. ఈ విషయం ఓ ఆడియో లీక్ ద్వారా వెల్లడైంది. యూకేలోని ఖలిస్థానీ ఉగ్రవాది పరమ్‌జిత్ సింగ్ పమ్మా, గోల్డీ బ్రార్ మధ్య జరిగిన సంభాషణలో ఈ విషయం వెలుగుచూసింది. ఈ ఆడియాలో బ్రార్ మాట్లాడుతూ.. తమ టీమ్ నిజ్జర్‌ను ఎందుకు చంపాల్సి వచ్చిందో పేర్కొన్నాడు.

నిజ్జర్ డ్రగ్ నెట్‌వర్క్‌లో పాల్గొన్న వారికి మద్దతు ఇస్తూ.. తన సొంత ప్రయోజనాల కోసం ప్రోత్సహిస్తున్నట్లు బ్రార్ ఆరోపించాడు. నిజ్జర్ అక్రమ ఆయుధాల వ్యాపారంలో ఉన్నాడని, అతడిని చంపడానికి ఇది కూడా ఓ కారణమని చెప్పాడు. ప్రతి ఒక్కరూ తాము చేసిన పనులకు పరిణామాలు ఎదుర్కోవాల్సిందే అని బ్రార్ చివరగా అన్నాడు.

బంగ్లాదేశ్‌లో ఘోరం.. హిందూ టీచర్ ఫ్యామిలీ దారుణ హత్య

మరోవైపు నిజ్జర్ హత్యపై గోల్డీబ్రార్‌పై అమెరికాలో ఇప్పటికే కేసు నమోదైంది. నిజ్జర్‌ను హత్య చేయాలని బ్రార్ నుంచి ఆదేశాలు అందాయని అమెరికా దర్యాప్తు అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ 2023లో కెనడాలోని బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంతంలో హత్యకు గురైన గురయ్యాడు. ఈ ఘటన వెనక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ అప్పట్లో కెనడా ప్రధానిగా ఉన్న ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. అనంతరం ఈ కేసులో భారత అధికారుల ప్రమేయం ఉన్నట్లుగా ఎలాంటి ఆధారాలు లేవని కెనడా పోలీసులు ప్రకటించారు.

## పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా ప్రదర్శన..!



కురుపాం గ్రామీణం: కురుపాం మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం వద్ద పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి ఆదివారం ప్రదర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీవో తెలిపారు. జాబితాపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆమె సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

# విశాఖలో అంతర్జాతీయ క్రీడల అభివృద్ధికి కొత్త దిశ

**ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**

ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధానిగా, పారిశ్రామిక నగరంగా, పర్యాటక కేంద్రంగా విశాఖపట్నం ఇప్పటికే ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇప్పుడు క్రీడా రంగంలో కూడా అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు విశాఖ నగరానికి మరింతగా కనిపిస్తున్నాయి. సముద్ర తీరం, సహజసిద్ధమైన వాతావరణం, మెరుగైన రవాణా సదుపాయాలు, క్రీడా మైదానాలు, యువ క్రీడాకారుల ప్రతిభ వంటి అనేక అంశాలు విశాఖను అంతర్జాతీయ క్రీడలకు అనువైన నగరంగా నిలబెడుతున్నాయి.

విశాఖపట్నంలో ఇప్పటికే క్రికెట్‌తో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా క్రికెట్‌కు విశాఖకు ఉన్న ఆదరణ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిగిన సందర్భాల్లో దేశ విదేశాల నుంచి అభిమానులు విశాఖకు తరలివచ్చారు. నగరంలోని ప్రేక్షకుల క్రీడాభిమానం కూడా అంతర్జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు ప్రధాన బలంగా నిలుస్తోంది.

అయితే కేవలం క్రికెట్‌కే పరిమితం కాకుండా, ఫుట్‌బాల్, హాకీ, బ్యాడ్మింటన్, టెన్నిస్, అథ్లెటిక్స్, ఈత, కబడ్డీ, వాలీబాల్, బీచ్ క్రీడలు వంటి అనేక రంగాల్లో విశాఖను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సముద్రతీరం ఉన్నందున బీచ్ వాలీబాల్, బీచ్ ఫుట్‌బాల్, జలక్రీడలు వంటి అంతర్జాతీయ పోటీలను నిర్వహించేందుకు విశాఖ అత్యంత అనుకూలంగా ఉంటుంది. సముద్రతీరాన్ని ఉపయోగించుకుని క్రీడా పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తే నగరానికి ఆర్థికంగా కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది.

అంతర్జాతీయ క్రీడల అభివృద్ధికి అత్యాధునిక క్రీడా మౌలిక సదుపాయాలు అత్యంత అవసరం. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా స్టేడియాలు, ఇండోర్ క్రీడా సముదాయాలు, ఈత కొలనులు, శిక్షణా కేంద్రాలు, క్రీడాకారుల వసతి సదుపాయాలు ఏర్పాటు చేయాలి. వివిధ క్రీడలకు ప్రత్యేక మైదానాలు, శిక్షణకు అవసరమైన ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావాలి. క్రీడాకారులకు వైద్య సహాయం,



శారీరక దారుఢ్య శిక్షణ, మానసిక స్థైర్యానికి సంబంధించిన మార్గదర్శకత్వం కూడా అందించాలి.

విశాఖలో అంతర్జాతీయ స్థాయి క్రీడా అకాడమీలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువ ప్రతిభను వెలికితీయవచ్చు. అనేక మంది యువకులు, యువతులు సరైన శిక్షణ, ఆర్థిక సహాయం లేక తమ క్రీడా ప్రయాణాన్ని మధ్యలోనే నిలిపివేస్తున్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను చిన్న వయసులోనే గుర్తించి, వారికి నిరంతర శిక్షణ అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశాఖ క్రీడాకారులు రాణించే అవకాశం ఉంది.

ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. పాఠశాల స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించాలి. ప్రతి విద్యాసంస్థలో ఆట స్థలాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి అవసరమనే భావన పెరగాలి. పాఠశాలలు, కళాశాలల స్థాయిలో నిర్వహించే పోటీల నుంచి ప్రతిభావంతులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు విశాఖలో ఉన్న రవాణా సదుపాయాలు కూడా ఎంతో అనుకూలంగా ఉన్నాయి. విమానాశ్రయం, రైల్వే, జాతీయ రహదారులు, హోటళ్లు, పర్యాటక ప్రాంతాలు నగరానికి అదనపు ఆకర్షణ. అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించే సమయంలో క్రీడాకారులు, అధికారులు, అభిమానులకు అవసరమైన వసతి, భద్రత, వైద్య, రవాణా సదుపాయాలను సమర్థవంతంగా అందించే సామర్థ్యం నగరానికి ఉంది.

క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తుంది. హోటళ్లు, రవాణా, ఆహార రంగం, చిన్న వ్యాపారులు, పర్యాటక రంగం అభివృద్ధి చెందుతాయి. దేశ విదేశాల నుంచి వచ్చే సందర్శకులకు విశాఖ అందాలను పరిచయం చేసే అవకాశం లభిస్తుంది. ఒక క్రీడా పోటీ ద్వారా నగర బ్రాండ్ విలువ కూడా పెరుగుతుంది. అందువల్ల క్రీడలను కేవలం వినోదంగా కాకుండా ఆర్థిక అభివృద్ధికి దోహదపడే రంగంగా చూడాల్సిన సమయం వచ్చింది.

మహిళా క్రీడాకారులకు కూడా విశాఖలో మరింత ప్రోత్సాహం ఇవ్వాలి. మహిళల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు, సురక్షితమైన వసతి సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన బాలికలకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సహకారంతో క్రీడా పరికరాలు, శిక్షణ అందించాలి.

అలాగే ప్రైవేటు సంస్థలు కూడా తమ సామాజిక బాధ్యతలో భాగంగా క్రీడల అభివృద్ధికి సహకరించాలి. ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహక వేతనాలు, విద్యా సహాయం, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో విశాఖను ఒక సమగ్ర అంతర్జాతీయ క్రీడా నగరంగా తీర్చిదిద్దవచ్చు.

విశాఖకు ప్రకృతి ప్రసాదించిన అందాలు, సముద్ర తీరం, క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉన్న అవకాశాలు అన్నీ కలిసివస్తే ఈ నగరం అంతర్జాతీయ క్రీడా పటంలో మరింత బలమైన స్థానం సంపాదించగలదు. సరైన ప్రణాళిక, దీర్ఘకాలిక దృష్టి, ప్రభుత్వ సహకారం, ప్రజల భాగస్వామ్యంతో విశాఖను దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేయడం సాధ్యమే.

క్రీడల అభివృద్ధి అంటే కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదు... యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, జాతీయ భావనను పెంపొందించడం కూడా. ఆ దిశగా విశాఖలో అంతర్జాతీయ క్రీడల అభివృద్ధికి ఇప్పటి నుంచే పటిష్ఠమైన అడుగులు పడాలి.

# పార్టీ రేఖలు దాటిన వారిపై చర్యలు తప్పవు


**ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**

రాజకీయ పార్టీల్లో క్రమశిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, నిర్ణయాలు, నాయకత్వాన్ని గౌరవించడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత. అయితే పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించడం, పార్టీ రేఖలు దాటి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం వంటి అంశాలు రాజకీయ వర్గాల్లో తరచూ చర్చకు వస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉంటుంది.

ఒక రాజకీయ పార్టీ అనేది కేవలం నాయకులతో కూడిన సంస్థ కాదు. వేలాది, లక్షలాది మంది కార్యకర్తల శ్రమ, ప్రజల విశ్వాసం, నాయకుల కృషి, ఎన్నో సంవత్సరాల రాజకీయ ప్రయాణం కలిసి ఒక పార్టీకి బలాన్ని ఇస్తాయి. ఆ సంస్థను కాపాడుకోవడానికి క్రమశిక్షణ ఎంతో అవసరం. వ్యక్తిగత అభిప్రాయాలు, రాజకీయ ఆశయాలు ఉండటం సహజమే అయినప్పటికీ, అవి పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా మారకుండా చూసుకోవాలి.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉంది. పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలకు స్థానం ఉండాలి. అయితే పార్టీకి సంబంధించిన ముఖ్యమైన విషయాలను ముందుగా అంతర్గత వేదికల్లో చర్చించడం ఉత్తమమైన విధానం. నాయకత్వ నిర్ణయాలపై అసంతృప్తి ఉంటే పార్టీ సమావేశాల్లో ప్రశ్నించవచ్చు. తమ అభిప్రాయాలను పార్టీ పెద్దలకు తెలియజేయవచ్చు. కానీ అదే విషయాన్ని బహిరంగ వేదికలపై వివాదాస్పదంగా ప్రస్తావించడం వల్ల పార్టీకి నష్టం కలిగే అవకాశం ఉంటుంది.

పార్టీ రేఖలు దాటిన నాయకులపై చర్యలు తీసుకునే ముందు వారి వాదనను కూడా వినాల్సిన అవసరం ఉంది. ప్రతి విమర్శను పార్టీ వ్యతిరేక చర్యగా పరిగణించడం సరైంది కాదు. నిర్మాణాత్మక విమర్శలు పార్టీని మరింత బలోపేతం చేయగలవు. తప్పులను ఎత్తిచూపే నాయకులను శత్రువులుగా కాకుండా, సంస్థలో మార్పు కోరుకునే వ్యక్తులుగా చూడాలి. అయితే ఉద్దేశపూర్వకంగా పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయడం, క్రమశిక్షణను పదేపదే ఉల్లంఘించడం వంటి చర్యలను మాత్రం పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుంది.



ప్రస్తుతం సామాజిక మాధ్యమాల ప్రభావం రాజకీయాల్లో చాలా ఎక్కువగా ఉంది. ఒక నాయకుడు చేసిన వ్యాఖ్య కొన్ని నిమిషాల్లోనే వేలాది మందికి చేరుతుంది. అందువల్ల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మాట్లాడే ప్రతి మాటను జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. వ్యక్తిగత అభిప్రాయాన్ని పార్టీ అధికారిక అభిప్రాయంగా ప్రజలు భావించే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి పార్టీకి సంబంధించిన అంశాలపై మాట్లాడేటప్పుడు బాధ్యతాయుతమైన వైఖరి అవసరం.

పార్టీ క్రమశిక్షణ విషయంలో అందరికీ ఒకే నిబంధన ఉండాలి. చిన్న నాయకుడు తప్పు చేస్తే చర్యలు తీసుకుని, పెద్ద నాయకుడు అదే తప్పు చేస్తే పట్టించుకోకపోవడం సరికాదు. నిబంధనలు అందరికీ సమానంగా వర్తించినప్పుడే కార్యకర్తల్లో విశ్వాసం పెరుగుతుంది. పార్టీ నాయకత్వంపై నమ్మకం ఏర్పడుతుంది. క్రమశిక్షణ చర్యలు కూడా వ్యక్తిగత కక్ష సాధింపు కోసం కాకుండా పార్టీ ప్రయోజనాల కోసం ఉండాలి.

అదే సమయంలో పార్టీ నాయకత్వం కూడా కార్యకర్తలు, నాయకుల సమస్యలను వినాలి. నాయకత్వం అందుబాటులో లేకపోతే అసంతృప్తి పెరిగే అవకాశం ఉంటుంది. చిన్న సమస్యలు పెద్ద వివాదాలుగా మారవచ్చు. అందువల్ల క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి, నాయకులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం కల్పించాలి. అంతర్గత ప్రజాస్వామ్యం బలంగా ఉంటే బహిరంగ విభేదాలు తగ్గుతాయి.

రాజకీయ పార్టీల్లో పదవుల కోసం పోటీ ఉండటం సహజం. ప్రతి నాయకుడికి రాజకీయంగా ఎదగాలనే కోరిక ఉంటుంది. అయితే వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తు కోసం పార్టీని బలహీనపరిచే ప్రయత్నాలు చేయకూడదు. పదవి రాకపోయినా పార్టీ కోసం పనిచేసే మనస్తత్వం నాయకుల్లో ఉండాలి. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా కష్టపడి పనిచేసే నాయకులే ప్రజల విశ్వాసాన్ని పొందగలరు.

పార్టీ రేఖలు దాటిన వారిపై చర్యలు తీసుకునే విషయంలో కూడా ఒక స్పష్టమైన విధానం అవసరం. మొదట వివరణ కోరడం, అవసరమైతే హెచ్చరిక ఇవ్వడం, పార్టీ వేదికపై సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించడం వంటి చర్యలు చేపట్టవచ్చు. అయినప్పటికీ క్రమశిక్షణ ఉల్లంఘన కొనసాగితే పార్టీ నియమావళి ప్రకారం సస్పెన్షన్, పదవి నుంచి తొలగింపు లేదా ఇతర చర్యలు తీసుకోవచ్చు. ప్రతి చర్యకు సరైన కారణం ఉండాలి.

పార్టీ బలహీనపడటానికి ప్రధాన కారణాల్లో అంతర్గత విభేదాలు ఒకటి. నాయకులు పరస్పరం విమర్శించుకోవడం, కార్యకర్తలను వర్గాలుగా విడదీయడం, వ్యక్తిగత ఆధిపత్యం కోసం పోరాడటం వంటి అంశాలు పార్టీకి నష్టం కలిగిస్తాయి. ప్రజలు కూడా నాయకుల మధ్య జరుగుతున్న వివాదాలను గమనిస్తారు. ఎన్నికల సమయంలో అలాంటి విభేదాలు పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపవచ్చు.

అందువల్ల రాజకీయ నాయకులు వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకు, పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. విభేదాలు వచ్చినప్పుడు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. పార్టీ రేఖలను గౌరవించడం అంటే నాయకత్వాన్ని అంధంగా అనుసరించడం కాదు. పార్టీ సిద్ధాంతాలు, నియమాలు, సంస్థాగత నిర్ణయాలను గౌరవిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం.

మొత్తంగా చూస్తే, పార్టీ రేఖలు దాటి వ్యవహరించే వారిపై అవసరమైన సమయంలో చర్యలు తీసుకోవడం పార్టీ క్రమశిక్షణకు అవసరం. అదే సమయంలో భిన్నాభిప్రాయాలకు తగిన గౌరవం ఇవ్వడం కూడా అంతే ముఖ్యం. కఠినత్వం, ప్రజాస్వామ్యం రెండింటి మధ్య సమతుల్యత పాటించినప్పుడే రాజకీయ పార్టీలు దీర్ఘకాలం బలంగా నిలబడగలవు.

పార్టీ రేఖలను గౌరవించడం ప్రతి నాయకుడి బాధ్యత. పార్టీని బలహీనపరిచే చర్యలపై చర్యలు తప్పవు. అయితే ఆ చర్యలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా, అందరికీ సమానంగా ఉండాలి. అదే నిజమైన రాజకీయ క్రమశిక్షణకు నిదర్శనం.

# మంచిర్యాలలో నూతన భవనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**

మంచిర్యాల జిల్లాలో నూతనంగా నిర్మించిన భవనాన్ని జిల్లా కలెక్టర్ ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ నూతన భవనం అందుబాటులోకి రావడంతో అధికారులు, సిబ్బంది, ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది.

ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం భవనంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. కార్యాలయ గదులు, సిబ్బందికి కల్పించిన సౌకర్యాలు, ప్రజలకు అందించే సేవలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.

నూతన భవనంలో ఆధునిక సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. కార్యాలయ కార్యకలాపాలు సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని వివరించారు.



ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజలకు చేరే విషయంలో క్షేత్రస్థాయి అధికారులు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అధికారి ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సరైన సమాచారం అందించడం కూడా ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ పథకానికి అర్హత ఏమిటి, దరఖాస్తు ఎలా చేసుకోవాలి, అవసరమైన పత్రాలు ఏమిటి వంటి విషయాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలను సులభంగా పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

నూతన భవనం ప్రారంభంతో సంబంధిత కార్యాలయ సేవలు మరింత సౌకర్యవంతంగా అందుబాటులోకి వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలను పొందేందుకు ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడంలో కొత్త భవనం ఉపయోగపడుతుందని తెలిపారు.

ప్రారంభ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు. అధికారులు కలెక్టర్‌కు భవన నిర్మాణానికి సంబంధించిన వివరాలను వివరించారు. భవిష్యత్తులో కార్యాలయాన్ని మరింత ప్రజలకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో భాగంగా నూతన భవనాల నిర్మాణం, పాత భవనాల ఆధునీకరణ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన, వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

మొత్తంగా నూతన భవనం ప్రారంభం మంచిర్యాల జిల్లా పరిపాలనా వ్యవస్థలో మరో ముందడుగుగా నిలిచింది. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ భవనం ద్వారా అధికారులు మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని స్థానికులు ఆకాంక్షించారు.

## సంపాదకీయం.

# స్త్రీ ధర్మం -- పురుష ధర్మం

సృష్టి ధర్మంలో ఎవరి బాధ్యతలు వారివి

మనిషి జీవితాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా సృష్టి ధర్మాన్ని అర్థం చేసుకోవాలి. ఈ ప్రపంచంలో ప్రతి జీవికి ప్రకృతి కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలు, శక్తులు ఇచ్చింది. ప్రతి ఒక్కరి పాత్ర ఒకేలా ఉండదు. ఒకరికి ఉన్న శక్తి మరొకరికి ఉండకపోవచ్చు. అందులో గొప్పది ఎవరు? తక్కువ ఎవరు? అనే ప్రశ్నకు ప్రకృతి ఎప్పుడూ సమాధానం ఇవ్వలేదు. ఎందుకంటే సృష్టి మొత్తం పరస్పర ఆధారితమైన వ్యవస్థ.

స్త్రీ, పురుషుల విషయంలో కూడా ఇదే సత్యం.

స్త్రీకి ఒక ప్రత్యేకమైన శక్తి ఉంది. పురుషుడికి మరో ప్రత్యేకమైన శక్తి ఉంది. ఈ రెండూ కలిసినప్పుడే కుటుంబం ఏర్పడుతుంది. కుటుంబం ఏర్పడినప్పుడే సంతానం, తరతరాల కొనసాగింపు, సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. అందుకే స్త్రీ ధర్మం, పురుష ధర్మం అనే విషయాలను పోటీగా చూడకుండా, పరస్పర పూరకమైన బాధ్యతలుగా చూడాలి.

ప్రకృతి మనకు ఇచ్చిన గొప్ప సత్యాన్ని ఒకసారి ఆలోచించండి.

శాస్త్రీయంగా చూసినా, సృష్టి పరంగా చూసినా, ఒక బిడ్డను గర్భంలో ధరించి, తన శరీరంలో పెంచి, ప్రసవించి ఈ భూమిపైకి తీసుకురాగల శక్తి స్త్రీకి మాత్రమే ఉంది. పురుషుడు ఆ ప్రక్రియలో భాగస్వామి అయినప్పటికీ, గర్భధారణను మోసి బిడ్డను ప్రసవించే శక్తి పురుషుడికి లేదు.

ఇది స్త్రీ గొప్పదని, పురుషుడు తక్కువని చెప్పడానికి కాదు.

అలాగే పురుషుడు గొప్పవాడని కూడా చెప్పడానికి కాదు.

ఇది సృష్టి ధర్మం.

ప్రకృతి ఎవరికీ అన్యాయం చేయలేదు. ఎవరికీ అన్నీ ఇవ్వలేదు. ప్రతి ఒక్కరికీ కొన్ని ప్రత్యేకమైన శక్తులను ఇచ్చింది. స్త్రీకి మాతృత్వాన్ని ప్రసాదించింది. పురుషుడికి తనదైన శారీరక, సామాజిక, కుటుంబ బాధ్యతలను నిర్వర్తించే శక్తులను ఇచ్చింది.

అందుకే "నేనే గొప్ప" అని స్త్రీ అనకూడదు. "నేనే గొప్ప" అని పురుషుడు కూడా అనకూడదు.

ఎందుకంటే ఇద్దరూ లేకుండా సృష్టి సంపూర్ణం కాదు.

మన భారతీయ తత్వంలో ఈ సత్యాన్ని ఎంతో అందంగా అర్ధనారీశ్వర తత్వం ద్వారా చెప్పారు. శివుడు ఒకవైపు, పార్వతీదేవి మరోవైపు కాదు; ఇద్దరూ కలిసిన సంపూర్ణ రూపమే అర్ధనారీశ్వరుడు. దాని వెనుక ఉన్న గొప్ప సందేశం ఏమిటంటే---శక్తి మరియు చైతన్యం పరస్పరం విడదీయలేనివి.

అందుకే స్త్రీని కేవలం ఇంటి పనులకు పరిమితం చేయడం కూడా తప్పు. పురుషుడిని కేవలం సంపాదించే యంత్రంగా చూడడం కూడా తప్పు.

మన పురాణాల్లో స్త్రీకి ఇచ్చిన గౌరవం అపారమైనది. పార్వతీదేవి శక్తికి ప్రతీక. లక్ష్మీదేవి సంపదకు ప్రతీక. సరస్వతీదేవి విద్యకు ప్రతీక. దుర్గాదేవి పరాక్రమానికి ప్రతీక. అంటే మన సంస్కృతి స్త్రీలోని వివిధ శక్తులను గుర్తించింది.

అదే సమయంలో పురుష ధర్మాన్ని కూడా మన ఇతిహాసాలు ఎంతో స్పష్టంగా వివరించాయి.

శ్రీరాముడు పుత్రధర్మాన్ని పాటించాడు. రాజధర్మాన్ని పాటించాడు. ప్రజల పట్ల బాధ్యతను స్వీకరించాడు. భీష్ముడు తన ప్రతిజ్ఞకు కట్టుబడ్డాడు. అర్జునుడు తన కర్తవ్యంపై సందిగ్ధత చెందినప్పుడు శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా కర్తవ్య ధర్మాన్ని బోధించాడు.

అంటే పురుషుడి గొప్పతనం కేవలం అతని శారీరక బలంలో లేదు. తనపై ఉన్న బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించడంలో ఉంది.

అలాగే స్త్రీ గొప్పతనం కేవలం ఆమె మాతృత్వంలోనే లేదు. ఆమె ఆలోచనలో, సహనంలో, ధైర్యంలో, జ్ఞానంలో, కుటుంబాన్ని నడిపించే సామర్థ్యంలో కూడా ఉంది.

సావిత్రి కథను చూడండి. తన భర్త ప్రాణాల కోసం యమధర్మరాజుని ఎదిరించిన స్త్రీగా ఆమెను మన పురాణ సంప్రదాయం గుర్తించింది. ద్రౌపది అన్యాయాన్ని ప్రశ్నించింది. సీతాదేవి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ తన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకుంది.

అంటే మన సంప్రదాయంలో స్త్రీ అంటే బలహీనత కాదు---శక్తి, సహనం, ధైర్యం, త్యాగం, మాతృత్వం కలిసిన రూపం.

అయితే ఈ రోజుల్లో మనం ఒక విషయం మరచిపోతున్నాం.

స్త్రీలు పూజలు చేస్తే పురుషులు కూడా పూజలు చేయాలని అడగడం తప్పు కాదు. కానీ అదే సమయంలో స్త్రీ ధర్మాన్ని పురుష ధర్మంతో పోటీగా చూడడం కూడా సరైంది కాదు.

ఒక భార్య వ్రతం చేస్తే ఆమె భర్త దానిని గౌరవించాలి. ఒక తల్లి పిల్లలకు పూజా విధానం, సంస్కారం నేర్పితే తండ్రి కూడా పిల్లల జీవితంలో తన బాధ్యతను నిర్వర్తించాలి. ఒక భర్త కుటుంబ ఆర్థిక బాధ్యతను మోస్తే భార్య కూడా అతని కష్టాన్ని గుర్తించాలి.

ఇది పోటీ కాదు.

ఇది భాగస్వామ్యం.

"నేను ఎక్కువ చేశాను... నువ్వు తక్కువ చేశావు" అనే లెక్కలు మొదలైన చోట కుటుంబంలో శాంతి తగ్గుతుంది.

"నువ్వు నీ బాధ్యతను నిర్వర్తించు, నేను నా బాధ్యతను నిర్వర్తిస్తాను; అవసరమైనప్పుడు మనం ఒకరికొకరం అండగా నిలుద్దాం" అనే భావన వచ్చినప్పుడు కుటుంబం బలపడుతుంది.

ఇక్కడే స్త్రీ ధర్మం, పురుష ధర్మం రెండూ ఒకదానితో ఒకటి కలుస్తాయి.

స్త్రీకి మాతృత్వం ప్రకృతి ఇచ్చిన అద్భుతమైన బాధ్యత. పురుషుడికి కుటుంబ రక్షణ, పోషణ, బాధ్యతను స్వీకరించే కర్తవ్యం ఉంది. అయితే కాలానుగుణంగా బాధ్యతల రూపం మారవచ్చు. ఈ రోజుల్లో మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. పురుషులు కూడా ఇంటి పనుల్లో సహాయం చేస్తున్నారు. పిల్లల పెంపకంలో ఇద్దరూ భాగస్వాములు అవుతున్నారు.

ఇది ధర్మానికి వ్యతిరేకం కాదు.

ధర్మం యొక్క మూలం బాధ్యత. పని యొక్క రూపం కాలానుగుణంగా మారవచ్చు.

ఒకప్పుడు కుటుంబానికి అవసరమైన బాధ్యతలు వేరుగా ఉండవచ్చు. ఈ రోజుల్లో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. కాబట్టి పరస్పర సహకారం అవసరం.

కానీ సహకారం పేరుతో సృష్టి మనకు ఇచ్చిన సహజమైన ప్రత్యేకతలను తక్కువ చేయకూడదు.

స్త్రీ మాతృత్వం అపూర్వమైనది. పురుషుడి తండ్రిత్వం కూడా అంతే బాధ్యతతో కూడుకున్నది. బిడ్డ పుట్టడం ఒక జీవశాస్త్రీయ ప్రక్రియ మాత్రమే కాదు; బిడ్డను మంచి మనిషిగా తీర్చిదిద్దడం తల్లిదండ్రులిద్దరి ధర్మం.

అందుకే స్త్రీ పురుషులు ఒకరితో ఒకరు పోటీ పడాల్సిన అవసరం లేదు.

స్త్రీ గొప్పదా? పురుషుడు గొప్పవాడా?

ఈ ప్రశ్నకే సరైన సమాధానం---

సృష్టి ముందు ఇద్దరూ అవసరమైనవారే.

స్త్రీ లేకుండా మాతృత్వం లేదు. పురుషుడు లేకుండా తండ్రిత్వం లేదు. తల్లి ప్రేమ లేకుండా బాల్యం అసంపూర్ణం. తండ్రి బాధ్యత లేకుండా కుటుంబ నిర్మాణం కూడా అసంపూర్ణం. ఇద్దరూ కలిసి పిల్లలకు జీవితం ఇస్తారు; ఇద్దరూ కలిసి వారికి విలువలు నేర్పాలి.

కాబట్టి "నేనే గొప్ప" అనే భావన స్త్రీలోనూ ఉండకూడదు, పురుషుడిలోనూ ఉండకూడదు.

ఎందుకంటే గొప్పతనం అనేది మరొకరిని ఓడించడంలో లేదు.

తనకు లభించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడంలోనే ఉంది.

స్త్రీ తన ధర్మాన్ని గౌరవంగా నిర్వర్తించాలి. పురుషుడు తన ధర్మాన్ని బాధ్యతగా నిర్వర్తించాలి. ఒకరి ధర్మాన్ని మరొకరు గౌరవించాలి. అవసరమైనప్పుడు ఒకరికి ఒకరు సహాయం చేయాలి.

అదే నిజమైన దాంపత్యం.

అదే కుటుంబ ధర్మం.

అదే మన భారతీయ సంస్కృతి చెప్పే సమన్వయం.

సృష్టి ధర్మం మనకు నేర్పే గొప్ప పాఠం ఒక్కటే---

ఎవరి శక్తి వారిది... ఎవరి బాధ్యత వారిది... కానీ సృష్టి కొనసాగడానికి, కుటుంబం నిలవడానికి, సమాజం అభివృద్ధి చెందడానికి అందరి పాత్ర అవసరమే.

కాబట్టి స్త్రీని తక్కువ చేయకూడదు. పురుషుడిని తక్కువ చేయకూడదు. ఒకరిని మరొకరితో పోల్చకూడదు.

స్త్రీ శక్తిని గౌరవిద్దాం. పురుష బాధ్యతను గౌరవిద్దాం. రెండింటినీ కలిపి కుటుంబ ధర్మాన్ని కాపాడుదాం.

అదే సృష్టి ధర్మం.

అదే సంస్కృతి.

అదే సమన్వయం.

అదే నిజమైన జీవన ధర్మం.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 24, 2026
www.trinetnews.com

# యునైటెడ్ కింగ్డమ్‌లో డెంటల్ ట్రీట్మెంట్‌కు ఫైనాన్స్ -- ఆరోగ్య సేవల్లో ఒక వినూత్న విధానం

**ఆరోగ్యం కోసం రుణం... ఒక గొప్ప సామాజిక ఆలోచన**

**ట్రైన్ నెట్ న్యూస్. 23 ఆగస్టు 2026**

ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు ప్రజల అవసరాలను తీర్చడానికి అనేక రకాల రుణాలను అందిస్తున్నాయి. విద్య కోసం ఎడ్యుకేషన్ లోన్, ఇల్లు కొనుగోలు చేయడానికి హౌసింగ్ లోన్, కార్లు, ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేయడానికి వెహికల్ లోన్స్, వ్యాపారాల కోసం బిజినెస్ లోన్స్, విదేశీ పర్యటనల కోసం ట్రావెల్ లోన్స్ వంటి ఎన్నో రకాల ఆర్థిక సదుపాయాలు మనకు సుపరిచితమే.

కానీ, యునైటెడ్ కింగ్డమ్‌లో మరో ప్రత్యేకమైన ఆర్థిక సేవ అందుబాటులో ఉంది. అదే డెంటల్ ట్రీట్మెంట్ (దంత వైద్యం) కోసం ఫైనాన్స్. చాలా మందికి ఇది ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. మరికొందరికి ఇది ఎంతో ఆనందాన్ని, భరోసాను కలిగించే విధానం. ఎందుకంటే, డబ్బు లేకపోవడం వల్ల ఎవరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదనే ఉద్దేశంతో ఈ విధానం అభివృద్ధి చెందింది.

దంత వైద్యం ఎందుకు ఖరీదైనది?

దంతాల సమస్యలు చిన్నవిగా కనిపించినా, వాటి చికిత్స ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ప్రైవేట్ డెంటల్ క్లినిక్‌లలో చేసే చికిత్సలకు వేల పౌండ్లు ఖర్చవుతాయి.

**ఉదాహరణకు:**

- డెంటల్ ఇంప్లాంట్స్
- రూట్ కెనాల్ ట్రీట్మెంట్
- క్రౌన్స్
- బ్రిడ్జెస్
- ఆర్థోడాంటిక్ బ్రేసెస్
- కాస్మెటిక్ డెంటిస్ట్రీ
- పూర్తి నోటి పునర్నిర్మాణం

ఈ చికిత్సలను ఒకేసారి చెల్లించడం ప్రతి ఒక్కరికీ సాధ్యం కాదు. అందుకే ఫైనాన్స్ సౌకర్యం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోంది.

ఎలా పనిచేస్తుంది ఈ ఫైనాన్స్ విధానం?

యునైటెడ్ కింగ్డమ్‌లో అనేక ప్రైవేట్ డెంటల్ క్లినిక్‌లు ప్రత్యేక ఫైనాన్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకుని ఉంటాయి.

రోగి చికిత్స కోసం క్లినిక్‌కు వచ్చినప్పుడు,

- ముందుగా చికిత్స ఖర్చును అంచనా వేస్తారు.
- తర్వాత ఫైనాన్స్ ఆప్షన్ గురించి వివరిస్తారు.
- అవసరమైతే అక్కడికక్కడే దరఖాస్తు చేస్తారు.
- రోగి వివరాలను పరిశీలించి కొన్ని నిమిషాల్లోనే ఆమోదం లభించే సందర్భాలు కూడా ఉంటాయి.
- ఫైనాన్స్ సంస్థ నేరుగా క్లినిక్‌కు మొత్తం చెల్లిస్తుంది.
- అనంతరం రోగి నెలవారీ వాయిదాల రూపంలో చెల్లిస్తాడు.

ఈ మొత్తం ప్రక్రియ చాలా వేగంగా పూర్తవుతుంది.

పాంప్లెట్ల ద్వారా అవగాహన

యునైటెడ్ కింగ్డమ్‌లోని అనేక డెంటల్ క్లినిక్‌లలో రిసెప్షన్ వద్ద ప్రత్యేక పాంప్లెట్లు ఉంచుతారు.

వాటిలో:

- ఎంత వరకు ఫైనాన్స్ లభిస్తుంది?
- ఎంతకాలం వాయిదాలు?
- వడ్డీ ఉందా?
- వడ్డీ లేని పథకాలు ఏవి?
- ఎలా దరఖాస్తు చేయాలి?

అనే వివరాలు స్పష్టంగా ఉంటాయి.

దీంతో రోగులు ఎటువంటి సందేహం లేకుండా నిర్ణయం తీసుకోగలుగుతారు.

తక్షణ ఆమోదం -- గొప్ప సౌకర్యం

గతంలో రుణం తీసుకోవాలంటే బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వచ్చేది.

కానీ ఇప్పుడు,

- క్లినిక్‌లోనే దరఖాస్తు
- డిజిటల్ వెరిఫికేషన్
- క్రెడిట్ పరిశీలన
- కొన్ని నిమిషాల్లో నిర్ణయం

అనే విధంగా ప్రక్రియ సాగుతోంది.

ఇది ఆధునిక సాంకేతికత వల్ల సాధ్యమైంది.

క్లినిక్‌కు ప్రయోజనం

ఈ విధానం వల్ల క్లినిక్‌కు కూడా లాభమే.

ఎందుకంటే,

- చికిత్స పూర్తయిన వెంటనే మొత్తం డబ్బు అందుతుంది.
- వాయిదాల వసూళ్ల బాధ్యత ఉండదు.
- నగదు ప్రవాహం మెరుగవుతుంది.
- మరింత మంది రోగులను ఆకర్షించగలుగుతారు.

రోగికి కలిగే ప్రయోజనాలు

ఈ విధానం వల్ల రోగికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

- ఒకేసారి భారీ మొత్తం చెల్లించాల్సిన అవసరం ఉండదు.
- అత్యవసర చికిత్స ఆలస్యం కాదు.
- కుటుంబ బడ్జెట్‌పై భారం తగ్గుతుంది.
- ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయాల్సిన పరిస్థితి రాదు.
- అవసరమైన చికిత్సను వెంటనే పొందగలుగుతారు.

ఎన్‌హెచ్‌ఎస్ (చీనూ) మరియు ప్రైవేట్ చికిత్స

యునైటెడ్ కింగ్డమ్‌లో నేషనల్ హెల్త్ సర్వీస్ (చీనూ) ద్వారా అనేక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, డెంటల్ సేవలు ప్రతి సందర్భంలో పూర్తిగా ఉచితం కావు. కొన్ని చికిత్సలు చీనూ ద్వారా తక్కువ ఖర్చుతో లభిస్తాయి. అయితే చాలా మంది వేగవంతమైన సేవలు లేదా ప్రత్యేక చికిత్సల కోసం ప్రైవేట్ డెంటల్ క్లినిక్‌లను ఎంచుకుంటారు. అలాంటి సందర్భాల్లో ఫైనాన్స్ సదుపాయం వారికి ఎంతో ఉపయోగపడుతుంది.

వడ్డీ లేని పథకాలు

కొన్ని ఫైనాన్స్ పథకాలలో

- 6 నెలలు
- 12 నెలలు

వడ్డీ లేకుండా వాయిదాలు చెల్లించే అవకాశం ఉంటుంది.

పెద్ద మొత్తాల చికిత్సలకు

- 24
- 36
- 48
- 60 నెలల వరకు

వాయిదాల సౌకర్యం కూడా ఉంటుంది.

క్రెడిట్ బాధ్యత కూడా అవసరం

ఫైనాన్స్ సౌకర్యం ఉన్నంత మాత్రాన అందరికీ వెంటనే రుణం లభించదు.

సాధారణంగా పరిశీలించే అంశాలు:

- ఆదాయం
- ఉద్యోగం
- క్రెడిట్ హిస్టరీ
- చెల్లించే సామర్థ్యం

ఇవి సంతృప్తికరంగా ఉంటేనే ఆమోదం లభిస్తుంది.భారతదేశానికి ఇది ఒక మంచి ఆదర్శంభారతదేశంలో కూడా వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి.హృదయ శస్త్రచికిత్సలు, క్యాన్సర్ చికిత్సలు, దంత వైద్యం, కంటి ఆపరేషన్లు వంటి చికిత్సలకు లక్షల రూపాయలు అవసరమవుతున్నాయి.ఇలాంటి సమయంలో పారదర్శకమైన, తక్కువ వడ్డీతో కూడిన ఆరోగ్య ఫైనాన్స్ వ్యవస్థ మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.

ఇన్సూరెన్స్‌తో పాటు ఫైనాన్స్

ప్రతి చికిత్స బీమా పరిధిలో ఉండదు.

అందువల్ల,

- కొంత మొత్తం ఇన్సూరెన్స్ చెల్లిస్తుంది.
- మిగిలిన మొత్తాన్ని ఫైనాన్స్ ద్వారా చెల్లించే విధానం కూడా అభివృద్ధి చెందుతోంది.

ఇది ప్రజలకు ఆర్థికంగా ఎంతో ఉపశమనం కలిగిస్తుంది.

ఆరోగ్యాన్ని ముందుగా కాపాడే సంస్కృతి

యునైటెడ్ కింగ్డమ్‌లో ప్రజలు ఆరోగ్యాన్ని వాయిదా వేయరు.

"డబ్బు వచ్చిన తర్వాత చికిత్స" అనే భావన కంటే,

"ముందు ఆరోగ్యం -- తర్వాత చెల్లింపు"

అనే ఆలోచనకు అక్కడి వ్యవస్థ ప్రాధాన్యత ఇస్తోంది.

ఇది ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.

డిజిటల్ యుగంలో ఆరోగ్య ఆర్థిక సేవలు

నేటి ప్రపంచంలో ఫైనాన్స్ కూడా పూర్తిగా డిజిటల్ అయింది.

- ఆన్‌లైన్ దరఖాస్తులు
- తక్షణ ఆమోదాలు
- డిజిటల్ ఒప్పందాలు
- ఆటోమేటిక్ జువీ×లు
- ఆన్‌లైన్ స్టేట్‌మెంట్లు

ఇవన్నీ రోగికి మరింత సౌలభ్యాన్ని కలిగిస్తున్నాయి.

సామాజిక దృక్పథం

ఈ విధానం వెనుక ఉన్న ప్రధాన భావన ఎంతో గొప్పది.

"డబ్బు లేక ఆరోగ్యాన్ని కోల్పోవద్దు."

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఆర్థిక వ్యవస్థ కూడా భాగస్వామి కావడం ఒక అభివృద్ధి చెందిన సమాజ లక్షణం.

భారతదేశంలో అవకాశాలు

భారతదేశంలో కూడా కొన్ని ఆసుపత్రులు, ఫిన్‌టెక్ సంస్థలు, బ్యాంకులు వైద్య రుణాలు అందిస్తున్నప్పటికీ, అవి ఇంకా అన్ని ప్రాంతాలకు చేరలేదు. ముఖ్యంగా దంత వైద్యం, చిన్న మరియు మధ్య తరహా చికిత్సల కోసం సులభమైన, వేగవంతమైన ఫైనాన్స్ పథకాలు విస్తరించడానికి అవకాశం ఉంది. సరైన నియంత్రణ, పారదర్శకత మరియు వినియోగదారుల అవగాహన ఉంటే ఈ రంగం మరింత అభివృద్ధి చెందుతుంది.

ముగింపు

యునైటెడ్ కింగ్డమ్‌లో డెంటల్ ట్రీట్మెంట్‌కు ఫైనాన్స్ సౌకర్యం అందించడం కేవలం ఒక ఆర్థిక సేవ మాత్రమే కాదు; అది ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చే సామాజిక దృక్పథానికి నిదర్శనం. అవసరమైన చికిత్సను డబ్బు లేమి కారణంగా వాయిదా వేయకుండా, సులభమైన వాయిదాల ద్వారా చికిత్స పొందే అవకాశం కల్పించడం అభినందనీయమైన విధానం.

ప్రపంచ దేశాలు ఆరోగ్య సేవల్లో కొత్త కొత్త మార్గాలను అన్వేషిస్తున్న ఈ కాలంలో, ఇటువంటి ఆరోగ్య ఫైనాన్స్ పథకాలు ప్రజల జీవితాల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. భారతదేశం వంటి దేశాలు కూడా ఈ అనుభవాలను అధ్యయనం చేసి, ప్రజలకు అందుబాటులో ఉండే, పారదర్శకమైన మరియు బాధ్యతాయుతమైన వైద్య ఫైనాన్స్ వ్యవస్థలను మరింత బలోపేతం చేయగలిగితే, ఆరోగ్యరంగంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభమైనట్టే అవుతుంది.

"ఆరోగ్యమే మహాభాగ్యం" అనే మాటకు, "ఆరోగ్యానికి ఆర్థిక భరోసా" అనే కొత్త భావనను జోడించిన దేశాల్లో యునైటెడ్ కింగ్డమ్ ఒక మంచి ఉదాహరణగా నిలుస్తోంది.

# ఏ.ఈ. నూకరాజు కుటుంబ ఆత్మహత్య ఘటన.. నిందితుడు సాదిక్‌ను కఠినంగా శిక్షించాలి

**ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**



సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిన ఏ.ఈ. నూకరాజు కుటుంబ ఆత్మహత్య ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఒక వ్యక్తి, ఒక కుటుంబం ఆర్థికంగా, మానసికంగా ఎంతటి ఒత్తిడికి గురైతే ఇలాంటి అత్యంత విషాదకరమైన నిర్ణయం తీసుకుంటారో ఈ ఘటన మరోసారి ఆలోచింపజేస్తోంది. నూకరాజు కుటుంబం ఎదుర్కొన్న పరిస్థితులపై సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, సామాజిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఈ ఘటనలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సాదిక్‌పై ఎలాంటి రాజకీయ, ఆర్థిక లేదా ఇతర ప్రభావాలకు తావు లేకుండా నిష్పక్షపాత విచారణ జరపాలి. బాధిత కుటుంబానికి జరిగిన అన్యాయానికి కారణమైన ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టం ముందు నిలబెట్టాలి. కేవలం అరెస్టులు చేసి కేసును పక్కన పెట్టకుండా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు దర్యాప్తును పారదర్శకంగా కొనసాగించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

కుటుంబ ఆత్మహత్యలు అనేవి కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషాదాలు మాత్రమే కాదు. అవి సమాజంలోని వ్యవస్థలపై కూడా అనేక ప్రశ్నలను లేవనెత్తుతాయి. ఒక వ్యక్తిని లేదా కుటుంబాన్ని నిరంతరం వేధింపులకు గురిచేయడం, మానసికంగా కుంగదీయడం, ఆర్థికంగా ఒత్తిడి చేయడం వంటి చర్యలు ఎంత ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తాయో ఈ ఘటనలు గుర్తు చేస్తున్నాయి. ఎవరికైనా అన్యాయం జరిగితే చట్టం తమకు రక్షణ కల్పిస్తుందనే నమ్మకం ప్రతి పౌరుడికి ఉండాలి.

నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై లోతైన విచారణ జరపాలి. మరణానికి ముందు కుటుంబ సభ్యులు ఎవరిని సంప్రదించారు? ఎవరిపై ఆరోపణలు చేశారు? వారికి ఎలాంటి బెదిరింపులు లేదా ఒత్తిళ్లు ఎదురయ్యాయి? ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత వివాదాలు లేదా ఇతర అంశాలు ఏవైనా ఈ ఘటనకు కారణమయ్యాయా? అనే కోణాల్లో దర్యాప్తు జరగాలి. నిజాలు వెలుగులోకి రావడం ద్వారానే బాధితులకు న్యాయం జరుగుతుంది.

సాదిక్‌పై ఉన్న ఆరోపణలు నిజమని దర్యాప్తులో తేలితే అతనిపై చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలి. నేరం చేసినవారికి శిక్ష తప్పదనే సందేశం సమాజానికి వెళ్లాలి. అయితే విచారణ పూర్తికాకముందే ఎవరినైనా దోషిగా ప్రకటించడం సరైనది కాదు. అదే సమయంలో, కేసును బలహీనపరిచే ప్రయత్నాలు, సాక్షులను ప్రభావితం చేయడం లేదా బాధితులకు న్యాయం జరగకుండా అడ్డుకునే చర్యలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదు.

ఈ విషాద ఘటనలో నూకరాజు కుటుంబం ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. వారి కుటుంబ సభ్యులు, బంధువులు ఎదుర్కొంటున్న వేదనను మాటల్లో చెప్పడం సాధ్యం కాదు. ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు. సమస్యలు ఎంత తీవ్రమైనవైనా చట్టపరమైన మార్గాలు, కుటుంబ సభ్యుల సహకారం, సమాజంలోని బాధ్యతాయుత వ్యక్తుల మద్దతుతో పరిష్కారాలను వెతకాలి. అదే సమయంలో బాధితులు తమ సమస్యలను చెప్పుకునేందుకు భయపడకుండా ఉండే పరిస్థితులను ప్రభుత్వం, పోలీసులు, సమాజం కల్పించాలి.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడడం అందరి బాధ్యత. వేధింపులు, బెదిరింపులు లేదా అన్యాయం ఎదుర్కొంటున్న వ్యక్తులు వెంటనే పోలీసులను, సంబంధిత అధికారులను ఆశ్రయించాలి. ఫిర్యాదులపై అధికారులు కూడా సున్నితంగా స్పందించాలి. చిన్న సమస్యగా భావించి నిర్లక్ష్యం చేస్తే అది తరువాత పెద్ద విషాదానికి దారితీసే అవకాశం ఉంటుంది. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించడం ద్వారా అనేక కుటుంబాలను కాపాడవచ్చు.

నూకరాజు కుటుంబ ఘటనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. అవసరమైతే ఉన్నతాధికారులతో ప్రత్యేక దర్యాప్తు నిర్వహించాలి. దర్యాప్తు పురోగతిపై ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి. బాధిత కుటుంబ సభ్యులకు అవసరమైన న్యాయ సహాయం, ఆర్థిక సహాయం అందించడాన్ని కూడా ప్రభుత్వం పరిశీలించాలి. బాధితుల కుటుంబానికి న్యాయం చేయడమే కాకుండా, ఇలాంటి ఘటనలకు కారణమయ్యే పరిస్థితులను నివారించే దిశగా చర్యలు తీసుకోవాలి.

చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమే. అధికారం, డబ్బు లేదా పలుకుబడి ఉన్నా నేరం చేసి తప్పించుకునే అవకాశం ఉండకూడదు. నూకరాజు కుటుంబం విషాదాంతానికి నిజంగా ఎవరు కారణమయ్యారో నిర్ధారించి, దోషులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. న్యాయ ప్రక్రియ వేగంగా సాగితేనే బాధిత కుటుంబానికి కొంతైనా న్యాయం జరుగుతుంది.

ఈ ఘటన ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, సమాజాన్ని కూడా కలిచివేసింది. ఇకపై మరే కుటుంబం ఇలాంటి విషాద పరిస్థితిని ఎదుర్కోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి. నూకరాజు కుటుంబ ఆత్మహత్య ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిజాలు బయటకు రావాలి.. బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి.. నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించబడాలి. ఇదే ప్రజల డిమాండ్.

## రాజమహేంద్రవరం రోడ్లపై మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సంబరాలు



**ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**

రాజమహేంద్రవరం నగరంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి తమ అభిమాన నటుడి జన్మదినాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో చిరంజీవి భారీ కటౌట్లు, బ్యానర్లు, జెండాలు ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటుకున్నారు.

పుట్టినరోజు సందర్భంగా అభిమాన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదానం, పేదలకు సహాయం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. పలువురు అభిమానులు చిరంజీవి సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవలో కూడా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

రాజమహేంద్రవరం ప్రధాన రహదారులపై మెగా అభిమానుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిరంజీవి చిత్రాల్లోని ప్రముఖ పాటలకు యువత నృత్యాలు చేస్తూ సందడి చేసింది. పలుచోట్ల టపాసులు కాల్చి, స్వీట్లు పంచి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి చిత్రాలకు సంబంధించిన పెద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి అభిమానులు తమ ప్రేమను వ్యక్తం చేశారు.


అభిమానులంతా ఒకే వేదికపై చేరి "హ్యాపీ బర్త్‌డే మెగాస్టార్" అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అనేక మంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. చిరంజీవి సినిమాలతో పెరిగిన తరంతో పాటు యువతరం కూడా ఆయనపై అపారమైన అభిమానాన్ని చూపడం విశేషం.

చిరంజీవి సినీ జీవితంలో అనేక దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. నటుడిగా, నిర్మాతగా, సామాజిక సేవకుడిగా ఆయన తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. అందువల్లే ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు భారీ స్థాయిలో వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

రాజమహేంద్రవరం రోడ్లపై జరిగిన ఈ వేడుకలు నగర ప్రజల దృష్టిని ఆకర్షించాయి. అభిమాన సంఘాల నాయకులు మాట్లాడుతూ, తమ అభిమాన నటుడు చిరంజీవి ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు సినీ ప్రేక్షకులను అలరించాలని కోరుకున్నారు. చిరంజీవి మరిన్ని విజయాలు సాధించి తెలుగు సినీ పరిశ్రమకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

మొత్తానికి, రాజమహేంద్రవరం రోడ్లు మెగా అభిమానుల కోలాహలంతో మార్మోగాయి. చిరంజీవిపై అభిమానులకు ఉన్న ప్రేమ, అభిమానం మరోసారి ఈ పుట్టినరోజు వేడుకల ద్వారా స్పష్టమైంది. సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అభిమానుల సందడితో రాజమహేంద్రవరంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి.

## ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలి: మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్



**ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**

తెలంగాణలో పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు రావాల్సిన బకాయిలు ఆలస్యం కావడం వల్ల వైద్య రంగంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఆరోగ్యశ్రీ పథకం లక్షలాది కుటుంబాలకు ఒక భరోసాగా నిలుస్తోందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్సలను భరించే ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రాణాలను కాపాడుకుంటున్నాయని తెలిపారు. ఇటువంటి కీలకమైన పథకంలో ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను సకాలంలో విడుదల చేయకపోతే చివరికి నష్టపోయేది సాధారణ ప్రజలేనని అన్నారు.

ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ద్వారా రోగులకు చికిత్స అందించిన తరువాత ప్రభుత్వానికి బిల్లులను సమర్పిస్తాయని, వాటికి సంబంధించిన చెల్లింపులు ఆలస్యం అయితే ఆసుపత్రుల నిర్వహణపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వైద్య సేవల నిర్వహణ, ఔషధాల కొనుగోలు, సిబ్బంది జీతాలు, ఇతర ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో బకాయిల విడుదలలో జాప్యం చేయడం సరికాదని విమర్శించారు.

ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని కేవలం ఒక సంక్షేమ కార్యక్రమంగా కాకుండా ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంగా చూడాలని హరీశ్ రావు సూచించారు. ఒక రోగి ఆసుపత్రికి వచ్చినప్పుడు అతని ఆరోగ్య పరిస్థితి అత్యవసరంగా ఉంటుంది. ఆ సమయంలో బిల్లులు, బకాయిల సమస్యల కారణంగా చికిత్స ఆలస్యం అయితే అది అత్యంత బాధాకరమైన పరిస్థితి అవుతుందని పేర్కొన్నారు.

ఆసుపత్రులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోతే, ఆరోగ్యశ్రీ రోగులకు చికిత్స అందించడంలో ఆసుపత్రులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిరంతరాయంగా కొనసాగాలంటే బకాయిలను వెంటనే విడుదల చేసి ఆసుపత్రులకు ఆర్థిక భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని హరీశ్ రావు అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గతంలో అనేక కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ఆపదలో అండగా నిలిచిందని, నేటికీ వేలాది మంది రోగులు ఈ పథకంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు.

ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గుండె, మూత్రపిండాలు, క్యాన్సర్ వంటి అనేక తీవ్రమైన వ్యాధులకు చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ఈ పథకం ఒక పెద్ద వరమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల చికిత్సలు అందుబాటులో లేని సందర్భాల్లో ప్రైవేటు ఆసుపత్రుల సేవలు పేదలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.

అందువల్ల ఆరోగ్యశ్రీ బకాయిలను తొందరగా చెల్లించి, ఆసుపత్రులకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బకాయిల సమస్యను పరిష్కరించకుండా ఆలస్యం చేస్తే వైద్య సేవలపై ప్రజల నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్య అంశం కావాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ వంటి ప్రజోపయోగ పథకాలు సమర్థవంతంగా అమలైతేనే పేదలకు నిజమైన ప్రయోజనం అందుతుందని అన్నారు. ఆసుపత్రుల బకాయిలను వెంటనే విడుదల చేసి, ఆరోగ్యశ్రీ సేవల్లో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించి, పేద ప్రజల వైద్య సేవలను కాపాడాలని మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన డిమాండ్‌కు ప్రజల నుంచి కూడా మద్దతు లభిస్తోంది.

# ప్రతి పనిలో 30 శాతం వసూళ్లు: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేత తీవ్ర ఆరోపణలు

**త్రై నెట్ న్యూస్**

**23 ఆగస్టు 2026**

**ప్రతినిధి: పేరి. నాగేశ్వరరావు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి అభివృద్ధి పనిలోనూ భారీగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని బీజేపీ నాయకత్వం తీవ్ర ఆరోపణలు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ప్రతి పనికి 15 శాతం వరకు తీసుకున్నారనే ఆరోపణలు ఉండేవని, ప్రస్తుతం పరిస్థితి మరింత దిగజారి ప్రతి ప్రాజెక్టు, ప్రతి పనిలో దాదాపు 30 శాతం వరకు వసూళ్లు జరుగుతున్నాయని బీజేపీ నేతలు విమర్శించారు.

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించే నిధులు పూర్తిస్థాయిలో పనులకు చేరాల్సి ఉండగా, మధ్యలోనే భారీ మొత్తాలు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పనుల్లో పారదర్శకత లేకపోతే చివరికి నష్టపోయేది ప్రజలేనని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.

### గత ప్రభుత్వంపై కూడా ఆరోపణలు

గత ప్రభుత్వ కాలంలో ప్రతి ప్రభుత్వ పనిలో 15 శాతం వరకు కమీషన్లు తీసుకునేవారని అప్పట్లో ప్రతిపక్షాలు ఆరోపించాయని బీజేపీ నేతలు గుర్తు చేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఆ పరిస్థితి మరింత తీవ్రమైందని వారు విమర్శించారు. ఇప్పుడు 30 శాతం వరకు వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఈ అంశంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం చేపట్టే రహదారులు, భవనాలు, సాగునీటి పనులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, స్థానిక సంస్థల అభివృద్ధి పనులు వంటి అనేక రంగాల్లో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిశీలించాలని బీజేపీ నాయకులు కోరారు.

### నాణ్యతపై ప్రభావం

అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తే, ఆ భారాన్ని చివరికి పనుల నాణ్యతపై చూపించే అవకాశం ఉంటుందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌కు పనికి అవసరమైన మొత్తం పూర్తిగా అందకపోతే నాణ్యమైన నిర్మాణం చేయడం కష్టమవుతుందని, ఫలితంగా కొద్దికాలానికే రహదారులు, భవనాలు, ఇతర నిర్మాణాలు దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు.

ప్రజల డబ్బుతో చేపట్టే ప్రతి పనికి లెక్క ఉండాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### విచారణకు సిద్ధమా?

తమపై వచ్చిన ఆరోపణలు నిజం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తే, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై సమగ్ర విచారణకు సిద్ధం కావాలని బీజేపీ నేతలు సవాల్ చేశారు. ప్రతి శాఖలో టెండర్ ప్రక్రియ నుంచి బిల్లుల చెల్లింపుల వరకు పూర్తి వివరాలను ప్రజల ముందుంచాలని కోరారు.

అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఎంత మొత్తానికి టెండర్లు ఖరారయ్యాయి? కాంట్రాక్టర్లకు ఎంత చెల్లించారు? పనులు పూర్తయ్యేలోపు మధ్యవర్తుల ద్వారా ఎంత మొత్తం చేతులు మారుతోంది? వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.

### ప్రజల సొమ్ముకు రక్షణ అవసరం

రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న సొమ్ముతోనే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అందువల్ల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడానికి ఎవరికీ హక్కు లేదని బీజేపీ నేతలు పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలు వచ్చిన ప్రతిసారి వాటిని రాజకీయ విమర్శలుగా కొట్టిపారేయకుండా, వాస్తవాలను బయటకు తీసుకురావాలని సూచించారు.

ప్రతి ప్రాజెక్టులో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనం ఉండాలని వారు కోరారు. కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య జరిగే వ్యవహారాలపై పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేశారు.

మొత్తంగా, గత ప్రభుత్వంలో 15 శాతం వసూళ్లు జరిగాయని ఆరోపణలు ఉండగా, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి పనికి 30 శాతం వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# మంత్రి కొండా సురేఖకు నోటీసులిస్తే ఊరుకోం -- బీసీ నేతల అల్టిమేటం

**త్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**

మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ చేస్తే ఊరుకునేది లేదని పలువురు బీసీ నాయకులు హెచ్చరించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. బీసీ నాయకులపై, ముఖ్యంగా బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావడం, వివరణలు కోరడం లేదా నోటీసులు ఇవ్వడం వంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని వారు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.

మంత్రి కొండా సురేఖకు సంబంధించిన రాజకీయ పరిణామాలు ప్రస్తుతం తెలంగాణలో చర్చనీయాంశంగా మారాయి. ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకున్నా, దానిని వ్యక్తిగత అంశంగా కాకుండా బీసీ వర్గాల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా చూస్తామని కొందరు బీసీ నేతలు పేర్కొంటున్నారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు కలిగి ఉన్నారని, ఆ అభిప్రాయాలపై రాజకీయంగా స్పందించాలి కానీ నోటీసులు, చర్యల ద్వారా ఒత్తిడి చేయడం సరికాదని వారు అంటున్నారు.

బీసీ వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం పెరుగుతున్న సమయంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం సహజంగానే చర్చకు దారితీస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో బీసీల ప్రాతినిధ్యం, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం వంటి అంశాలు ఎప్పటికప్పుడు ప్రధానంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ నాయకుల ఐక్యతకు సంబంధించిన వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### "నోటీసులతో భయపెట్టలేరు"



బీసీ నేతల ప్రధాన వాదన ఇదేనని తెలుస్తోంది. ప్రజల సమస్యలపై మాట్లాడే నాయకులకు నోటీసులు ఇవ్వడం ద్వారా వారి గొంతును అణచివేయలేరని వారు అంటున్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమని, ఒక నాయకుడి వ్యాఖ్యలు నచ్చకపోతే రాజకీయంగా సమాధానం చెప్పాలని, చట్టపరమైన ప్రక్రియ అవసరమైన సందర్భాల్లో మాత్రమే దాన్ని అనుసరించాలని సూచిస్తున్నారు.

మంత్రి కొండా సురేఖకు నోటీసులు ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీ నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమిస్తామని కొందరు నేతలు హెచ్చరిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నారన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది.

### బీసీ ఆత్మగౌరవం ప్రధాన అంశం

తెలంగాణలో బీసీ జనాభా గణనీయంగా ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ బీసీ వర్గాల మద్దతును కోరుతున్నాయి. బీసీలకు రాజకీయ పదవుల్లో, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో, స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ కూడా కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో బీసీ వర్గాలకు చెందిన ముఖ్య నాయకురాలిపై చర్యలు తీసుకుంటే అది రాజకీయంగా పెద్ద వివాదానికి దారితీసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ప్రతి అంశాన్ని కుల, వర్గ కోణంలో చూడకుండా చట్టం, ప్రజాస్వామ్య విలువలు, వ్యక్తిగత బాధ్యతల పరంగా కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని మరో వర్గం అభిప్రాయపడుతోంది. ప్రజాప్రతినిధులైనా, సాధారణ పౌరులైనా చట్టానికి లోబడే వ్యవహరించాల్సి ఉంటుందని వారు గుర్తుచేస్తున్నారు.

### రాజకీయంగా వేడెక్కుతున్న వాతావరణం

మంత్రి కొండా సురేఖకు నోటీసుల అంశం నిజంగా ముందుకు వస్తే తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి పెరిగే అవకాశం ఉంది. బీసీ నాయకులు ఏకతాటిపైకి వస్తారా? ప్రతిపక్షాలు ఈ అంశాన్ని ఎలా ఉపయోగించుకుంటాయి? ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉన్నట్లే, ఆ వ్యాఖ్యలపై చట్టబద్ధమైన అభ్యంతరం వ్యక్తం చేసే హక్కు కూడా ఉంటుంది. అయితే సమస్యలు మరింత ముదరకుండా రాజకీయ చర్చల ద్వారా పరిష్కారం కనుగొనడం మంచిదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మొత్తానికి మంత్రి కొండా సురేఖకు నోటీసుల అంశం బీసీ నాయకుల మధ్య ఆగ్రహాన్ని రేకెత్తిస్తే, అది కేవలం ఒక వ్యక్తికి సంబంధించిన వివాదంగా కాకుండా బీసీల రాజకీయ ఆత్మగౌరవం, ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం వంటి విస్తృత అంశాలపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో ఈ పరిణామం ఎటువైపు మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# అర్ధరాత్రి నుంచి క్యాబ్‌లు, ఆటోలు, పాఠశాల బస్సుల బంద్

**త్రైన్ నెట్ న్యూస్ -- 23 ఆగస్టు 2026**

నేటి అర్ధరాత్రి నుంచి క్యాబ్‌లు, ఆటోలు, పాఠశాల బస్సుల సేవలు నిలిచిపోనున్నట్లు ఆయా వాహన సంఘాలు ప్రకటించడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు, నగరంలో ప్రజా రవాణాపై ఆధారపడే సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.

వాహనదారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందని సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఇంధన ధరలు, వాహన నిర్వహణ ఖర్చులు, బీమా, పన్నులు, మరమ్మతుల వ్యయం రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ తమ ఆదాయానికి అనుగుణంగా రేట్లు పెరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనం నడిపిన తర్వాత చేతికి మిగిలే ఆదాయం చాలా తక్కువగా ఉంటోందని, కుటుంబ పోషణ కూడా కష్టంగా మారుతోందని చెబుతున్నారు.

క్యాబ్ డ్రైవర్లు కూడా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బంద్‌కు సిద్ధమయ్యారు. ప్రయాణికుల నుంచి వసూలు చేసే చార్జీలలో పెద్ద మొత్తాన్ని నిర్వహణ ఖర్చులకే వెచ్చించాల్సి వస్తోందని వారు అంటున్నారు. రుణాలపై వాహనాలు కొనుగోలు చేసిన డ్రైవర్ల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉందని పేర్కొంటున్నారు.



ఆటో డ్రైవర్లు కూడా దీర్ఘకాలంగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా కనీస చార్జీలు నిర్ణయించాలి, వాహనదారులపై అనవసరమైన భారం తగ్గించాలి, తమకు సామాజిక భద్రత కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

మరోవైపు పాఠశాల బస్సుల సేవలు నిలిచిపోతే తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లడం, తిరిగి ఇంటికి తీసుకురావడం కోసం తల్లిదండ్రులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. చిన్నారుల విషయంలో భద్రత కూడా ముఖ్యమైన అంశంగా మారనుంది.

బంద్ కారణంగా ఉదయం వేళల్లో రహదారులపై ప్రత్యామ్నాయ రవాణా కోసం భారీగా డిమాండ్ ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. అత్యవసర ప్రయాణాలు ఉన్నవారు అందుబాటులో ఉన్న ఇతర ప్రజా రవాణా మార్గాలను వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.

ప్రభుత్వం వెంటనే సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. వాహనదారుల సమస్యలు నిజమైనవైతే వాటిని పరిష్కరించడం ఎంత అవసరమో, అదే సమయంలో బంద్ కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలను అందుబాటులో ఉంచడం కూడా ప్రభుత్వ బాధ్యత.

ప్రజా రవాణా వ్యవస్థ సజావుగా కొనసాగాలంటే ప్రభుత్వం, వాహన యజమానులు, డ్రైవర్లు, పాఠశాల యాజమాన్యాలు, ప్రయాణికుల మధ్య సమన్వయం అవసరం. చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొని బంద్‌ను విరమింపజేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితుల్లో నేటి అర్ధరాత్రి నుంచి ప్రారంభమయ్యే బంద్ ఎంతకాలం కొనసాగుతుంది, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది, ప్రజలకు ఎలాంటి ప్రత్యామ్నాయ రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# పసుపులేటి వారి రిసెప్షన్ వెడుకల్లో పసుపులేటి కుటుంబ సభ్యులు

తిరుపతి జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం ఎల్లాయపల్లె నివసిస్తున్న శ్రీ పసుపులేటి రామచంద్ర శ్రీమతి రమణమ్మ గార్ల ప్రథమ పుత్రుడు యశ్వంత్ రిసెప్షన్ శనివారం రాత్రి యస్ ఎల్ ఎల్ సి కళ్యాణ మండపం లో యశ్వంత్ భావన రిసెప్షన్ వేడుకలకి పసుపులేటి కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పసుపులేటి కుటుంబం సభ్యులు సకల సుఖ శాంతులతో సంతాన సౌభాగ్యాలతో శాంతి సౌఖ్యాలతో అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో పంచభూతాల సాక్షిగా మహిమాన్విత ఏకశిలానగరి కోదండరాముడి దివ్యానుగ్రహం చల్లని దీవెనలు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు కరుణ కటాక్షలు కృపతో ఆదర్శ ఆత్మీయ



అనురాగ దాంపత్యంపది కాలాల పాటు పచ్చగా నిండూ నూరేళ్లు సంతోషంగా ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నారు పసుపులేటి కుటుంబ సభ్యులు ఓర్పు ఆత్మీయత అభిమానం అనురాగం ఆనందాల చిరునవ్వుల మమతల సంగమం ఇప్పటికీ ఎప్పటికీ పది కాలాల పాటు దివ్యంగా భవ్యంగా పదిలంగా ఉండాలని మనస్పూర్తిగా ఆశిస్తూ హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ మరోసారి పెళ్లి రోజు సందర్భంగా మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో పసుపులేటి రమణయ్య పసుపులేటి సూరి పసుపులేటి సుబ్బరాయుడు పసుపులేటి రమణయ్య పసుపులేటి వెంకటేష్ పసుపులేటి గడిశెట్టి పసుపులేటి సాయి పసుపులేటి వంశీ పసుపులేటి శంకర్ పసుపులేటి శంకరయ్య పసుపులేటి సుబ్రహ్మణ్యం పసుపులేటి ప్రశాంత్ పసుపులేటి సుబ్రహ్మణ్యం పసుపులేటి వెంకటరమణ పసుపులేటి వినోద్ తదితరులు పాల్గొన్నారు

# "బతుకు బండి" పుస్తకావిష్కరణ





యువ రచయిత మురళీమోహన్ మోహన్ రాజు రచించిన " బతుకు బండి " కవితా సంపుటిని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి ఆవిష్కరించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ నందు ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా డాక్టర్ సేవారత్న కొండూరు హరినారాయణకు అంకితం చేస్తూ పుస్తకావిష్కరణ జరిగింది. ఈసందర్భంగా మధుసూదనా చారి మాట్లాడుతూ మురళీమోహన్ రాజును నేను అన్నీ కోణాల్లో చూస్తున్నాను. కవిగా, రచయితగా, కళాకారుడిగా, సమాజ సేవకుడిగా ఒక్క మాటలో చెప్పాలంటే బహుముఖ ప్రజ్ఞాశాలియైన రాజు సేవలు సమాజానికి అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, డాక్టర్ బూర్గుల మధుసూదనరావు, నిర్మలా ప్రభాకర్, ఎన్. వేణుగోపాల శర్మ, రచయిత దుబ్బా భాస్కర్ రావు, డాక్టర్ రాధ కుసుమ, రచయిత మురళీమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకరణ్ గ్రామంలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

**▶పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం: నిర్మలా జగ్గారెడ్డి**

కంది మండలం ఇంద్రకరణ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం గృహ యజమాని కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్ నాయక్, కంది మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొగులయ్య, మోతిలాల్ నాయక్, సర్పంచ్ శంకరి రాజు, ఉపసర్పంచ్ కొన్యాల లావణ్య రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇంద్రకరణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పీడీ పీటీల సమన్వయ సమావేశం కార్యదర్శి లావుడియా జైపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) జిల్లాస్థాయి పీడీ మరియు పీటీల సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా డీఈవో కార్యాలయ అధికారి సీఎమ్ఓ శ్యామల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సమావేశానికి ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్ జైపాల్ అధ్యక్ష వహించారు జైపాల్ మాట్లాడుతూ రాబోయే జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ మరియు క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది ముందుగా మండల స్థాయి క్రీడా పోటీలు అమర్ధవంతంగా నిర్వహించి అందులో ప్రతిభ చూపించిన క్రీడాకారులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయాలని నిర్ణయించారు ఈ యొక్క సమావేశంలో డివైస్ ఓ సి హెచ్ రఘు పేట సంఘం అధ్యక్షుడు ఎస్ రమేష్ ప్రధాన కార్యదర్శి సురేష్ సీనియర్ పీడీలు విజిత రాజయ్య మొదలైన పిడి పిడిలు పాల్గొన్నారు

# కోతపేటలో వైభవంగా బోనాల ఉత్సవాలు

**ట్రై నెట్ న్యూస్23 ఆగస్టు 2026**

హైదరాబాద్ నగరంలోని కోతపేట పరిధిలోని న్యూ మారుతీనగర్ -- సత్యనగర్ ప్రాంతంలో ఆదివారం బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ తులసీదాస్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో బోనాల పండుగను నిరంతరాయంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదివారం ఉదయం ప్రారంభమైన ఈ బోనాల ఉత్సవాలకు న్యూ మారుతీనగర్, సత్యనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా అనేక మంది భక్తులు తరలివచ్చారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, నెత్తిపై బోనాలను ఎత్తుకొని, డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, తమ కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.

పూలతో, రంగురంగుల అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దిన అమ్మవారి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తుల రద్దీతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం చేసుకున్న అనంతరం అనేక



మంది భక్తులు ఆమె ఆశీస్సులు పొంది సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ తులసీదాస్ గౌడ్ గారి సేవలను స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. గత 25 సంవత్సరాలుగా బోనాల ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహిస్తూ ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కేవలం బోనాల పండుగల నిర్వహణకే పరిమితం కాకుండా, న్యూ మారుతీనగర్, సత్యనగర్ ప్రాంతాల్లో ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరయ్యారని స్థానికులు తెలిపారు.

శ్రీ తులసీదాస్ గౌడ్ గారు సామాజిక, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇస్తూ తనదైన గుర్తింపు పొందారు. ముఖ్యంగా మారుతి షటిల్ క్రీడా కార్యక్రమానికి నిర్వాహకుడిగా వ్యవహరిస్తూ ప్రతి సంవత్సరం షటిల్ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో, వారికి ప్రోత్సాహం అందించడంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ ఏడాది బోనాల ఉత్సవాలను పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవ విజయానికి తమవంతు సహకారం అందించారు. పండుగ సందర్భంగా అందరికీ తగిన ఏర్పాట్లు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు శ్రీ సుధీర్ రెడ్డి గారు మరియు మాజీ కార్పొరేటర్ లువిచ్చెడి గారు బోనాల పండుగ సందర్భంగా న్యూ మారుతీనగర్, సత్యనగర్ ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను గత పాతికేళ్లుగా నిరంతరాయంగా నిర్వహిస్తూ న్యూ మారుతీనగర్ -- సత్యనగర్ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన శ్రీ తులసీదాస్ గౌడ్ గారి సేవలను స్థానికులు ఈ సందర్భంగా కొనియాడారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రాంతం సుఖశాంతులతో, అభివృద్ధితో ముందుకు సాగాలని భక్తులు ప్రార్థించారు.

అమ్మవారి ఆశీస్సులతో కోతపేట బోనాల ఉత్సవాలు భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచాయి.

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి

**ధైర్యానికి, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన మహానేత**

**ట్రై నెట్ న్యూస్ -- 23 ఆగస్టు 2026ప్రత్యేక కథనం**

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. న్యాయవాదిగా అపారమైన పేరు సంపాదించిన ఆయన, దేశ స్వాతంత్ర్యం కోసం తన సంపదను, వృత్తిని, సుఖసౌకర్యాలను సైతం త్యాగం చేసి ప్రజా సేవకు అంకితమయ్యారు. బ్రిటిష్ పాలకుల ఎదుట గుండెను చూపించి నిలిచిన అపూర్వ ధైర్యసాహసానికి గుర్తుగా ఆయనకు "ఆంధ్రకేసరి" అనే బిరుదు లభించింది.

ప్రకాశం పంతులు 1872 ఆగస్టు 23న ఆంధ్రప్రదేశ్‌లోని వినోదరాయునిపాలెంలో జన్మించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన తన ప్రతిభ, పట్టుదల, కష్టపడి పనిచేసే స్వభావంతో ఉన్నత స్థానాలకు ఎదిగారు. చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి చూపిన ఆయన అనంతరం న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించారు. న్యాయవాదిగా మద్రాసులో విశేష ఖ్యాతిని సంపాదించారు. ఆర్థికంగా ఎంతో ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ, దేశ పరిస్థితులు ఆయనను ప్రజా సేవ వైపు నడిపించాయి.

భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం ఉధృతమవుతున్న సమయంలో మహాత్మా గాంధీ పిలుపుతో ప్రకాశం పంతులు రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. దేశం బానిసత్వంలో ఉన్న సమయంలో వ్యక్తిగత సంపద, పదవులు, సౌకర్యాల కంటే దేశ స్వాతంత్ర్యమే ముఖ్యమని ఆయన భావించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారు.

ప్రకాశం పంతులుగారి జీవితంలో అత్యంత గుర్తుండిపోయే సంఘటన మద్రాసులో జరిగిన నిరసన సమయంలో చోటుచేసుకుంది. బ్రిటిష్ పోలీసులు కాల్పులకు సిద్ధమవుతున్న సందర్భంలో ఆయన వెనక్కి తగ్గకుండా తన ఛాతీని చూపిస్తూ ధైర్యంగా నిలబడ్డారు. "కాల్చండి" అన్నట్లుగా బ్రిటిష్ అధికారులను సవాలు చేసిన ఆ సాహసం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఈ అపూర్వ ధైర్యానికి ఆయనకు "ఆంధ్రకేసరి" అనే బిరుదు లభించింది.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ప్రకాశం పంతులు ప్రజా జీవితానికి దూరం కాలేదు. ప్రజాసేవే తన జీవిత ధ్యేయమని భావించి రాజకీయాల్లో కొనసాగారు. మద్రాసు ప్రెసిడెన్సీకి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన, అనంతరం ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.



పరిపాలనలో నిజాయితీ, ప్రజా ప్రయోజనం, నిర్భయ నిర్ణయాలకు ఆయన ప్రాధాన్యం ఇచ్చారు.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం కోసం జరిగిన ఉద్యమంలో కూడా ఆయన పాత్ర ఎంతో విశిష్టమైనది. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఆకాంక్షకు ఆయన బలమైన మద్దతు ఇచ్చారు. భాష, సంస్కృతి, ప్రాంతీయ అభివృద్ధి ఆధారంగా ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సిన అవసరాన్ని ఆయన ఎప్పటికప్పుడు నొక్కిచెప్పారు.

ప్రకాశం పంతులుగారి రాజకీయ జీవితం పదవుల కోసం సాగలేదు. ప్రజల కోసం, సమాజం కోసం, దేశం కోసం పనిచేయాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగారు. రాజకీయాల్లో విభేదాలు వచ్చినప్పటికీ తన సిద్ధాంతాలను వదులుకోలేదు. ప్రజా జీవితంలో నైతిక విలువలు, నిజాయితీ, ధైర్యం ఎంత ముఖ్యమో తన ఆచరణ ద్వారా చూపించారు.

నేటి తరానికి ప్రకాశం పంతులుగారి జీవితం ఒక గొప్ప సందేశం. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడం మాత్రమే కాకుండా, అధికారానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు కూడా నిజం కోసం పోరాడే ధైర్యం ఉండాలని ఆయన జీవితం చెబుతోంది. దేశం కోసం త్యాగం చేయడం, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించడం, అన్యాయాన్ని ఎదిరించడం వంటి విలువలు ప్రతి ఒక్కరూ అలవరచుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రకాశం పంతులుగారి వంటి నాయకుల ఆలోచనలు మరింత అవసరం. రాజకీయాలు వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా ప్రజా సంక్షేమానికి వేదిక కావాలని ఆయన విశ్వసించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే కేంద్రబిందువులు అనే భావనతో ఆయన పనిచేశారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలబడటం నిజమైన నాయకత్వమని ఆయన నిరూపించారు.

ఆంధ్రకేసరి జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన సేవలను స్మరించుకోవడం కేవలం ఒక కార్యక్రమంగా మిగలకూడదు. ఆయన చూపిన ధైర్యం, నిజాయితీ, దేశభక్తి, ప్రజాసేవా స్ఫూర్తిని నేటి యువత జీవితంలో ఆచరణలో పెట్టాలి. సమాజంలో అన్యాయం కనిపించినప్పుడు ప్రశ్నించే ధైర్యం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే మనసు, దేశం పట్ల బాధ్యత కలిగి ఉండే చైతన్యం పెంపొందించుకోవాలి.

టంగుటూరి ప్రకాశం పంతులు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పేరు తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, ప్రజా సేవకుడిగా ఆయన అందించిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు. ఆయన ధైర్యం మనకు స్ఫూర్తి కావాలి, ఆయన దేశభక్తి మనకు మార్గదర్శకం కావాలి, ఆయన ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరిలోనూ నూతన చైతన్యాన్ని నింపాలి.

# మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అరెస్టు

**మద్యం రవాణా కుంభకోణం కేసులో ఈడీ కీలక చర్య**

**ట్రై నెట్ న్యూస్ -- 23 ఆగస్టు 2026**


**ప్రత్యేక కథనం**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం రేపిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కారుమూరి నాగేశ్వరరావును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. హైదరాబాద్ కొండాపూర్‌లో ఆయన నివాసం వద్ద ఈ అరెస్టు జరిగినట్లు తాజా సమాచారం వెల్లడిస్తోంది.

మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నిధుల మళ్లింపు, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మద్యం డిపోల నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా ఒప్పందాలకు సంబంధించినదిగా అధికారులు పేర్కొంటున్నారు.

ఈ వ్యవహారంలో టెండర్ విధానాన్ని కొందరికి అనుకూలంగా మార్చి, మధ్యవర్తి సంస్థలు మరియు ఉప కాంట్రాక్టుల ద్వారా నిధులను మళ్లించినట్లు దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈడీ ప్రకారం, టెండర్ ప్రక్రియలో కొన్ని సంస్థలు ప్రధాన కాంట్రాక్టర్లుగా కనిపించినప్పటికీ, వాస్తవ రవాణా కార్యకలాపాలు ఇతర సంస్థలు, స్థానిక కాంట్రాక్టర్ల ద్వారా నిర్వహించబడినట్లు అనుమానాలు ఉన్నాయి.

ఈ కేసులో ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.195.33 కోట్ల నష్టం జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసును ఈడీ దర్యాప్తు చేస్తోంది. మద్యం రవాణా టెండర్ నిబంధనలను మార్చడం ద్వారా ఎంపిక చేసిన సంస్థలకు ప్రయోజనం కల్పించారనే ఆరోపణలు దర్యాప్తులో



ప్రధాన అంశంగా ఉన్నాయి.

కారుమూరి నాగేశ్వరరావు కుటుంబానికి చెందిన వ్యక్తులపై కూడా దర్యాప్తు సంస్థ గతంలో చర్యలు చేపట్టింది. ఆయన కుమారుడు కారుమూరి సునీల్ కుమార్‌ను ఈడీ జూన్‌లో అరెస్టు చేసింది. అంతకుముందు కేసులో ఇతర కీలక వ్యక్తులను కూడా అధికారులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్టు ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈడీ గతంలో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. కారుమూరి నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌కు సంబంధించిన ప్రాంగణాలతో పాటు ఇతర నిందితులకు సంబంధించిన ప్రాంతాల్లో నిర్వహించిన సోదాల్లో విలువైన వస్తువులు, నగదు, ఆస్తి పత్రాలు, అనుమానాస్పద ఒప్పందాలకు సంబంధించిన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఖరీదైన గడియారాలు, నగదు తదితరాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ తెలిపింది.

ఈ కేసులో అక్రమంగా సంపాదించిన నిధులు వివిధ మార్గాల్లో మళ్లించబడి ఉండవచ్చన్న అనుమానంతో ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. కొంత మొత్తం నగదు లావాదేవీలు, బ్యాంకు లావాదేవీల ద్వారా సంబంధిత వ్యక్తులకు చేరిందని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. అయితే ఈ ఆరోపణలు దర్యాప్తులో ఉన్న అంశాలేనని, తుది నేర నిర్ధారణ న్యాయస్థానంలో జరగాల్సి ఉంటుందని గమనించాలి.

మాజీ మంత్రి తరఫు న్యాయవాదులు మాత్రం ఆయనపై వచ్చిన ఆరోపణలను ఖండించినట్లు కోర్టు రికార్డుల్లో నమోదైంది. రాజకీయ నేపథ్యం కారణంగా తనను కేసులో ఇరికించారని, మద్యం రవాణా టెండర్ల కేటాయింపులో తనకు ప్రత్యక్ష పాత్ర లేదని ఆయన తరఫు వాదనలు ఉన్నాయి. ఈ అంశాలపై న్యాయపరమైన విచారణ కొనసాగుతోంది.

మాజీ మంత్రి అరెస్టుతో ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం దర్యాప్తు మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. టెండర్లు ఎలా ఖరారయ్యాయి? ఉప కాంట్రాక్టులు ఎవరికి దక్కాయి? నిధులు ఏ మార్గాల్లో ప్రవహించాయి? ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారిస్తున్నాయి.

ఈ కేసు రాజకీయంగా కూడా తీవ్ర చర్చకు దారితీస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం వ్యవహారాలపై ఇప్పటికే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు కొనసాగుతున్నాయి. మాజీ మంత్రి అరెస్టు నేపథ్యంలో ఈ రాజకీయ చర్చ మరింత ఉధృతమయ్యే అవకాశం ఉంది.

అయితే న్యాయస్థానం తుది తీర్పు వెలువడే వరకు ఏ వ్యక్తినైనా దోషిగా నిర్ధారించడం సరికాదు. దర్యాప్తు సంస్థల ఆరోపణలు, సేకరించిన ఆధారాలు, నిందితుల వాదనలు, తదుపరి న్యాయపరమైన పరిణామాల ఆధారంగానే కేసు తుది దశకు చేరుతుంది.కారుమూరి నాగేశ్వరరావు అరెస్టుతో ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో దర్యాప్తు ఎటువైపు సాగుతుంది? ఇంకా ఎవరెవరి పేర్లు వెలుగులోకి వస్తాయి? న్యాయస్థానాల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి? అన్నది ఇప్పుడు రాజకీయ, ప్రజా వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

## దేశానికి పట్టుకొమ్మలు యువత..మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఎదగాలి

**కీసరలో వైభవంగా 237వ వారం జ్ఞానమాల.. నూతన తిమ్మాయిపల్లి అంబేద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ కమిటీలకు ఘన సత్కారం**



మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా యువత తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని, విద్య, విజ్ఞానం, సామాజిక చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్ అన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 237వ వారం జ్ఞానమాల కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నూతనంగా ఏర్పాటైన తిమ్మాయిపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షుడు తాళ్ల అరవింద్, సభ్యులు, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కానుకుంట మహేష్ హాజరై జ్ఞానమాల సమర్పించారు.యువతలో పట్టుదల అభినందనీయం.తిమ్మాయిపల్లి గ్రామ యువతలో లక్ష్యసాధన పట్ల ఉన్న పట్టుదల అభినందనీయమని కర్రె గణేష్ పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు కృషి చేసే యువత మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.2022లో గ్రామ ప్రజలను ఐక్యం చేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తిమ్మాయిపల్లి గ్రామానికి మాత్రమే కాకుండా ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మండలంలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీలకు ఘన సన్మానంతిమ్మాయిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటైన అంబేద్కర్ సంఘం కమిటీ అధ్యక్షుడు తాళ్ల అరవింద్, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కానుకుంట మహేష్లను కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కర్రె గణేష్ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి, సామాజిక సేవలో ఆదర్శవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు బొల్లి మహేష్, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శులు తాళ్ల కిరణ్, కుర్రి పరమేష్, సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకుడు శీలం మల్లేష్, కీసర బీఆర్ఎస్ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, తిమ్మాయిపల్లి అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షుడు రాజు, కోశాధికారి కన్నేమల రాకేష్, నాయకులు కొత్లపురం కొండల్, కన్నేమల అఖిల్, మైలారం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## విద్య: ఒక రహస్య నిధి -డా. ప్రభు దయాల్



విద్య అనేది మానవ జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం. ఇది పుట్టుకతో ప్రారంభమై మరణం వరకు కొనసాగే నిరంతర ప్రక్రియ. జ్ఞానానికి సంస్కృత పదమైన 'విద్య', నేర్చుకోవడం అనే శాశ్వత ప్రయాణాన్ని తెలియజేస్తుంది. విద్య చీకటి నుండి వెలుగు వైపు మార్గాన్ని చూపుతుంది, అంతర్గత నైపుణ్యాలను, సామర్థ్యాలను, ప్రతిభను బయటకు తీసి సమాజంలో వాటికి గుర్తింపును తెస్తుంది. ఇది వ్యక్తులను శారీరకంగా, మానసికంగా, సామాజికంగా తీర్చిదిద్దుతుంది.విద్యలో పెట్టుబడి ఖచ్చితమైన ఫలితాలను ఇస్తుంది, అనేక ఇతర పెట్టుబడుల మాదిరిగా కాదు. విద్యకు ప్రత్యామ్నాయం లేదు, ఇది సమాజంలో రాణించే, ఆదర్శాలను కలిగిన సంపూర్ణ వ్యక్తులను తయారు చేస్తుంది. సంస్కృతంలో "విధ్" అనే పదం నుండి వచ్చిన "విద్య" అంటే "తెలుసుకోవడం" అని అర్థం, తెలియని విషయాలను కనుగొనడం గురించి నొక్కి చెబుతుంది. ఇది వ్యక్తి యొక్క సామర్థ్యాలను ప్రత్యేకంగా మరియు స్థిరంగా పెంచే మూడవ కన్నుగా పరిగణించబడుతుంది.విద్య గాలి, నీరు, ఆహారం వలె చాలా అవసరం. విద్యావంతులైన సమాజం కేవలం మనుగడ సాగించడమే కాదు, వృద్ధి చెందుతుంది, విలువలతో మరింత సంపన్నమవుతుంది. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే, విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.చరిత్రలో, కుటుంబాలు మరియు సమాజాలు విద్య ద్వారా పేదరికం నుండి బయటపడ్డాయి. నేను ఒక ప్రత్యక్ష ఉదాహరణను, చిన్ననాటి కష్టాలను విద్య వల్ల అధిగమించాను. విద్య నిజంగా ఒక మర్మమైన దాగి ఉన్న నిధి అని ఇది రుజువు చేస్తుంది.వివిధ స్థాయిల విద్యలో, ప్రాథమిక విద్య అత్యంత ముఖ్యమైనది. ఇది పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి పునాది వేస్తుంది. చదవడం, రాయడం, అవగాహన, స్పష్టత మరియు అన్వయం వంటి ప్రాథమిక భాషా నైపుణ్యాలు, గణితశాస్త్ర ప్రాథమిక అంశాలతో పాటు, ప్రాథమిక విద్యకు మూలం.

ప్రాథమిక విద్య ఒక మొక్కను పెంచినట్లుగా, వ్యక్తులు పెరిగి చాలా మందికి అండగా, నీడగా ఉండేలా చేస్తుంది.

### విద్య యొక్క ప్రయోజనాలు అనేకం:

- విద్యావంతులైన సమాజం వర్ధిల్లుతుంది.
- విద్య ఆర్థిక, సామాజిక, నైతిక మరియు మానసిక అభివృద్ధిని నడిపిస్తుంది.
- ఇది సమస్యలకు పరిష్కారాలను అందిస్తుంది.
- ఇది అస్థిరతను తొలగించి స్థిరత్వాన్ని పెంపొందిస్తుంది.
- ఇది జీవించడానికి అర్థవంతమైన మార్గాలను అందిస్తుంది.
- విద్య విచక్షణను మరియు భ్రమలు, వాస్తవాలను విశ్లేషించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుంది.
- ఇది సహనం, సామరస్యం మరియు సర్దుబాటు వంటి సామాజిక సంబంధాల నైతిక అంశాలను బోధిస్తుంది.అందువల్ల, విద్యకు ప్రత్యామ్నాయం లేదు. ఇది ప్రతి ఒక్కరూ వెతకాల్సిన ఒక మర్మమైన దాగి ఉన్న నిధి. మంచి విద్యా విలువలను సాధించడం ద్వారా జీవిత గమ్యాన్ని నిర్దేశించాలి. అన్ని వ్యవస్థలు విద్యపై దృష్టి పెడితే, మరింత అభివృద్ధి తప్పకుండా వస్తుంది.

అవును, విద్య అనేది అంతిమ నిధి. దానికి సాటి లేదు.

డా. ప్రభు దయాల్
మాజీ సెనెట్ మెంబర్ కాకతీయ యూనివర్సిటీ,
ఐ ఏ టి ఈ లైఫ్ మెంబర్
కొత్తగూడెం

త్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 24, 2026
www.trinetnews.com

# నాగారం డివిజన్‌లో కాలనీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి: ఎల్లసాని భూమయ్య యాదవ్

**▶డీఎస్ఆర్, 422 కాలనీల్లో పర్యటన.. సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి హామీ**





ప్రజా సమస్యల పరిష్కారం, కాలనీల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లసాని భూమయ్య యాదవ్ స్పష్టం చేశారు. రాంపల్లి గ్రామ పరిధిలోని డీఎస్ఆర్ కాలనీ మరియు 422 కాలనీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లోని పలు వీధులను పరిశీలించి, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీ అధ్యక్షులు, మహిళలు, యువకులు మరియు స్థానికులు తమ ప్రాంతాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను భూమయ్య యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల మరియు ఇతర మౌలిక వసతుల కల్పన తక్షణమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను శ్రద్ధగా విన్న ఆయన, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ప్రజల వద్దకే పాలన - సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి:**

ఈ సందర్భంగా ఎల్లసాని భూమయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా నిరంతరం శ్రమిస్తామని చెప్పారు.నాగారం డివిజన్‌లోని ప్రతి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ప్రజలతో కలిసికట్టుగా ముందుకు సాగుతామని, ప్రజలు ఎదుర్కొంటున్న ఏ చిన్న సమస్యకైనా శాశ్వత పరిష్కారం లభించే వరకు తన వంతు కృషి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ పర్యటనలో మాజీ నాగారం మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్, కౌకుట్ల జీవిత్ రెడ్డి, దొడ్డి బాలనరసింహ, శ్రీశైలం, పంబాల బలరామ్, వివిధ కాలనీల అధ్యక్షులు, కాలనీవాసులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ కాలనీలో పర్యటన... సమస్యల పరిష్కారానికి హామీ





నాగారం డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ అంతటా తిరిగి, అక్కడ నెలకొన్న వివిధ సమస్యలను స్థానిక కాలనీ వాసులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థతో పాటు పలు మౌలిక వసతుల లేమి వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వివరించిన సమస్యలను ఆయన సానుకూలంగా ఆలకించారు.అనంతరం ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కాలనీ వాసులు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. వీలైనంత త్వరగా వాటికి తగిన పరిష్కారం లభించేలా పూర్తి స్థాయిలో కృషి చేస్తామని కాలనీ ప్రజలకు హామీనిచ్చారు.ఈ పర్యటన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నం రాజు సతీష్ గౌడ్ , 14వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ దాసోహం నర్సింఘ్ రావు , ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పంగ శ్రీహరి , నాగరాజు , కాలనీ అధ్యక్షులు బాబు సింగ్ మరియు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గీతం పూర్వ విద్యార్థిని మేఘనా రెడ్డికి రెండు జాతీయ మానవతా పురస్కారాలు






భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన జాతీయ మానవతా సదస్సు, అవార్డులు 2026లో రెండు ప్రతిష్టాత్మక పురస్కారాలను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని మేఘనా రెడ్డి కొల్లి అందుకున్నారు. సుస్థిర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమాజ పరివర్తనకు ఆమె చేసిన కృషికి గాను మేఘనకు 'యంగ్ సోషల్ వర్కర్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం ప్రదానం చేశారు. ఆమె సంస్థ, ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్(ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్), 'బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ -- సస్టైనబుల్ సోషల్ ఇంపాక్ట్' (సుస్థిర సామాజిక ప్రభావంలో ఈ ఏడాది మేటి స్వచ్ఛంద సంస్థ) పురస్కారంతో కూడా సత్కరించారు.భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వశాఖఆధ్వర్యంలోని మినీరత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్.ఈ.సీ.ఎల్) నిర్వహించిన ఈ సదస్సు, మానవతా సేవ, దేశ నిర్మాణానికి గణనీయమైన కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలను గుర్తించింది.గీతం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో పట్టభద్రురాలై, ఐఐఎం నుంచి ఎంబీఏ పూర్తి చేసిన మేఘన, ఎం.ఆర్. ఫ్యూచర్ ఫౌండషన్ కు ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీగా పనిచేస్తున్నారు. ఆమె నాయకత్వంలో,ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్. ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణ సుస్థిరత, సామాజిక న్యాయం, మానసిక ఆరోగ్యం, జీవనోపాధి ప్రోత్సహం, సామాజిక అభివృద్ధి రంగాలలోప్రభావవంతమైన కార్యక్రమాలను చేపట్టింది.ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద క్షయవ్యాధి పోషకాహార సహాయ కార్యక్రమంతో పాటు, గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, అక్షరాస్యత, బలహీన వర్గాలకు మద్దతు ఇచ్చే కార్యక్రమాలు కూడా దీని ముఖ్య కార్యక్రమాలలో ఉన్నాయి.ఈ రెండు జాతీయ పురస్కారాలు మేఘన వ్యక్తిగత నాయకత్వాన్ని, అలాగే ఎం.ఆర్.ఎఫ్.ఎఫ్. నిరంతర సామాజిక ప్రభావాన్ని గుర్తిస్తున్నాయి. మరింత సమ్మిళిత, సుస్థిర సమాజాన్ని నిర్మించడంలో యువత నేతృత్వంలోని కార్యక్రమాల పెరుగుతున్న పాత్రను ఇవి నొక్కి చెబుతున్నాయి.

# సంగారెడ్డి జిల్లాలో SASS నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**▶అయ్యప్ప స్వామి భక్తుల ఐక్యత, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి: నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి**





శబరిమల అయ్యప్ప సేవా సమాజం (సాస్) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం బైపాస్ రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి సాస్ సెంట్రల్ సెక్రటరీ నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి, రాష్ట్ర సెక్రటరీ చంద్రశేఖర్ గురుస్వామి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కాజు గురుస్వామి, స్టేట్ సెక్రటరీ సుధాకర్ గౌడ్ గురుస్వామి, జిల్లా ఇన్‌చార్జి వీరేశ్ గురుస్వామి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జనప్రియ రాజు గురుస్వామి గౌరవ అధ్యక్షులుగా, గోనె శంకర్ గురుస్వామి (సదాశివపేట) అధ్యక్షులుగా, మద్దూర్ పటేల్ శివశంకర్ (గడ్డపోతారం) జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా సాహితి రాము గురుస్వామి,బలవంతరావు గురుస్వామి, వైస్ ప్రెసిడెంట్‌గా దేవేందర్ రెడ్డి గురుస్వామి, జాయింట్ సెక్రటరీగా పరమేశ్వర గౌడ్ గురుస్వామి, ట్రెజరర్‌గా ముప్పాడి సంతోష్ గురుస్వామి బాధ్యతలు స్వీకరించారు. పలువురు కమిటీ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.సమాజ శ్రేయస్సుకు సేవలు అందించాలిఈ సందర్భంగా కాజు గురుస్వామి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణతో పాటు భక్తులంతా ఐక్యంగా ఉండి సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోశాంతి,సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూబాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సుధాకర్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే శక్తులను చట్టపరమైన, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కొంటూ శాంతి భద్రతలకు సహకరించాలని అన్నారు.సాస్ సెంట్రల్ సెక్రటరీ నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి మాట్లాడుతూ సాస్ సంస్థ లక్ష్యాలు, అవసరం, మానవ సమాజ శ్రేయస్సు కోసం చేపట్టాల్సిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అయ్యప్ప భక్తుల ఐక్యతతో పాటు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమం అనంతరం నూతన కమిటీ సభ్యులకు పలువురు గురుస్వాములు, అయ్యప్ప భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం "స్వామి శరణం" నినాదాలతో భక్తిశ్రద్ధల మధ్య ముగిసింది.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు

విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ నెల 24, 25 తేదీల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు గారి నిరాహార దీక్ష: బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వీరేందర్ గౌడ్

తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు ఈ నెల 24, 25 తేదీల్లో 48 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టనున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ వీరేందర్ గౌడ్ వెల్లడించారు. రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ శ్రీమతి బండ కార్తీక రెడ్డి, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు శ్రీ గణేష్
కుంధే, యువమోర్చా నాయకులు
తదితర నాయకులు పాల్గొన్నారు.

**విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వాల చెలగాటం:**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వీరేందర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశాయని విమర్శించారు. ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో సుమారు 20 లక్షల మంది విద్యార్థుల చదువులు తీవ్ర సంక్షోభంలో పడ్డాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత చదువులు పూర్తి చేసుకున్నప్పటికీ సర్టిఫికెట్లు కళాశాలల్లోనే నిలిచిపోవడంతో ఉద్యోగ అవకాశాలను కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉధృతంగా యువమోర్చా పోరాటం -- 5 లక్షల మంది విద్యార్థుల సంతకాల సేకరణ:**

ఈ విద్యా సంక్షోభంపై స్పందించిన భారతీయ జనతా యువమోర్చా (బీజేవీ), రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు గారి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలం, జిల్లాలోని విద్యా సంస్థలను సందర్శించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఇప్పటివరకు దాదాపు 5 లక్షల మంది విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ నిర్వహించి రాష్ట్ర నాయకత్వానికి అందజేయడం జరిగింది.

**పోలీసు ఆంక్షలు అప్రజాస్వామికం -- బీజేపీ కార్యాలయంలోనే నిరాహార దీక్ష:**

విద్యార్థుల న్యాయమైన హక్కుల సాధన కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు ప్రజాస్వామ్యబద్ధంగా తలపెట్టిన నిరాహార దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించడం దారుణమని మండిపడ్డారు. గతంలో ఇందిరాపార్క్ లేదా ధర్నా చౌక్ వద్ద కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ గారు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో విద్యార్థులు, ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు, దీక్షలు నిర్వహించారని గుర్తుచేశారు; ఇప్పుడు కూడా విద్యార్థుల సమస్యలపై దీక్ష చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని అనుమతి నిరాకరించడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్బంధాలు, ఆంక్షలకు బీజేపీ వెనకడుగు వేయబోదని, ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ నెల 24, 25 తేదీల్లో బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఆవరణలోని పార్కింగ్ ప్రాంగణంలోనే రాంచందర్ రావు గారు నిరాహార దీక్ష చేపడతారని స్పష్టం చేశారు.

తెలంగాణ విద్యార్థి లోకానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామని వీరేందర్ గౌడ్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యల పరిష్కారానికి బీజేపీ పూర్తి స్థాయిలో పోరాడుతుందని పిలుపునిచ్చారు.

# రక్త దాన శిబిరం

ఈ నెల 25 వ తేదీన బ్రహ్మకుమారీస్ చిక్కడపల్లి శాఖ నిర్వహణలో బాగ్లింగంపల్లి లోని డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కళాశాల లో, చిక్కడపల్లి లోని అరోరా డిగ్రీ కళాశాల లో రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని శాఖ ప్రతినిధి శ్రీ దేవి తెలిపారు రక్త దానం ప్రాణ దానం తో సమాన మని అధిక సంఖ్యలో రక్త దానం లో పాల్గొని తమ వంతు గా సామాజిక సేవ లో భాగస్వామ్యులు కావాలని ఆమె కోరారు వివరాలకు 9396523408 లో సంప్రదించవచ్చు

# భారతీయ తెలుగు సాహితీ సమాఖ్య

ఈ రోజు మీటింగ్ హాల్, మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆఫీసు,6వ ఫ్లోర్, రాఘవ రత్న టవర్స్ , చిరాగ్ ఆలి లేన్, ఆబిడ్స్, హైదరాబాద్, నందు సాహితీ మిత్రుల చర్చావేదిక జరిగింది.
ఈ చర్చా వేదికలో హైదరాబాద్ లోని సాహితీ సంస్థలు సుమారు 43 పాల్గొని, భారతీయ తెలుగు సాహితీ సమాఖ్య అను ఒక సంస్థ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత పై చర్చించుకున్నారు. గనుల శాఖ మాజీ డైరెక్టర్ డా.వి.డి.రాజగోపాల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ తరహాలో ప్రతి జిల్లాకొక సాహితీ చాప్టర్ ఏర్పాటు చేసి కేంద్ర సమాఖ్యతో అనుసంధానం చేసి, కార్యక్రమాలు చేపట్టడం వలన చాలా ప్రయోజనాలున్నాయని పి.పి.టి. ద్వార సవివరంగా తెలియజేశారు. దాదాపు అందరూ సుముఖత వ్యక్తం చేశారు..
ఈ చర్చావేదికలో ఈ క్రింద పేర్కొన్న ప్రముఖులు పాల్గొన్నారు.
పద్మశ్రీ కొలకలూరి ఇనాక్,
కళరత్న బిక్కికృష్ణ,
నాళేశ్వరం శంకరం
జల్ది విద్యాధర్
రాజా వాసిరెడ్డి
రామకృష్ణ చంద్రమౌళి,
విజయరామరాజు
డా రాధా కుసుమ,అధ్యక్షులు,
ఎ.యల్.కృష్ణారెడ్డి,
కోగంటి ఊషారాణి,
వైరాగ్యం ప్రభాకర్,
యం రామలక్ష్మి,
మోటూరి నారాయణరావు,
కుకట్లపల్లి పోలయ్య, ప
బడేసాబ్ ,
అబ్దుల్ రషీద్ ,
మున్నగు,వారు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు: నారాయణపేట జిల్లా.ఎస్పీ

.నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్య మాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదివారం ప్రకటనలో హెచ్చరించారు. ఇన్స్టాగ్రామ్, వాట్స్ అప్, ఫేస్ బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్య మాలపై నిరంతరం ఐటీ పోలీసుల నిఘా ఉంటుందని చెప్పారు. అడ్మిన్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

# తీజ్ వేడుకల్లో మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్..

**విద్యార్థులు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలి**

పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా ప్రతిరోజూ మొక్కలు నాటుతూ అవగాహన కల్పిస్తున్న ప్రకృతి ప్రేమికుడు వాక్ ఫర్ ట్రీస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ విశ్వామిత్ర చౌహాన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రగతి మైదానంలో జరుగుతున్న తీజ్ వేడుకల్లో పాల్గొన్నారుప్రకృతిని ప్రేమిస్తూ బంజారాలు తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించే ఈ తీజ్ వేడుకల్లో బంజారా మహిళలతో కలిసి కదంబ మొక్కను నాటి సమాజం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రకృతిని పూజించారుఈ సందర్భంగా విశ్వామిత్ర చౌహాన్ మాట్లాడుతూ... ప్రకృతి పై తనకు ప్రత్యేకమైన ప్రేమ ఉందని ప్రకృతిని ఆరాధించే జాతి బంజారా జాతి అలాంటి గొప్ప జాతిలో

# భారత్‌కు భారీగా వెనెజువెలా చమురు



దిల్లీ: అమెరికా – ఇరాన్ ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా అంతరాయాల నేపథ్యంలో లాటిన్ అమెరికా నుంచి చమురు దిగుమతులను పెంచుకోవడానికి భారత్ ప్రాధాన్యమిస్తోంది. ఈ క్రమంలోనే ఆగస్టులో వెనెజువెలా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు గణనీయంగా పెరిగాయి. తద్వారా దక్షిణ అమెరికాకు చెందిన ఆ దేశం భారత్‌కు నాలుగో అతిపెద్ద సరఫరాదారుగా అవతరించింది. కెప్లర్ షిప్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. ఆగస్టులో వెనెజువెలా నుంచి భారత ముడి చమురు దిగుమతులు గణనీయంగా పెరిగాయి. దీంతో భారత్‌కు వెనెజువెలా చమురు దిగుమతులు రోజుకు సుమారు 4,44,000 బ్యారెళ్లకు చేరాయి. తద్వారా ఇరాక్ (రోజుకు 1,18,000 బ్యారెళు), అమెరికా (1,53,000 బ్యారెళ్లు)ను ఈ దేశం అధిగమించింది. సగానికి పైగా అక్కడి నుంచే: ఏప్రిల్‌లో దిగుమతులు పునఃప్రారంభమైనప్పటి నుంచి భారత్‌కు చమురు దిగుమతుల దేశాల్లో వెనెజువెలా స్థానం వేగంగా పెరిగింది. పశ్చిమాసియా దేశాల నుంచి సరఫరాకు అంతరాయాలు ఏర్పడిన తర్వాత భారత రిఫైనరీలు వెనెజువెలా, బ్రెజిల్, ఆఫ్రికా నుంచి ముడి చమురు కొనుగోళ్లను పెంచాయి. అదే సమయంలో రష్యా చమురుపై ఆధారపడటాన్నీ కొనసాగించాయి. ఆగస్టులో రోజుకు దాదాపు 2 మిలియన్ బ్యారెళ్ల దిగుమతులతో భారత్‌కు రష్యా అగ్రగామి సరఫరాదారుగా కొనసాగుతోంది. జూన్–జులైలో రష్యా ముడి చమురు దిగుమతులు రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్లుగా నమోదయ్యాయి. ఇది భారత్ మొత్తం ముడి చమురు వినియోగంలో సగానికి పైగానే ఉంటుంది.

రక్షణ కవచంగానూ: అంతేకాకుండా పశ్చిమాసియా ప్రాంతం నుంచి సరఫరా మార్గాలకు కలిగే అంతరాయాలతో పడిన ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు ఇది ఒక రక్షణ కవచంగానూ పనిచేసింది. ‘సాధ్యమైనంత మేర దేశీయంగా ఉత్పత్తిని పెంచడం, విదేశీ ముడి చమురు సరఫరాదార్లను, రవాణా మార్గాలను వైవిధ్యపర్చడం, వ్యూహాత్మక, వాణిజ్య నిల్వలను అభివృద్ధి చేయడం, గ్యాస్, బయో ఇంధనం, ఈవీలు, పునరుత్పాదక ఇంధనాల వంటి ప్రత్యామ్నాయాలను వేగవంతం చేయడం.. ఇలా పలు దిశల్లో ఒకేసారి భారత్ తన వ్యూహాలను అమలు చేస్తోంద’ని కెప్లర్ సీనియర్ మేనేజర్ సుమిత్ రిటోలియా అభిప్రాయపడ్డారు. అయితే గల్ఫ్ దేశాలతో పోలిస్తే భౌగోళికంగా వెనెజువెలా, పశ్చిమ ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు భారత్‌కు దూరంగా ఉంటుండటంతో ప్రయాణ సమయంతో పాటు రిఫైనరీలకు రవాణా, బీమా ఖర్చుల భారం పెరుగుతోంది. అందువల్ల ప్రత్యామ్నాయ మార్కెట్లు భారత్‌కు అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతల వల్ల ఏర్పడే సరఫరా అంతరాయాల నుంచి కొంత మేర రక్షణ ఇవ్వొచ్చేమో కానీ, దేశ చమురు బిల్లును గణనీయంగా పెంచుతాయని రిటోలియా విశ్లేషించారు.

**వెనెజువెలా నుంచి భారీ చమురు దిగుమతులు**
**రోజుకు 4.44 లక్షల బ్యారెళ్లు**
**భారత్‌కు నాలుగో అతిపెద్ద సరఫరాదారు**
**ఇరాక్, అమెరికాను అధిగమించిన వెనెజువెలా**
**రష్యా నుంచి రోజుకు 20 లక్షల బ్యారెళ్లు**
**బ్రెజిల్, ఆఫ్రికా నుంచి కూడా కొనుగోళ్లు**
**సరఫరా అంతరాయాలకు ప్రత్యామ్నాయ మార్గాలు**
**రవాణా, బీమా ఖర్చులు పెరిగే అవకాశం**

## ఐపీఓకొస్తున్న
# జెమిని ఎడిబుల్స్

**జెమిని ఎడిబుల్స్ ఐపీఓకు సిద్ధం**



ఫ్రీడమ్, బీ రైట్, ఫస్ట్ క్లాస్, శ్రీ కృప వంటి బ్రాండ్ల యజమాని, హైదరాబాద్‌కు చెందిన జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ (జీఈఎఫ్) పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించేందుకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో ఉండనుంది. ప్రమోటర్లు అల్కా చౌధ్రీ, గోల్డెన్ అగ్రి ఇంటర్నేషనల్ ఎంటర్‌ప్రైజెస్ పీటీఈ లిమిటెడ్, పెట్టుబడి సంస్థలు బ్లాక్ రివర్ ఫుడ్ 2 పీటీఈ లిమిటెడ్, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కమర్షియల్ ఎంటర్‌ప్రైజ్ పీటీఈ లిమిటెడ్ ఓఎఫ్ఎస్ ద్వారా 4.11 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను విక్రయించనున్నాయి. ఈ ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులు కంపెనీకి కాకుండా వీరికే వెళతాయి. ప్రతిపాదిత ఐపీఓ తర్వాత కంపెనీ షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో నమోదు కానున్నాయి. మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ ఈ ఐపీఓకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.

జీఈఎఫ్ బ్రాండెడ్ విపణిలో అతి పెద్ద సన్‌ఫ్లవర్ నూనె విక్రేతగా ఉంది. ఆదాయం పరంగా 2025–26లో మార్కెట్ వాటా 18% కలిగి ఉంది. సంస్థకు 1,600 మందికి పైగా డిస్ట్రిబ్యూటర్లు, 3 లక్షల రిటెయిల్ అవుట్‌లెట్లు, 60 వేర్‌హౌస్‌లు, స్టాక్ పాయింట్లు ఉన్నాయి. 2024–25లో రూ.10,755.95 కోట్ల ఆదాయం ఆర్జించగా, 2025–26లో రూ.12,650 కోట్లకు పెరిగింది.

**సెబీకి ముసాయిదా పత్రాలు దాఖలు**
**4.11 కోట్ల షేర్ల వరకు ఓఎఫ్ఎస్**
**ప్రమోటర్లు, ఇన్వెస్టర్ల షేర్ల విక్రయం**
**ఐపీఓ నిధులు కంపెనీకి వెళ్లవు**
**బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో లిస్టింగ్**
**సన్‌ఫ్లవర్ ఆయిల్‌లో 18% మార్కెట్ వాటా**
**3 లక్షల రిటైల్ అవుట్‌లెట్లు**
**2025-26 ఆదాయం రూ.12,650 కోట్లు**

# యాపిల్‌లో లేఆఫ్‌లు.. ‘సిరి’పై ఎఫెక్ట్



**యాపిల్‌లో 200 ఉద్యోగాల కోత**
**సిరి, ఏఐ విభాగాల్లో లేఆఫ్‌లు**
**విజన్ ప్రోలో 100 పోస్టుల తొలగింపు**
**సిరి, సాఫ్ట్‌వేర్‌లో మరో 100 పోస్టులు**
**విజన్ ప్రో గేమింగ్ విభాగం మూసివేత**
**ఏఐ ఆధారిత సిరి అభివృద్ధిపై దృష్టి**
**ఉద్యోగులకు ఇతర పోస్టులకు అవకాశం**
**విజన్ ప్రో కంటెంట్ ఖర్చులు తగ్గింపు**
**స్మార్ట్ గ్లాసెస్‌పై యాపిల్ ఫోకస్**
**2028లో కొత్త విజన్ ప్రో మోడల్ పరిశీలన**

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ దాదాపు 200 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. ఈ కోతలు ప్రధానంగా సిరి డిజిటల్ అసిస్టెంట్, విజన్ ప్రో హెడ్‌సెట్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్ విభాగాల్లో జరిగాయి. ఇందులో విజన్ ప్రో హార్డ్‌వేర్ విభాగం నుంచి దాదాపు 100 పోస్టులు, సిరి, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాల నుంచి మరో 100 పోస్టులను తొలగించినట్లు తెలుస్తోంది. విజన్ ప్రో కోసం గేమింగ్ ఫీచర్లను డెవలప్ చేస్తోన్న విభాగాన్ని కంపెనీ పూర్తిగా మూసివేసింది.

**అమెరికాతో రూ.3800 కోట్లకు టిక్‌టాక్ ఒప్పందం..!**

కంపెనీ పునర్వ్యవస్థీకరణలో (జశీతీజూశీతీఞవ =వర్‌తీబఖ్షబతీఅఅస్త్ర) భాగంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు యాపిల్ స్పష్టం చేసింది. అయితే, సంస్థలో కొత్త ఉద్యోగాలను సృష్టించడంతో పాటు.. ఈ లేఆఫ్స్ వల్ల నష్టపోయిన సిబ్బంది సంస్థలోని ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొంది. యాపిల్ ప్రస్తుతం సిరి కోసం సరికొత్త ఏఐ ఆధారిత వెర్షన్‌ను డెవలప్ చేస్తోంది. దీనికి సాంకేతిక నైపుణ్యాలు కలిగిన సిబ్బంది అవసరం కావడంతో, ప్రస్తుత బృందంలో మార్పులు చేపట్టింది. అలాగే యాపిల్ డివైజ్‌లలో ఏఐ ఫీచర్లను పర్యవేక్షించే ఇంటెలిజెంట్ సిస్టమ్స్ ఎక్స్‌పీరియన్స్ విభాగంలోనూ మార్పులు జరుగుతున్నట్లు సంస్థ తెలిపింది.

మరోవైపు, విజన్ ప్రో కోసం ఇమ్మెర్సివ్ వీడియోలకు మిలియన్ డాలర్ల ఖర్చవుతోంది. కానీ దీని వినియోగదారుల సంఖ్య పరిమితంగా ఉండటంతో కంపెనీపై ఆర్థిక ఒత్తిడి పెరిగింది. అందుకే ఇకపై సొంతంగా నిర్మించే కంటెంట్‌ను తగ్గించి, ఇతర తయారీ సంస్థలను ప్రోత్సహించాలని యాపిల్ నిర్ణయించింది. విజన్ ప్రో, విజన్‌ఓఎస్ డెవలప్‌మెంట్‌ను కొనసాగిస్తూనే, భవిష్యత్తులో ‘స్మార్ట్ గ్లాసెస్’ పై యాపిల్ మరింత దృష్టి పెట్టనుంది. 2028 చివరి నాటికి కొత్త విజన్ ప్రో మోడల్‌ను తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తోంది.

# ఇంధన భద్రతకు కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్‌లు

**రూ.7,000 కోట్లతో 1,800 కి.మీ. విస్తరణ**




దిల్లీ: దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను కేంద్రం బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు తాజాగా పచ్చజెండా ఊపింది. రూ.7,000 కోట్లతో సుమారు 1,800 కిలోమీటర్ల మేర 3 కొత్త పైప్‌లైన్‌లను నిర్మించేందుకు సిద్ధమైంది. ఇందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) ఆమోదం తెలిపింది. గెయిల్ ఇండియా ఈ పైప్‌లైన్‌ల నిర్మాణ బాధ్యతలను చేపట్టనుంది. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల మీదుగా ఈ ప్రాజెక్టులను కేంద్రం నిర్మించనుంది.

తెలంగాణ నుంచి మహారాష్ట్ర వరకు..: తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పుర్ (556 కి.మీ.), ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ (611 కి.మీ.), మహారాష్ట్రలోని షిక్రాపుర్ నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్లీ (663 కి.మీ.) వరకు ఈ ఎల్‌పీజీ పైప్‌లైన్‌లను విస్తరించనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మన దేశంలోని ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు చేరుతుంది. ఈ ప్రాజెక్టుతో లాజిస్టిక్స్ వ్యయాలు, ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గనున్నాయని కేంద్రం వెల్లడించింది.

మారిషస్‌తో భారత్ ఇంధన భాగస్వామ్యం: భారత్, మారిషస్‌లు అయిదేళ్ల ఒప్పందంతో తమ ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం, మారిషస్‌కు అవసరమైన పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్)ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) పూర్తిగా సరఫరా చేయనుంది. దీంతో హిందూ మహాసముద్రంలో కీలక ఇంధన భద్రతా భాగస్వామిగా భారత్ పాత్ర మరింత బలోపేతం కానుంది.

**ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణ**
**రూ.7,000 కోట్లతో 1,800 కి.మీ.**
**3 కొత్త పైప్‌లైన్‌లకు ఆమోదం**
**నిర్మాణ బాధ్యతలు గెయిల్ ఇండియాకు**
**తెలంగాణ నుంచి మహారాష్ట్రకు పైప్‌లైన్**
**నెట్‌వర్క్ 9,500 కి.మీ.కు పెంపు**
**రవాణా ఖర్చులు, ట్రాఫిక్ తగ్గింపు**
**ప్రమాదాల నివారణకు ఉపయోగకరం**
**మారిషస్‌తో 5 ఏళ్ల ఇంధన ఒప్పందం**
**పెట్రోల్, డీజిల్, ఏటీఎఫ్ సరఫరా బాధ్యత ఐఓసీకి**

# చైనాలో 30 లక్షల టెస్లా కార్లు వెనక్కి




హాంకాంగ్: కార్ల డోర్ హ్యాండిల్స్‌కు సంబంధించిన భద్రతా సమస్యల కారణంగా విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా, ఇతర చైనీస్ విద్యుత్ కార్ల కంపెనీలు చైనాలో 40 లక్షలకు పైగా వాహనాలను వెనక్కి పిలుపిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. టెస్లా ఒక్కటే 29.8 లక్షల కార్లను రీకాల్ చేస్తోంది. ఇందులో మోడల్ 3, మోడల్ వై, మోడల్ ఎక్స్, మోడల్ ఎస్ కార్లు ఉన్నాయి. షియామీ 3.90 లక్షల కార్లను, లీప్ మోటార్ 3.70 లక్షల కార్లను, గిలీ, ఎక్స్‌పెంగ్‌లు ఎంపిక చేసిన ఈవీ మోడళ్లను రీకాల్ చేస్తున్నాయి. టెస్లా సహా పలు కొత్త కార్లలో బాడీకి సమానంగా ఉండే ఎలక్ట్రానిక్ హిడెల్ లేదా ఫ్లష్ డోర్ హ్యాండిల్స్‌ను ఉపయోగిస్తున్నారు. తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, కార్లలోని ఎలక్ట్రికల్ సిస్టమ్ విఫలమైతే.. ఈ డోర్ హ్యాండిల్స్ సరిగ్గా పనిచేయక లోపల ఉన్న ప్రయాణికులు బయటకు రాలేకపోవడం లేదా బయట ఉన్న రెస్క్యూ సిబ్బంది తలుపులు తెరిచి వారిని కాపాడలేకపోవడం వంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్య తీవ్రతను తగ్గించేందుకు టెస్లా వాహనాలకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను అందించనుంది. 2027 నుంచి కార్లలో హిడెన్ కార్ డోర్ హ్యాండిల్స్‌ను పూర్తిగా నిషేధించనున్నట్లు చైనా అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నిషేధం అమలుకు ముందే పాత మోడళ్లలో సేఫ్టీ అప్‌గ్రేడ్ కోసమే ఈ భారీ రీకాల్ చేపట్టారు.

# తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..

పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు (+శీశ్రీస ాఅశ్రీజవతీ =ఞవ ఃశీఋఎ) ఎలా ఉన్నాయో చూడండి..



**బంగారం గురించి..**

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా (24 ఝతీఞ +శీశ్రీస ) చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ (+శీశ్రీస జశీఅఅం), బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది.

నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది.

బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది.

**బంగారం - వెండి**
**22న ముగింపు**

| | బంగారం (24క్యా)(10గ్రా) | ఆర్నమెంట్ (22క్యా)(10గ్రా) | వెండి (కిలో) |
|---|---|---|---|
| హైదరాబాద్ | 1,66,310 | 1,49,950 | 2,53,154 |
| విజయవాడ | 1,61,670 | 1,49,500 | 2,53,200 |
| ప్రొద్దుటూరు | 1,56,200 | 1,43,700 | 2,42,000 |
| రాజమహేంద్రవరం | 1,63,090 | 1,49,500 | 2,70,000 |
| విశాఖపట్నం | 1,63,090 | 1,49,500 | 2,54,000 |
| తమిళనాడు | ----- | 1,49,500 | 2,70,000 |

కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది.

కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 24, 2026
www.trinetnews.com

# ఇరుముడి -- భావోద్వేగాల ముడితో ప్రేక్షకులను కట్టిపడేసిన చిత్రం

**తండ్రీ--కూతుళ్ల అనుబంధానికి హృదయాన్ని తాకే చిత్రరూపం**

ట్రై నెట్ న్యూస్

**23వ ఆగస్టు 2026**

మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం "ఇరుముడి" ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి స్పందనను అందుకుంటోంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రవితేజకు ఇప్పటివరకు కనిపించిన మాస్ హీరో రూపానికి భిన్నమైన కోణాన్ని పరిచయం చేసింది. తండ్రీ--కూతుళ్ల అనుబంధం, ఆడపిల్లలపై సమాజంలో ఎదురవుతున్న సమస్యలు, కుటుంబ భావోద్వేగాలు, భక్తి నేపథ్యంలో సాగిన ఈ కథ ప్రేక్షకుల హృదయాలను తాకుతోంది.

"ఇరుముడి"లో రవితేజతో పాటు ప్రియా భవానీ శంకర్, బేబీ నక్షత్ర, సాయి కుమార్, స్వసిక, రమేష్ ఇందిర, అజయ్ ఘోష్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఆగస్టు 21న విడుదలైన ఈ చిత్రం దాదాపు రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో ప్రేక్షకులను భావోద్వేగ ప్రయాణంలోకి తీసుకెళ్తోంది.

**కథనం**

ఇది కేవలం ఒక సాధారణ మాస్ కథ కాదు. తన కూతురుపై అపారమైన ప్రేమ కలిగిన తండ్రి జీవితం చుట్టూ తిరిగే భావోద్వేగ కథ. ఒక తండ్రి తన కుమార్తెను ఎంత ప్రేమగా పెంచుకుంటాడు? ఆమె జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైతే ఆ తండ్రి ఎంత దూరం వెళ్తాడు? సమాజంలోని సమస్యల మధ్య తన కుటుంబాన్ని ఎలా కాపాడుకుంటాడు? అనే అంశాల చుట్టూ కథ నడుస్తుంది.

కథలో అయ్యప్ప స్వామి భక్తి, కుటుంబ బంధాలు, తండ్రి బాధ్యత, ఆడపిల్లల భద్రత వంటి అంశాలను దర్శకుడు కలిపి చూపించారు. మొదటి భాగం కొంత నెమ్మదిగా సాగినప్పటికీ పాత్రల పరిచయం, కుటుంబ బంధాలు, తండ్రీ--కూతుళ్ల అనుబంధాన్ని బలంగా చూపించేందుకు ఉపయోగపడింది. రెండో భాగంలో కథ వేగం పెరిగి భావోద్వేగాలు మరింత బలంగా ప్రేక్షకులను చేరుకుంటాయి. ముఖ్యంగా చివరి భాగంలో వచ్చే పరిణామాలు చిత్రానికి ప్రధాన



బలం.

**రవితేజ నటన ప్రత్యేక ఆకర్షణ**

ఈ చిత్రంలో రవితేజ తన సాధారణ మాస్ హీరో శైలికి భిన్నంగా కనిపించారు. వేగవంతమైన సంభాషణలు, అతిశయోక్తి హాస్యం, భారీ పోరాట సన్నివేశాల కంటే ఒక బాధ్యతగల తండ్రి పాత్రకు ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. తన కూతురుపై ప్రేమ, ఆమెకు కష్టం వచ్చినప్పుడు కలిగే బాధ, కుటుంబాన్ని రక్షించాలనే ఆవేదన వంటి భావోద్వేగాలను రవితేజ ఎంతో సహజంగా పలికించారు.

ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో రవితేజ నటన ప్రేక్షకులను కంటతడి పెట్టించే స్థాయికి తీసుకెళ్తుంది. ఇటీవల ఆయన నటించిన చిత్రాలతో పోలిస్తే "ఇరుముడి"లో నటనకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న పాత్ర లభించిందని చెప్పవచ్చు. ఈ చిత్రంలో ఆయన మాస్ మహారాజా కంటే ముందు ఒక తండ్రిగా ప్రేక్షకులకు కనిపిస్తారు. విమర్శకుల సమీక్షల్లో కూడా రవితేజ తన మాస్ ఇమేజ్‌ను పక్కన పెట్టి పాత్రలో జీవించారని ప్రశంసలు లభించాయి.

**బేబీ నక్షత్ర హృదయాన్ని తాకే నటన**

ఈ చిత్రానికి మరో ప్రధాన బలం బేబీ నక్షత్ర. తండ్రీ--కూతుళ్ల అనుబంధాన్ని తెరపై సజీవంగా నిలబెట్టడంలో ఆమె నటన ఎంతో కీలక పాత్ర పోషించింది. చిన్నారి పాత్రలో సహజత్వం, అమాయకత్వం, భావోద్వేగాలను అద్భుతంగా ప్రదర్శించింది.

రవితేజ--బేబీ నక్షత్ర మధ్య వచ్చే సన్నివేశాలు చిత్రానికి ప్రాణం పోశాయి. వారి మధ్య ఉన్న బంధాన్ని ప్రేక్షకులు తమ కుటుంబ జీవితంతో పోల్చుకునేలా చిత్రీకరించారు. ముఖ్యంగా ఆడపిల్లల తండ్రులకు ఈ భావోద్వేగ సన్నివేశాలు మరింతగా హృదయాన్ని తాకే అవకాశం ఉంది.

**ప్రియా భవానీ శంకర్ మరియు ఇతరుల పాత్రలు**

ప్రియా భవానీ శంకర్ తన పాత్ర పరిధిలో చక్కగా నటించారు. కథకు అవసరమైన భావోద్వేగాలను తెరపైకి తీసుకురావడంలో ఆమె పాత్ర సహాయపడింది. సాయి కుమార్ వంటి అనుభవజ్ఞుడైన నటుడు తనదైన నటనతో కథకు బలం చేకూర్చారు. ఇతర పాత్రధారులు కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు.

ప్రతినాయక పాత్రలు, సహాయక పాత్రలు కథలో ఉత్కంఠను పెంచేందుకు ఉపయోగపడ్డాయి. అయితే కొన్ని పాత్రలకు మరింత లోతైన నేపథ్యం ఇచ్చి ఉంటే కథ మరింత ప్రభావవంతంగా ఉండేదనే అభిప్రాయం కలుగుతుంది.

**దర్శకుడు శివ నిర్వాణ ప్రయత్నం**

శివ నిర్వాణ ఈసారి సాధారణ ప్రేమకథ లేదా వాణిజ్య మాస్ చిత్రానికి భిన్నంగా ఒక గంభీరమైన కుటుంబ కథను ఎంచుకున్నారు. తండ్రీ--కూతుళ్ల బంధాన్ని ప్రధానంగా తీసుకుని దానికి సామాజిక సందేశాన్ని జోడించడం ఆయన ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

అయితే కొన్ని చోట్ల కథనం నెమ్మదిగా సాగుతుంది. మొదటి భాగంలో కొంత కుదింపు చేసి ఉంటే సినిమా మరింత వేగంగా అనిపించేది. అయినప్పటికీ రెండో భాగంలో భావోద్వేగాలు, ఉత్కంఠ, కొన్ని మలుపులతో దర్శకుడు ప్రేక్షకుల ఆసక్తిని నిలబెట్టారు. చిత్రంలోని చివరి నలభై నిమిషాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయని దర్శకుడు విడుదలకు ముందు చెప్పగా, ఆ భావోద్వేగ తీవ్రతే చిత్రానికి ప్రధాన బలంగా మారింది.

**సంగీతం, నేపథ్య సంగీతం, సాంకేతికత**

జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన సంగీతం చిత్రానికి మరో ఆకర్షణ. పాటలు కథకు అడ్డంకిగా కాకుండా భావోద్వేగాలను పెంచే విధంగా ఉన్నాయి. నేపథ్య సంగీతం ముఖ్యమైన సన్నివేశాల్లో కథకు మంచి బలం ఇచ్చింది. ముఖ్యంగా భావోద్వేగ, ఉత్కంఠభరిత సన్నివేశాల్లో సంగీతం ప్రేక్షకులను కథలోకి తీసుకెళ్తుంది.

విష్ణు శర్మ ఛాయాగ్రహణం సహజమైన వాతావరణాన్ని అందంగా చూపించింది. గ్రామీణ నేపథ్యం, భక్తి వాతావరణం, కుటుంబ సన్నివేశాలను తెరపై ఆకర్షణీయంగా ఆవిష్కరించారు. ప్రవీణ్ పూడి కూర్పు కొన్ని చోట్ల మరింత వేగంగా ఉండి ఉంటే నిడివి ప్రభావం తగ్గేదేమో అనిపిస్తుంది.

**చివరగా**

"ఇరుముడి" ఒక సాధారణ మాస్ చిత్రం కోసం వెళ్లే ప్రేక్షకులకు కాస్త భిన్నమైన అనుభూతిని ఇస్తుంది. ఇందులో భావోద్వేగాలే ప్రధాన ఆయుధం. తండ్రీ--కూతుళ్ల ప్రేమను హృదయానికి హత్తుకునేలా చూపించడంతో పాటు సమాజానికి అవసరమైన కొన్ని ప్రశ్నలను కూడా ఈ చిత్రం లేవనెత్తుతుంది.

రవితేజ అభిమానులు ఆయనను కొత్త కోణంలో చూడవచ్చు. కుటుంబ ప్రేక్షకులు, ముఖ్యంగా ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ చిత్రంలోని భావోద్వేగాలతో అనుసంధానమయ్యే అవకాశం ఉంది. కొంత నెమ్మదైన కథనం ఉన్నప్పటికీ రెండో భాగం, నటీనటుల ప్రదర్శన, భావోద్వేగ సన్నివేశాలు ఆ లోపాలను కొంతవరకు అధిగమించాయి.

మొత్తానికి "ఇరుముడి" తండ్రీ--కూతుళ్ల అనుబంధాన్ని ప్రధానంగా తీసుకుని, భక్తి, కుటుంబ భావోద్వేగాలు, సామాజిక సందేశాన్ని కలిపిన హృదయాన్ని తాకే చిత్రం. రవితేజకు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చే ప్రయత్నంగా, ప్రేక్షకులకు భావోద్వేగ అనుభూతిని అందించే కుటుంబ చిత్రంగా "ఇరుముడి" నిలుస్తుంది.

## తేజ సజ్జ బర్త్‌డే స్పెషల్.. 'జాంబీ రెడ్డి 2' ప్రకటన వచ్చేసింది




'హనుమాన్' (ఝఅబఝఅ) సినిమాతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు యువ హీరో తేజ సజ్జ (ువయఝ ాఝయయఝ). నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులను ఖుషీ చేసేలా ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. తేజ కెరీర్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన 'జాంబీ రెడ్డి' (శీఎఎఅవ =వ్ససఎ) చిత్రానికి సీక్వెల్ రాబోతోంది. ఈ మేరకు 'జాంబీ రెడ్డి: నెక్ట్స్ లెవల్' (శీఎఎఅవ =వ్ససఎ 2)ను ప్రకటిస్తూ స్పెషల్ వీడియోను పీపుల్స్ మీడియా పంచుకుంది. ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు.

**ఆమె తల్లిదండ్రులను చూస్తే జాలేస్తోంది: కంగనా**

రాయలసీమ నేపథ్యంలో సాగే తొలి భాగం ఘనవిజయం సాధించడంతో.. ఈ సీక్వెల్‌ను మరింత భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. 'జాంబీ రెడ్డి' సినిమాతోనే తేజ సజ్జ, దర్శకుడు ప్రశాంత్ వర్మల హిట్ కాంబినేషన్ మొదలైంది. 'జాంబీ రెడ్డి 2'కు సుపర్ణ్ ఎస్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. 'ఫ్యామిలీమ్యాన్2', 'రానా నాయుడు', 'హక్' వంటి సిరీస్‌లకు సుపర్ణ్ వర్మ దర్శకత్వం వహించారు. గౌర హరి సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీ వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

తేజ సజ్జ చివరిగా 'మిరాయ్' (వీఅతీఝఅ) అనే యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో కనిపించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించారు. జగపతి బాబు, జయరామ్, శ్రియ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## భర్త చనిపోతే బొట్టు, గాజులు తీసేయాలా?: అనసూయ సూటి ప్రశ్న



నటి అనసూయ సామాజిక మాధ్యమాల వేదికగా భావోద్వేగానికి గురయ్యారు. తండ్రి మరణానంతరం తన తల్లి జీవితంలో వచ్చిన మార్పులను చూసి తాను మూడేళ్లుగా మథనపడుతున్నట్లు చెప్పారు. భర్త చనిపోతే మహిళలు బొట్టు, గాజులు తీసేయాలనే ఆచారంపై ఆమె పలు ప్రశ్నలు అడిగారు.

"మూడేళ్లుగా ఒక ప్రశ్న నన్ను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. మా నాన్న మూడేళ్ల క్రితం చనిపోయారు. అప్పటినుంచి మా జీవితాల్లో చాలా మార్పులొచ్చాయి. మా అమ్మ ముస్తాబైతే చాలా అందంగా ఉంటుంది. చక్కగా బొట్టు, కాటుక, రంగురంగుల గాజులు, గజ్జెలు పెట్టుకుంటే చూడముచ్చటగా ఉంటుంది. కానీ, నాన్న చనిపోయాక సమాజంలోని మాటల వల్ల ఆమె వాటన్నింటికీ దూరమైంది. ఆ పరిస్థితులు కష్టంగా అనిపించాయి. ముఖ్యంగా ఆడపిల్లలు నా బాధను అర్థం చేసుకోగలరు. నన్ను వెంటాడుతున్న ప్రశ్న ఒక్కటే. ఆడపిల్లలకు బొట్టు, కాటుక, గాజులు, గోరింటాకు వంటివి పెళ్లికి ముందే వాళ్ల అమ్మ, అమ్మమ్మలు పరిచయం చేస్తారు. అలాంటప్పుడు వీటికి భర్త జీవితంతో ఎందుకు ముడిపెడుతున్నారు?"

"నా దృష్టిలో చెప్పాలంటే.. ఈ అలంకరణను పరిచయం చేసిన అమ్మమ్మ చనిపోయినప్పుడు కదా వాటిని వదులుకోవాలి. బొట్టు, గాజులు వేసుకోవడం అనేది పూర్తిగా వాళ్ల వ్యక్తిగత ఇష్టం కదా? ఏవైనా పూజలు, శుభకార్యాలు జరిగినప్పుడు కూడా కొన్ని బలవంతపు రూల్స్ నాకింకా కనిపిస్తూనే ఉన్నాయి. అసలు ఇవన్నీ ఎక్కడ రాసి ఉన్నాయి? నేను ఎవరినీ ఉద్దేశించి, ఎవరికీ వ్యతిరేకంగా ఈ మాటలు అనడం లేదు. నాలో మెదిలిన ఒక సందేహాన్ని మాత్రమే మీ అందరితో పంచుకుంటున్నాను" అని అనసూయ తన మనసులోని భావాలను వ్యక్తపరిచారు.



## 30 వసంతాల ప్రేమదేశం.. వెండితెరపై మరపురాని కావ్యం

ప్రేమ గొప్పదా, స్నేహం గొప్పదా అనే ప్రశ్న ఎదురైనప్పుడు.. ఆ రెండూ గొప్పవే కానీ, స్నేహం కోసం ప్రేమను సైతం వద్దనుకొనే త్యాగం ఇంకా గొప్పది అని చాటిచెప్పిన సినిమా 'ప్రేమదేశం'(ూతీవఝసవయఎ). అబ్బాస్(ూఎఝం), వినీత్(ఎఅఅవవ్ష్ట్ర), టబు(ఝఎబ) ప్రధాన పాత్రల్లో తమిళ దర్శకుడు కదిర్(ఖ్ష్ట్రఅతీ) తెరకెక్కించిన ఈ సినిమా ప్రేమకథా చిత్రాల్లో ఒక క్లాసిక్‌గా నిలిచిపోయింది. ముఖ్యంగా రెహమాన్(ూ. =. ఝష్ట్రఝఅ) సంగీతంలోని మరపురాని పాటలు, కాలేజీ నేపథ్యంలోని సన్నివేశాలు 90ల నాటి యువతను ఉర్రూతలూపాయి. 1996 ఆగస్టు 23న విడుదలైన ఈ సినిమా నేటితో 30 వసంతాలు పూర్తి చేసుకుంటోంది. ఈ సందర్భంగా ఈ సినిమా విశేషాలు మీకోసం.

దర్శకుడు కదిర్ తమిళంలో తెరకెక్కించిన తొలి చిత్రం 'ఇదయం' యువతను విశేషంగా ఆకట్టుకొని కల్ట్ స్టేటస్ పొందింది. ఆ తరువాత 'ఉళవన్' అనే సినిమా తీస్తే, అది ఫర్వాలేదనిపించుకుంది. ఈసారి స్నేహబంధంలోని గొప్పతనాన్ని, ప్రేమలోని గాఢతను మేళవించి ఓ కథను తయారు చేసుకున్నాడు. జెంటిల్‌మేన్, ప్రేమికుడు లాంటి సూపర్‌హిట్లు తీసిన నిర్మాత కుంజుమన్‌కు కథ వినిపించారు. ఆ అద్భుతమైన కథకు ఆయన ఫిదా అయిపోయి, దాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చారు. స్వచ్ఛమైన ప్రేమకథకు ఫ్రెష్ ఫేస్‌లు అయితే బాగుంటుందన్నది కదిర్ ఆలోచన. దానికి అనుగుణంగానే సినిమాలతో ఏమాత్రం సంబంధం లేని అబ్బాస్‌ను, తమిళ ప్రేక్షకులకు పరిచయం లేని టబును ఎంచుకున్నారు. చిన్న చిన్న పాత్రల్లో నటిస్తున్న వినీత్‌ను మరో హీరో పాత్రకు సెలెక్ట్ చేశారు. ఈ ప్రేమకథకు పాటలు ప్రాణవాయువులాంటివని కదిర్‌కు తెలుసు. అందుకే అప్పటికే తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేస్తున్న ఏఆర్ రెహమాన్‌ను సంగీత దర్శకుడిగా ఎంచుకున్నారు. అలా చరిత్రలో నిలిచిపోయిన ప్రేమకథా చిత్రానికి శ్రీకారం జరిగింది.

**కథేంటంటే..**

కార్తిక్(వినీత్), అరుణ్(అబ్బాస్) వేర్వేరు కళాశాలలకు చెందిన ఫుట్‌బాల్ జట్ల కెప్టెన్లు. వీరిద్దరి మధ్య శత్రుత్వం ఉంటుంది. ఒక ప్రమాదంలో అరుణ్ ప్రాణాలను కార్తిక్ కాపాడటంతో ఇద్దరూ ప్రాణ స్నేహితులుగా మారుతారు. కొన్నాళ్ల తరువాత వీరి జీవితాల్లోకి దివ్య(టబు) ప్రవేశిస్తుంది. కార్తిక్, అరుణ్ ఇద్దరూ దివ్యతో ప్రేమలో పడతారు. తామిద్దరం ప్రేమిస్తున్నది ఒకే అమ్మాయినే అనే విషయం తెలిసినప్పుడు, వారి స్నేహబంధం మళ్లీ ఒడుదొడుకులకు లోనవుతుంది. ఈ విషయం తెలిసిన దివ్య ఏ నిర్ణయం తీసుకుంది అన్నది ఈ చిత్ర కథాంశం.

అబ్బాస్‌కు నటుడిగా ఇదే తొలి చిత్రం. వినీత్ పేరు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా తెలియని రోజులవి. అప్పటికి టబు తెలుగులో చేసింది రెండే సినిమాలు. ఇక తమిళ దర్శకుడు కదిర్ గురించి అసలే తెలియదు. అయినప్పటికీ ఓ అనువాద చిత్రంగా తెలుగులో విడుదలై ప్రభంజనం సృష్టించింది. తమిళంలో 'కాదల్‌దేశం' పేరుతో ఈ చిత్రం రూపొందింది.

రెహమాన్ స్వరపరిచిన ప్రతి పాటా ఓ ఆణిముత్యం. మరీ ముఖ్యంగా 'ముస్తఫా ముస్తఫా.. డోంట్ వర్రీ ముస్తఫా.. కాలం నీ నేస్తం ముస్తఫా..' అయితే ఫ్రెండ్షిప్ యాంథమ్‌గా నిలిచిపోయిందని చెప్పొచ్చు. 'హలో డాక్టర్ హార్ట్ మిస్సాయ్యే..', 'కనులు తెరచినా కన్నెపిల్లా.. క క క కాలేజీ స్టైలే..', 'ప్రేమ.. ప్రేమ.. ప్రేమా..' పాటలు కూడా కుర్రాళ్ల గుండెల్లో మార్మోగిపోయాయి. దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం(ూ. ూ. దీఝశ్రీఖంబఎతీఝష్ట్రఝఅఝఎ) ఈ చిత్రానికి పాటలు పాడటమే కాదు, హీరోయిన్ తండ్రిగానూ నటించడం విశేషం.

అబ్బాస్ హెయిర్‌స్టైల్ యూత్‌కు తెగ నచ్చేసింది. అమ్మాయిలకు డ్రీమ్‌బాయ్‌గా మారారు. ఈ సినిమాతో వచ్చిన క్రేజ్ ఆయనకు తమిళంతో పాటు తెలుగులోనూ అవకాశాలను తెచ్చిపెట్టింది. వినీత్ కూడా సినిమాలతో బిజీ అయ్యారు. మరోవైపు టబు తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ ప్రముఖ కథానాయికగా పేరుతెచ్చుకున్నారు.


కెరీర్ ఆరంభంలో చిన్న చిన్న పాత్రల్లో నటిస్తున్న విక్రమ్ ఈ సినిమాలో అబ్బాస్ పాత్రకు డబ్బింగ్ చెప్పారు. తరువాతి రోజుల్లో ఆయన 'సేతు', 'శివపుత్రుడు', 'అపరిచితుడు' లాంటి చిత్రాలతో స్టార్ హీరోగా ఎదిగారు.

ఈ సినిమాకు ఎ.కరుణాకరన్ అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఆ తరువాత ఆయన పవన్ కల్యాణ్‌తో 'తొలిప్రేమ' లాంటి బ్లాక్‌బస్టర్ లవ్‌స్టోరీని తెరకెక్కించి ఆశ్చర్యపరిచారు. తెలుగులో ప్రేమకథా చిత్రాల దర్శకుడిగా తనదైన ముద్ర వేశారు.

ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసిన కె.వి.ఆనంద్.. 'రంగం' సినిమాతో దర్శకుడిగా సూపర్‌హిట్ కొట్టారు. ప్రముఖ నటులు సూర్య, ధనుష్‌లతో సినిమాలు తెరకెక్కించారు.

యూట్యూబ్‌లో ఈ చిత్రాన్ని ఉచితంగా వీక్షించొచ్చు. ఇన్నేళ్ల తరువాత చూసినా కూడా, ఇందులోని బలమైన స్నేహం, స్వచ్ఛమైన ప్రేమ, గాఢమైన భావోద్వేగాలు, వీనుల విందైన సంగీతం, ముఖ్యంగా క్లైమాక్స్ కట్టిపడేస్తాయి.

## వెంకటేశ్ ఏ 40 ఇయర్స్.. యాక్టింగ్ రాదు అన్నారు.. కానీ..



విక్టరీ వెంకటేశ్ టాలీవుడ్‌లో అడుగుపెట్టి రికార్డుల పరంపరను ప్రారంభించిన మైలురాయి చిత్రం 'కలియుగ పాండవులు'. నేటికి ఈ సినిమా విడుదలై 40 ఏళ్లు. డి. రామానాయుడు నిర్మాణంలో, దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తెరకెక్కించిన ఈ చిత్రం కేవలం ఒక హీరో (జవఅఝవంష్ట్ర) అరంగేట్రం మాత్రమే కాదు... తెలుగు చిత్రసీమలో ఒక 'విక్టరీ' శకానికి పునాది. 40 ఏళ్ల క్రితం యంగ్ అండ్ డైనమిక్ హీరోగా వచ్చి, నేడు తన నటనతో కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వెంకటేశ్ నటప్రయాణానికి ఈ చిత్రమే తొలి అడుగు. వెంకీ-ఖుష్బూ నటన, చక్రవర్తి సంగీతం, యాక్షన్, ఎమోషన్స్ కలగలిపిన ఈ యూత్‌ఫుల్ డ్రామా అప్పట్లో సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు.

**వరుసగా నాలుగు ఫ్లాప్‌లు..**

ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు వెంకటేశ్ నటనపై ఎన్నో విమర్శలు వచ్చాయి. దీనిపై ఆయన ఓ సందర్భంలో మాట్లాడారు. "నా మొదటి సినిమా తర్వాత వరుసగా నాలుగైదు ఫ్లాప్‌లు వచ్చాయి. ఎన్నో విమర్శలు ఎదురయ్యాయి. 'నిర్మాతల కుమారులు కష్టం' అని కొందరు, 'ఈ అబ్బాయికి యాక్టింగ్ రాదు' అని మరికొందరు వ్యాఖ్యలు చేశారు. అప్పటికే చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున సినిమాలు చేస్తున్నారు. ఆ సమయంలో ఓ నిర్మాత కొడుకుగా నేను ఎంటరయ్యాను. అయినా ఎవరి విమర్శలనూ పట్టించుకోలేదు. హిట్, ఫ్లాప్ గురించీ ఆలోచించలేదు. ఫస్ట్ సినిమాలో నన్ను నేను చూసుకుని ఆశ్చర్యపోయాను. ఎందుకంటే, నటనకు నేనెలాంటి శిక్షణ తీసుకోలేదు. విదేశాల నుంచి రావడం రావడమే యాక్టింగ్ మొదలుపెట్టాను. డైరెక్టర్, ఫైట్ మాస్టర్, డాన్స్ మాస్టర్ ఏం చెబితే అది చేశాను. కొన్ని ఫ్లాపుల తర్వాత 'స్వర్ణకమలం', 'ప్రేమ', 'శ్రీనివాస కల్యాణం' లాంటి విభిన్న చిత్రాల్లో అవకాశం వచ్చింది. దాంతో మంచి పేరొచ్చింది. ఎలాంటి సినిమాలోనైనా ఆడియన్స్ నన్ను అంగీకరించారు. థ్యాంక్స్ చెప్పాల్సింది ప్రేక్షకులకే" అని అన్నారు.

రీమేక్‌ల రాజా..

ఇతర భాషల్లో విజయవంతమైన చిత్రాలను తెలుగు నేటివిటీకి మార్చి హిట్లు కొట్టడంలో వెంకటేశ్‌ను మించినవారు లేరు. తమిళం, మలయాళం, హిందీ చిత్రాలను (సూర్యవంశం, దృశ్యం, గురు) రీమేక్ చేసి ఆయన ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

**మల్టీస్టారర్ ట్రెండ్ సెట్టర్..**

ప్రస్తుతం టాలీవుడ్‌లో మల్టీస్టారర్ సినిమాలకు ఊపు తీసుకొచ్చిన నటుడు వెంకీనే. తెలుగు చిత్రసీమలో ఎన్నో దశాబ్దాలుగా ఆగిపోయిన మల్టీస్టారర్ చిత్రానికి వెంకటేశ్ మళ్లీ ఊపిరి పోశారు. సూపర్ స్టార్ మహేశ్‌తో కలిసి 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు', పవన్ కళ్యాణ్‌తో కలిసి 'గోపాల గోపాల', వరుణ్ తేజ్‌తో 'ఎఫ్- 2', 'ఎఫ్- 3', మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్' చిత్రాల్లో నటించి బాక్సాఫీస్‌ను షేక్ చేశారు.

**మీకు రుణపడి ఉంటా: ఖుష్బూ**

ఇక 'కలియుగ పాండవులు'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన ఖుష్బూ నేడు ఈ సినిమాను గుర్తుచేసుకుంటూ పోస్ట్ పెట్టారు. 'దక్షిణాదిలోకి అడుగుపెట్టి 40 ఏళ్లు పూర్తయింది. సినిమాల పట్ల ఏ మాత్రం అవగాహన లేని నేను.. ఈ రోజు ఇంత సాధించా. కెరీర్, వ్యక్తిగత జీవితంతో పాటు లక్షల మంది అభిమానులతో కూడిన కుటుంబాన్ని సొంతం చేసుకున్నా. అన్నిటికంటే ముఖ్యమైన విషయం.. ఈ సినిమా నాకు వెంకటేశ్ రూపంలో జీవితమంతా అండగా ఉండే ఓ స్నేహితుడిని ఇచ్చింది. అభిమానుల ప్రేమతోనే ఇదంతా సాధ్యమైంది. వారికి ఎప్పటికీ రుణపడి ఉంటా" అని ఖుష్బూ తన పోస్ట్‌లో

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 24, 2026
www.trinetnews.com



# తనువు కుశలం.. మనసు వికలం..

- శారీరక ఆరోగ్యం బాగున్నా.. ఒత్తిడి జాస్తి
- మధ్య వయస్కుల కంటే యువతలో మరింత ఎక్కువ
- బెంగళూరు, హైదరాబాద్‌లలో ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యం

**పట్నవాసంలో 82% మందికి ఇదే పరిస్థితి**

## ఐహెచ్‌క్యూ సర్వేలో ఆసక్తికర అంశాలు



బయటకు చూస్తే ఆరోగ్యంగా కనిపిస్తున్నా.. లోపల మాత్రం ఒత్తిడి, ఆందోళనతో సతమతమవుతున్న పరిస్థితి పట్టణ భారతీయుల్లో కనిపిస్తోంది. పట్టణ ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెరుగుతున్నప్పటికీ.. మానసిక, ఆర్థిక ఆరోగ్య అంశాల్లో ఇంకా సవాళ్లు కొనసాగుతున్నాయి. తమ శారీరక ఆరోగ్యం బాగాలేదని చెప్పినవారు కేవలం 1 శాతం మంది మాత్రమే అయినా.. ఏకంగా 82 శాతం మంది తాము ఒత్తిడికి గురవుతున్నట్లు వెల్లడించారు. అంటే ప్రతి పది మందిలో ఎనిమిది మందికి పైగా మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నమాట! వీరిలో 13 శాతం మంది తమ ఒత్తిడి అదుపు చేయలేని స్థాయిలో ఉందని, మరో 69 శాతం మంది ఒత్తిడి ఉన్నప్పటికీ దాన్ని నియంత్రించుకోగలిగే స్థాయిలో ఉందని చెప్పారు. 'మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్', 'యూగొవ్ ఇండియా' భాగస్వామ్యంతో నిర్వహించిన 'ఇండియా హెల్త్ కోషెంట్ (ఐహెచ్‌క్యూ) సర్వే 2025-26'లో పలు ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఆరోగ్యాన్ని.. శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక, వృత్తిపరమైన కేటగిరీలుగా విభజించి మొత్తం సగటు ఆరోగ్యసూచీని ఈ సర్వే ద్వారా లెక్కగట్టారు.

2025 డిసెంబరు- 2026 జనవరి మధ్య దేశంలోని 16 నగరాల్లో 2,600 మందిని ఈ ఆన్‌లైన్ సర్వేలో భాగస్వామ్యం చేశారు. దీని ప్రకారం పట్టణ భారతీయుల ఆరోగ్య సూచీలో శారీరక ఆరోగ్యానికి అత్యధిక పాయింట్లు లభించగా.. ఆ తర్వాతి స్థానాల్లో సామాజిక, మానసిక, వృత్తిపరమైన ఆరోగ్యాలున్నాయి. ఆర్థిక ఆరోగ్యం మాత్రం ఆఖరున నిలిచింది.

శారీరకంగా తాము బాగానే ఉన్నామని భావిస్తున్నప్పటికీ.. ఆర్థిక, ఉద్యోగ ఒత్తిళ్లు, కుటుంబం-సామాజిక బాధ్యతలు వారి మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయి.

శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకునే క్రమంలో సమతుల, ఆరోగ్యకరమైన ఆహారానికి దక్షిణాదిలో 72 శాతం మంది ప్రాధాన్యమిస్తున్నారు. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్ వంటి టెక్నాలజీ ఆధారిత నగరాల్లో ఈ శాతం 75కి చేరింది. దేశంలోని ఇతర ప్రాంతాల్లో 65 శాతంగా ఉంది.

ముఖ్యంగా యువతలో ఒత్తిడి స్థాయులు తీవ్రంగా ఉన్నట్లు తేలింది. 50 ఏళ్లు పైబడిన వారి ఆరోగ్య స్కోరు కంటే.. 25-34 ఏళ్ల వయసున్న యువత ఆరోగ్య సూచీ అత్యల్పంగా ఉంది.

ఆరోగ్య బీమా తీసుకోకపోవడానికి ప్రీమియం మొత్తాలు అధికంగా ఉండడం ప్రధాన కారణమని 38 శాతం మంది పేర్కొనడం పెరుగుతున్న ఆర్థిక భారాన్ని సూచిస్తోంది. అధిక ప్రీమియంలు, పాలసీలపై అవగాహన లోపం వంటి అడ్డంకులను అధిగమించడం అవసరమని ఈ సర్వే గణాంకాలు సూచిస్తున్నాయి.




### యువత ఆరోగ్య స్కోరు తక్కువే (బ్రాకెట్లలో వయసులు)

- 63 – (25-34)
- 66 – (35-49)
- 65 – (50+)

### ఎక్కువ మందికి వ్యక్తిగత ఆరోగ్య బీమా

| 58% | 47% | 47% | 31% | 19% | 9% |
|---|---|---|---|---|---|
| వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీ | ఫ్యామిలీ ఫ్లోటర్ పాలసీ | యజమాని అందించే గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ | ప్రభుత్వ పథకం | క్రిటికల్ ఇల్‌నెస్ కవర్ | టాప్ అప్ కవర్ |



**ఉరుకులు, పరుగులతో ప్రశాంతతకు గండి**

ఆర్థిక లక్ష్యాలను చేరుకోవాలనే ప్రయత్నంలో ఒత్తిడి, ఆందోళన 41%

ఒత్తిడి, ఆందోళనతో శారీరక ఆరోగ్యంపై దుష్ప్రభావం 40%

కుటుంబం, స్నేహితులతో గడిపే సమయం తగ్గిపోవడంతో వృత్తి లేదా విద్యాపరమైన పురోగతిపై ప్రభావం 40%

శారీరక ఆరోగ్యానికి నాణ్యమైన ఆహారం, సప్లిమెంట్లు, ఆరోగ్య పరీక్షల వంటి వాటికి చేస్తున్న ఖర్చుతో ఆర్థిక ఒడిదొడుకులు 36%

సామాజిక బాధ్యతలతో వ్యక్తిగత ఆర్థిక ఆరోగంపై ఒత్తిడి 32%

**యువతలో ఒత్తిళ్ల తీరు (25-34 ఏళ్ల వయసు)**

20% మంది తమ ఒత్తిడి అదుపు చేయలేని స్థాయిలో ఉందని చెబుతున్నారు. 50 ఏళ్లు పైబడిన వారిలో ఇది కేవలం 8%.

54% మంది శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నారు.

56% మంది బాహ్య ఒత్తిళ్లను తట్టుకోవడానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరికి ఆరోగ్య బీమాపై అనాసక్తి

54% ఆరోగ్య బీమా పాలసీ ఉంది.

38% ప్రస్తుతం పాలసీ లేదు. కొనుగోలు చేయాలనే ఉద్దేశం కూడా లేదు.

8% ఆరోగ్య బీమా పాలసీ కొనుగోలు చేయాలని భావిస్తున్నారు.

ప్రతి ఐదుగురిలో ఒకరికి బీమాపై అవగాహన లేమి

38% ప్రీమియంలు చాలా ఖరీదుగా ఉన్నాయి.

33% ఇప్పటికే యజమాని లేదా ప్రభుత్వం ద్వారా కవరేజీ ఉంది.

21% మాకు ఏ ప్లాన్ సరిపోతుందో తెలియడం లేదు.

18% పాలసీ తీసుకునే ప్రక్రియ క్లిష్టంగా ఉంది లేదా స్పష్టత లేదు.

**ఆరోగ్య రంగంలో ఏఐపై ఆశలు**

35% భవిష్యత్తులో వచ్చే వ్యాధులను ముందుగానే గుర్తించడం

34% మరింత కచ్చితమైన నిర్ధారణ, చికిత్స


33% వేరబుల్స్, ఇతర పరికరాల ద్వారా కచ్చితత్వంతో కూడిన ఆరోగ్య పర్యవేక్షణ

32% ఆటోమేషన్ ద్వారా వైద్య ఖర్చులను తగ్గించడం

32% ఆరోగ్య డేటా ఆధారంగా మరింత వ్యక్తిగతీకరించిన వైద్య సేవలు

**ఆరోగ్య స్కోరు**

శారీరక- 68
వృత్తిపరమైన- 65
ఆర్థిక- 62
సామాజిక- 66
మానసిక- 65
మొత్తంగా సగటు ఆరోగ్య సూచీ- 65




# మాంసకృత్తులు అందాలా... సోయా ఉందిగా!

**గుడ్లు, చికెన్, మటన్, చేపలు... అన్నీ మాంసకృత్తుల్ని పుష్కలంగా అందించేవే. మరి, శాకాహారులకూ? పాలు, పనీర్, పప్పులు, గింజలు... ఉన్నాయిగా అంటారేమో! నిజానికి ఒక్క సోయా తీసుకున్నామా... వాటన్నింటి అవసరం లేకుండా మాంసాహారానికి దీటుగా ప్రొటీన్ లభించినట్లే. అందుకే, సోయా - వాటితో ఇప్పుడు కొత్తగా వస్తున్న వెరైటీల గురించీ ఇంకాస్త వివరంగా తెలుసుకుందాం రండి.**

సోయా అనగానే మనకు వెంటనే గుర్తొచ్చేది... పాలు, టోఫు (పనీర్), మీల్‌మేకర్, కీమా. ఒక కప్పు వండిన మీల్‌మేకర్ లేదా సోయా కీమాను రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే 15-22 గ్రాముల మాంసకృత్తులు శరీరానికి అందుతాయి. సాధారణ పాలు లేదా పనీర్ పడని వాళ్లకు సోయాపాలు, టోఫు సరైన ప్రత్యామ్నాయం. మెనోపాజ్ దశకు చేరుకుంటున్న మహిళలు ఈ రెండింటితోపాటు మీల్‌మేకర్‌ను నిత్యం తీసుకోగలిగితే హార్మోన్ల అసమతూకం ప్రభావాన్ని తట్టుకునే శక్తి వస్తుంది. అయితే, అసలు సోయాను కంప్లీట్ ప్లాంట్ ప్రొటీన్‌గా పిలవడం వెనకున్న అసలు రహస్యమేంటో చూద్దాం. సాధారణంగా ఇతర మొక్కలు మట్టి నుంచి పోషకాలను గ్రహిస్తాయి. కానీ సోయా మొక్కలోని వేర్లలో రైజోబియం అనే మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది గాలిలోని నైట్రోజన్‌ను నేరుగా స్వీకరించి, గింజల్లో ప్రొటీన్లు, అమినోయాసిడ్లు తయారవడంలో కీలకపాత్ర పోషిస్తుందట. అలా సోయా కంప్లీట్ ప్రొటీన్ ఫుడ్‌గా తయారైంది. ఇవన్నీ గమనించే తయారీదారులు సోయాతో మరికొన్ని కొత్త వెరైటీలను తెస్తున్నారు. ఎప్పుడూ సోయామీల్‌మేకర్‌నే ఏం తింటామని అనుకునేవారికి సోయా వెడ్జెస్ వస్తున్నాయి. చిన్నచిన్న క్యూబ్స్‌లా ఉండే ఈ వెడ్జెస్‌తో కూరలే కాకుండా టిక్కానూ చేసుకుంటే రుచి అదిరిపోవాల్సిందే. అదేవిధంగా మినీ మీల్‌మేకర్‌ను- నేరుగా తినేలా పెరీ పెరీ మసాలాను పట్టించి, క్రంచీ స్నాక్స్ రూపంలోనూ తయారుచేస్తున్నారు. వీటితోపాటు సోయా పాప్స్ సైతం నోరూరిస్తాయి. సోయా గింజలు లేదా చంక్స్, మైదా కలిపి చేసే సోయా చాప్స్‌ను ముక్కల్లా కట్‌చేసుకుని కూర రూపంలో వండుకుంటే పులావ్, రోటీలకు మంచి కాంబినేషన్ దొరికినట్లే. అంతేనా... సోయా పాలపొడి, పిండి వంటివీ దొరుకుతున్నాయి కాబట్టి... వంటల మాంత్రికులు వాటితో కోరుకున్న ప్రయోగాలు చేసేయొచ్చు. ఇవికాక నూడుల్స్‌నూ ప్రవేశపెట్టిన మాస్టర్ షెఫ్‌లు... అక్కడితోనే ఆగిపోకుండా ర్యాప్స్, కప్స్, రోల్స్, చిప్స్, టెంపె... అంటూ రకరకాలనూ తీసుకొస్తూ సోయా వెరైటీల జాబితాను పెంచేస్తున్నారు.

**రోజుకో అవకాడో..!**

సోయా, దాంతో లభించే ఉత్పత్తుల నుంచి కేవలం మాంసకృత్తులే కాకుండా అదనపు పోషకాలూ అందుతాయి. సోయాలో ప్రత్యేకంగా దొరికే ఐసోఫ్లేవోన్స్, బయోయాక్టివ్ పెప్టైడ్‌లు చెడు కొలెస్ట్రాల్‌ను నివారిస్తాయి. శరీరానికి అవసరమైన తొమ్మిదిరకాల అమినో యాసిడ్లను అందించే సోయా గుండె ఆరోగ్యానికి మేలుచేసి, మెటబాలిజంనీ పెంచుతుంది. గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే సోయాలో పీచుశాతమూ ఎక్కువే. ఇది రక్తంలో చక్కెరస్థాయుల్ని పెరగకుండా చూస్తుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు ఎముకల్నీ దృఢంగా మార్చే సోయా... వయసురీత్యా వచ్చే ఆస్టియోపొరోసిస్ రిస్క్‌నీ చాలావరకూ నివారిస్తుంది. ఇక, సోయాలో ఇనుము, క్యాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, కాపర్... కూడా లభిస్తాయి. ముఖ్యంగా సోయా, ఆ ఉత్పత్తులూ మహిళలకు చేసే మేలు అంతాఇంతా కాదు. వీటిలోని ఫైటోఈస్ట్రోజెన్స్ (ఐసోఫ్లేవోన్స్)... ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను బ్యాలెన్స్ చేసి, మెనోపాజ్ దశలో ఎదురయ్యే సమస్యల్ని అదుపులో ఉంచుతూ రొమ్ముక్యాన్సర్ ప్రభావాన్నీ తగ్గిస్తాయి. కాస్త తీసుకున్నా ఎక్కువసేపు ఆకలి వేయని సోయా కొలాజెన్ ఉత్పత్తికీ దోహదపడుతుంది. అదండీ విషయం, సో, మాంసకృత్తులతోపాటు బోలెడన్ని పోషకాలనూ అందించే సోయాను సరికొత్త రుచుల్లో ఆస్వాదించేందుకు త్వరపడండి మరి.



# ఘనంగా 'పింగళి మ్యూజికల్ ఈవెంట్స్' ఆధ్వర్యంలో సంగీత విభావరి

**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:**
'పింగళి మ్యూజికల్ ఈవెంట్స్' ఆధ్వర్యంలో "సీసన్ 6" పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలోని కళా మారుతి కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు త్రివేణి కొమ్మరాజు నిర్వహణలో గాయకులు, గాయనీమణులు ఆలపించిన మధురమైన గీతాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.








# అలరించిన "శ్రీ రాగ విరాజిత" ఆధ్వర్యంలో 'మధుర గీతాలు'




**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:**
శ్రీ రాగ విరాజిత సమర్పణలో "మధుర గీతాలు" పేరుతో తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళావేదికలో నిర్వహించారు . కార్యక్రమానికి శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన్ మూర్తి , నిర్వాహకురాలు, గాయని: సి.వి.ఎస్.ఆర్.ఎల్. రాధిక పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా గాయనీ గాయకులు: కె. శ్రీనివాస్, శ్రీమాన్ శ్రీపాద, సుబ్బారెడ్డి, పి. ప్రభాకర్, ఆనంద్, నర్మద, అరుణ, సుజాత, జి. విజయలక్ష్మి, శ్రీవాణి, ఆర్. మాధవి, టి. రజని, గోవిందలక్ష్మి
ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.








# అలరించిన సినీ సంగీత విభావరి










**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:**
చార్వి ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సాంస్కృతిక సేవా సంస్థ, ఆధ్వర్యంలో నాన్నకు ప్రేమతో కమ్మని ఒక పాట" అనే థీమ్‌తో తెలుగు, హిందీ సినీ చిత్ర గీత విభావరి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికగాలో నిర్వహించారు . ముఖ్య అతిథులుగా కార్యక్రమానికి డా. విజయ్ కుమార్ గౌడ్ , నాగమల్ల వెంకటేష్ గుప్తా, డి. యాదగిరి, అంజలి, కె.ఎన్. నరేందర్ గౌడ్, డా. వంశీ రామరాజు, సి.హెచ్. శ్రీనివాసరావు, జి. శ్రీనివాస్, రమేష్ ముఖీ, విడ్డెంలక్ష్మి వెంకటరావు, రామిరెడ్డి, ఆర్. శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, పురుషోత్తమ్ గౌడ్, కాపర్తి కిషోర్, వై. ప్రసాద్, రవికుమార్, ఎన్. ఇందిర పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా
గాయనీ, గాయకులు సురేందర్, దినేష్, వైలి శ్రీనివాస్, ప్రకాష్, వెంకటేష్, శరత్ చంద్ర దేశ్‌పాండే, కాసర్ల నిఖిల్, రాజి, మంద అరవింద్, వై. రాణి, భార్గవి, రాగ రేఖ, సువర్ణ, మంజుల తదితరులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

# వర్చువల్ రాఖీ.. బంధానికి కొత్త రూపం



రాఖీ పండగ వచ్చిందంటే అన్నాచెల్లెళ్ల అనుబంధం గుర్తుకొస్తుంది. ఒకరికొకరు రాఖీ కట్టడం, స్వీట్లు తినిపించుకోవడం, కానుకలు ఇచ్చిపుచ్చుకోవడం అనేది ఈ పండగలో ప్రత్యేకం. అయితే ఉద్యోగం, చదువు, వ్యాపారం తదితర కారణాలతో అన్నాచెల్లెళ్లు వేర్వేరు నగరాలు, దేశాల్లో ఉంటే ఎలా అనుకుంటున్నారా...అలాంటి వారికి ఇప్పుడు ఏఐ కొత్త అనుభూతిని అందిస్తోంది. అయితే సాంకేతికతను వినియోగించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఫొటో నుంచి కదిలే దృశ్యం..**
జెమినై, బింగ్, క్లింగ్, హే జెన్ వంటి వాటిలో ఫొటో అప్‌లోడ్ చేసి, వీడియో రూపంలో ఎలా మార్చాలో సూచించే వివరణ ఇస్తే ఏఐ దానికి అనుగుణంగా వీడియో రూపొందిస్తుంది. కావాలనుకుంటే ఫొటోను అప్‌లోడ్ చేసి, కావాల్సిన దృశ్యం, కదలికలు, ఆడియో సంబంధిత సూచనలు ఇవ్వవచ్చు.

**మోసానికి దారి తీయకూడదు!**
రాఖీ కోసం రూపొందించిన వీడియోను కుటుంబ సభ్యులతో పంచుకోవడం వరకు సాధారణమే. కానీ అదే వీడియోను అందరికీ పబ్లిక్‌గా పోస్ట్ చేయాల్సిన అవసరం ఉందా? అనేది ఆలోచించాలి. ఒక వ్యక్తి ముఖాన్ని ఏఐతో ఎంత సహజంగా మార్చగలుగుతున్నామో.. అదే సాంకేతికతను దుర్వినియోగం చేసి నకిలీ వీడియోలు తయారు చేసే అవకాశం కూడా ఉంది. సీఈఆర్‌టీ–ఇన్ ఇప్పటికే డీప్‌ఫేక్‌లను ఉపయోగించి మోసాలు, వ్యక్తి అనుకరణ, సోషల్ ఇంజినీరింగ్ దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. అత్యవసరంగా డబ్బు పంపాలని లేదా వ్యక్తిగత వివరాలు చెప్పాలని కోరే వీడియో, వాయిస్ సందేశాలు వచ్చినప్పుడు వాటిని మరో మార్గంలో నిర్ధారించుకోవాలని సూచించింది.

**అప్‌లోడ్ చేసే ముందు ఆలోచించండి**
కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఫొటోలను ఏఐ వేదికల్లోకి అప్‌లోడ్ చేస్తున్నప్పుడు గోప్యతా అంశాలను విస్మరించకూడదు. జాతీయ సైబర్ భద్రతా సంస్థ అయిన ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సీఈఆర్‌టీ–ఇన్) కూడా ఆన్‌లైన్ జనరేటివ్ ఏఐ సేవల్లో వ్యక్తిగత, సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తోంది. ముఖ్యంగా తాము పబ్లిక్‌గా కనిపించడానికి ఇష్టపడని సమాచారాన్ని ఏఐ వేదికల్లో ఇవ్వకూడదని హెచ్చరిస్తోంది.

**జాగ్రత్తలు ఇలా..**
ఎదుటి వ్యక్తి వ్యక్తిగత ఫొటోను అప్‌లోడ్ చేసే ముందు వారి అనుమతి తీసుకోవాలి.
ఆధార్, పాన్, పాస్‌పోర్టు, చిరునామా, ఫోన్ నంబర్, లొకేషన్ వంటి వివరాలు కనిపించే ఫొటోలను అప్‌లోడ్ చేయకూడదు.
పిల్లల ఫొటోలను ఉపయోగించేటప్పుడు ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలి.
ఏఐ యాప్‌ను అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్ స్టోర్ నుంచే పొందాలి.
తెలియని వెబ్‌సైట్లలో 'ఫ్రీ ఏఐ వీడియో' పేరుతో యాప్‌లు లేదా ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ చేయకూడదు.
అప్‌లోడ్ చేసిన ఫొటోలను ఆసేవ ఎలా నిల్వ చేస్తుంది, ఎంతకాలం ఉంచుతుంది, ఇతర ప్రయోజనాలకు ఉపయోగిస్తుందా అనే విషయాన్ని ప్రైవసీ పాలసీలో పరిశీలించాలి.
ఉపయోగించే యాప్, ఆన్‌లైన్ వేదిక ఖాతాకు బలమైన పాస్‌వర్డ్, సాధ్యమైన చోట మల్టీ–ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ఏర్పాటు చేసుకోవాలి.
సీఈఆర్‌టీ–ఇన్ ప్రకారం నకిలీ ఏఐ యాప్‌లు మాల్ వేర్‌ను వ్యాప్తి చేయడానికి ఉపయోగపడే అవకాశం ఉంది. అలాగే కృత్రిమ మేధస్సు ఆధారిత డీప్ ఫేక్‌ల వంటి ముప్పుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

**అన్నీ పరిశీలించాకే పంపించాలి..**
దూరంగా ఉన్న అన్నాచెల్లెళ్లను ఒకచోట చేర్చలేకపోయినా.. వారి జ్ఞాపకాలను ఒక చిన్న వీడియోగా మలచడంలో కృత్రిమ మేధస్సు ఉపయోగపడుతోంది. నిజమైన రాఖీ కట్టిన అనుభూతికి ఇది ప్రత్యామ్నాయం కాకపోయినా.. దూరాన్ని కాసేపు మరిపించే డిజిటల్ జ్ఞాపకంగా మాత్రం నిలిచిపోవచ్చు. ఫొటోలు అప్‌లోడ్ చేసే సమయంలో అంతా సవ్యంగా ఉందో, లేదో ఒకసారి పరిశీలించి కుటుంబ సభ్యులకు పంపించాలి.



# "బతుకు బండి" పుస్తకావిష్కరణ

**యువ రచయిత మురళీమోహన్ మోహన్ రాజు రచించిన " బతుకు బండి " కవితా సంపుటిని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి ఆవిష్కరించారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ నందు ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా డాక్టర్ సేవారత్న కొండూరు హరినారాయణకు అంకితం చేస్తూ పుస్తకావిష్కరణ జరిగింది. ఈసందర్భంగా మధుసూదనా చారి మాట్లాడుతూ మురళీమోహన్ రాజును నేను అన్నీ కోణాల్లో చూస్తున్నాను. కవిగా, రచయితగా, కళాకారుడిగా, సమాజ సేవకుడిగా ఒక్క మాటలో చెప్పాలంటే బహుముఖ ప్రజ్ఞాశాలియైన రాజు సేవలు సమాజానికి అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, డాక్టర్ బూర్గుల మధుసూదనరావు, నిర్మలా ప్రభాకర్, ఎన్. వేణుగోపాల శర్మ, రచయిత దుబ్బా భాస్కర్ రావు, డాక్టర్ రాధ కుసుమ, రచయిత మురళీమోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.**





త్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం




# మయూరి నృత్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా ‘శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు’

**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23 :** శ్రీమయూరి నృత్యాలయం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో “భావయేమి గోపాలం” – శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో వైభవంగా నిర్వహించారు.

కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు ఆర్.ఎస్.ఎస్. రామ్ కుమార్ నేతృత్వం వహించగా, నాట్య కిన్నెర నందిత రాజనాల ప్రదర్శనలు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం

నాట్య గురువులకు ‘నాట్య కీర్తి’ బిరుదుతో ఘనంగా సత్కరించారు. ప్రతిభ కనబరిచిన నృత్యాలయం విద్యార్థులకు ‘నాట్య లహరి’ పురస్కారాలను అందజేశారు.













# వరలక్ష్మి నూతన సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవం





**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:** ‘శ్రీ వరలక్ష్మి సాంస్కృతిక సంస్థ’ నూతన ప్రారంభోత్సవం సందర్భంగా చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ గుండవరపు హనుమంతరావు కళా వేదికలో భక్తి సంగీత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ?ముఖ్య అతిథిలుగా తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీ శంకర్ సరస్వతి ఉపాసకులుదైవజ్ఞశర్మ, శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా వి.ఎస్. జనార్దనమూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయని, గాయకులను భక్తి సంగీత విభావరి అలరించాయి.





# ఘనంగా ‘తుమ్ బిన్ జౌన్ కహా’ ముహమ్మద్ రఫీ, కిషోర్ కుమార్ యుగళగీతాల సంగీత విభావరి










**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:** మయూర్ ఆర్కెస్ట్రా అపూర్వ ఎంటర్‌టైనర్స్ సంయుక్త ఆధ్వర్యంలో అలనాటి ప్రముఖ గాయకులు ముహమ్మద్ రఫీ, కిషోర్ కుమార్ పాడిన ప్రసిద్ధ యుగళగీతాలతో “తుమ్ బిన్ జౌన్ కహా...!” పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయనీ, గాయకులు ముహమ్మద్ ఖాజా, శ్రీధర్ జయరామ్, షానవాజ్, నందితా జ్యోతి, జ్యోతిర్మయి, భావన తమ మధురమైన స్వరాలతో రఫీ, కిషోర్ కుమార్‌ల హిట్ పాటలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు.










# రసరమ్యంగా భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన









**రవీంద్ర భారతి, త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:** ఉత్తరా సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కుమారి కె. ఆర్. భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్రం ప్రదర్శన ఆదివారం రాత్రి రవీంద్రభారతి లో రసరమ్యంగా ప్రదర్శించారు. ‘అభినయ కళారత్న’ గురు గీతా గణేశన్ శిష్యురాలు కుమారి కె. ఆర్. భావికారెడ్డి ఏడేళ్ల వయసులో భరతనాట్య శిక్షణను ప్రారంభించి, పదేళ్లుగా శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందుతున్నారు. అరంగేట్రంలో సంప్రదాయ భరతనాట్య మార్గాన్ని అనుసరిస్తూ నృత్తం, అభినయం, భక్తి భావాల సమ్మేళనంతో విభిన్న నృత్యాంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా పుష్పాంజలి, గణపతిని స్తుతించే మడగజ ముఖనే, ప్రధాన అంశంగా తమిళ పదవర్ణం “మోహమాయినేన్” ప్రదర్శించింది. అనంతరం రామాయణంలోని పలు ఘట్టాలను ఆవిష్కరించే “రాజీవ నేత్రాయ”, శ్రీకృష్ణుడు, రాధ, గోపికల హోలీ వేడుకలను వర్ణించే మరాఠీ కృతి “ఆజ్ గోకుల”, కన్నడ జావళి “సాకో నిన్న స్నేహ”లను భావికా ప్రదర్శించారు.

ఉత్సాహభరితమైన తిల్లానాతో నృత్య ప్రదర్శన ముగిసిశీది.

సంస్కృతం, తమిళం, మలయాళం, మరాఠీ, కన్నడ భాషలకు చెందిన కృతులతో రూపొందించిన ఈ ప్రదర్శన భరతనాట్యంలోని నృత్త వైభవం, అభినయ సౌందర్యం, భక్తి భావనతో పాటు భారతీయ సంగీత--సాహిత్య వైవిధ్యాన్ని ప్రతిబింబించింది. కార్యక్రమానికి గురు శ్రీమతి గీతా గణేశన్ నట్టువాంగం, గాత్ర సహకారం అందించగా, కె. రాజగోపాల చారి మృదంగం, ఆర్. దినకర్ వయోలిన్, జె. దత్తాత్రేయ వేణువు, ఆర్. శ్రీకాంత్ తబలాపై సంగీత సహకారం అందించారు.

# ఘనంగా ‘శ్రీరామ భక్తి తత్త్వ గీత స్రవంతి







**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23 :** భూపతి మ్యూజికల్స్ సమర్పణలో “శ్రీరామ భక్తి తత్వ గీత స్రవంతి – 15” సంగీత విభావరి త్యాగరాయ గానసభకళా లలిత కళావేదికలో నిర్వహించారు. ప్రముఖ రచయిత, గాయకులు వ్యాఖ్యాత భూపతి నాగేంద్ర రావు నిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన శ్రీరాముని భక్తి తత్వాన్ని చాటిచెప్పే ఆధ్యాత్మిక గీతాలు అలరించాయి.








edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136